


www.voodyam.com

Estd :1999

# వుదయం




ఆదివారం, అక్టోబర్ 19, 2025 | హైదరాబాద్ | సంపుటి : 26 | సంచిక :222 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

# బీసీ బంద్ సంపూర్ణం



ఎంజీబీఎస్ బస్టాండ్ వద్ద ప్రయాణికులు

సక్సెస్

- ఎక్కడికక్కడే ఆగిపోయిన ఆర్టీసీ బస్సులు
- అవస్థలు పడ్డ ప్రయాణికులు
- బంద్‌లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, మంత్రులు, బీసీ సంఘాల నేతలు
- పలు చోట్ల డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు

**హైదరాబాద్ అక్టోబర్ 18 వుదయం బ్యూరో :** బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా విజయవంతమైంది.. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటిస్తున్నాయి. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నా రు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్ లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపో వడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కార ణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో




పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్



## పేరుకు కమిషన్లు : ఈటల రాజేందర్


బీసీ రిజర్వేషన్ల అంశంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. జూబ్లీ బస్ స్టేషన్ వద్ద నిర్వహించిన బీసీ బంద్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయతీగా రిజర్వేషన్లు అమలు చేసిందన్నారు. తెలంగాణలో కేసీఆర్ ఒక సారి సర్వే చేశారని.. బీసీ కమిషన్ కూడా వేశారని తెలిపారు. కానీ నిజాయతీ లేక అమలు కాలేదని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేసింది తప్ప నిజాయతీ లేదన్నారు. బీసీలు 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెబుతున్నారు. నేను చెప్పేది అబద్ధం అయితే రాజకీయాల నుంచి తప్పుకొంటా. బీసీలం మేమెంతో మాకంత కావాలి. యాచించే స్థాయిలో కాదు.. శాసించే స్థాయిలో ఉన్నాం. ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నంత కాలం ఆ కుటుంబం వారికే అధికారం దక్కుతుంది. కుటుంబమే ఏలుతుంది. కాంగ్రెస్ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేకపోయారు.

## నింగిలోకి శాటిలైట్ల ప్రయోగం



అమరావతి: గుంటూరు జిల్లా తాడేపల్లి సమీపంలోని వడ్డేశ్వరం కేఎల్ వర్సిటీలో శనివారం ఉదయం మూడు శాటిలైట్లను నింగిలోకి ప్రయోగించారు. వర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం (ఈసీఈ)లోని 34 మంది విద్యార్థులు.. సీహెచ్ కావ్య, కె.శరత్‌కుమార్ అధ్యాపక బృందం ఆధ్వర్యంలో వీటిని రూపొందించారు. లాంచ్‌ప్యాడ్‌గా గ్రీన్‌ఫీల్డ్ క్యాంపస్‌లోని క్రికెట్ మైదానాన్ని ఉపయోగించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పాల్గొన్నారు. ఈ శాటిలైట్‌ను క్రెడిట్‌కార్డు పరిమాణంలో పికో బలూన్ నమూనాతో తయారు చేశారు. ఇది మూడు నెలల పాటు ట్రోపోస్పియర్ పొరలో ఉంటుంది. ఇది అత్యల్ప విద్యా శాటిలైట్లలో ఒకటి. గాలి నాణ్యతపై పరిశోధన, టెలిమెట్రీ పరీక్షలు, శాటిలైట్ లింక్ క్వాలిటీ కోసం దీన్ని రూపొందించారు. కాన్‌శాట్: మినీ శాటిలైట్ ఇన్‌స్పేస్, ఇస్రో, ఆస్ట్రోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) సంయుక్తంగా మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా నిర్వహించిన పోటీలో ఏపీ నుంచి ఎంపికైన ఉపగ్రహంగా ఇది గుర్తింపు పొందింది.

## పాకిస్థాన్,అఫ్ఘాన్ మధ్య ఘర్షణలు



### ఆపడం నాకు చాలా తేలిక: ట్రంప్

కాల్పుల విరమణ అనంతరం పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ మధ్య ఘర్షణలు భగ్గుమన్నాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాటి మధ్య సంఘర్షణలను ఆపడం తనకు తేలికన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో కలిసి ట్రంప్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాక్- అఫ్గాన్ మధ్య నెలకొన్న ఘర్షణల గురించి ప్రస్తావించారు. అఫ్గాన్‌పై పాక్ దాడి చేసిందనే విషయం తనకు అర్థమైందన్నారు. ఈ సంఘర్షణను పరిష్కరించాల్సి వస్తే.. అది తనకు చాలా సులభమన్నారు. అదే సమయంలో తాను యూఎస్‌ను పాలించాలన్నారు. అయినప్పటికీ.. యుద్ధాలను ఆపడం అంటే తనకు చాలా ఇష్టం అని వ్యాఖ్యానించారు. ఎందుకంటే ప్రజల ప్రాణాలు కోల్పోకుండా ఆపడం తనకు నచ్చుతుందన్నారు. ఈసందర్భంగా తాను ఇప్పటికే లక్షల మంది ప్రాణాలు కాపాడానని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా తాను ఎనిమిది యుద్ధాలు కొనసాగకుండా ముగించానని ట్రంప్ ఉద్ఘాటించారు. ఇదే క్రమంలో భారత్- పాక్ మధ్య ఘర్షణలను కూడా తానే ఆపానంటూ మరోసారి ప్రకటించుకున్నారు. ఎన్నింటిని ఆపినా తనకు నోబెల్ బహుమతి రావడం లేదని నిరాశ వ్యక్తంచేశారు. ఈ ఏడాదికి గాను నోబెల్ శాంతి బహుమతి అందుకున్న వెనుజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాదో గురించి కూడా ట్రంప్ ఇక్కడ ప్రస్తావించారు. ఆ అవార్డు ఒక అందమైన మహిళకు దక్కిందన్నారు. అయినా.. తాను ప్రాణాలను కాపాడటం మీదే శ్రద్ధ వహిస్తానన్నారు. పాక్- అఫ్గాన్‌ల మధ్య 48 గంటల కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కాల్పుల విరమణ పొడిగింపు, సమస్య పరిష్కారానికి ఇరుపక్షాలు దోహాలో సమావేశం కానున్నట్లు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ క్రమంలోనే ఇరుదేశాల బలగాల మధ్య ఘర్షణలు చోటు చేసుకోవడం గమనార్హం. పాక్టికా ప్రావిన్స్‌లోని పలు ప్రాంతాల్లో పాక్ వైమానిక దాడులకు పాల్పడినట్లు తాలిబన్లు తెలిపారు. ఈ దాడుల నేపథ్యంలో ఇరుపక్షాల మధ్య ఉన్న కాల్పుల విరమణ ఒప్పందం వీగిపోయిందన్నారు.

**యుద్ధం ఆపండి: జెలెన్‌స్కీతో భేటీ అనంతరం ట్రంప్**

ఉక్రెయిన్-రష్యాల యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కట్టుబడి ఉన్నారు. ఈ క్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అనంతరం ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాలు వెంటనే యుద్ధం ముగించాలని పిలుపునిచ్చారు. యుద్ధం ముగింపు అంశంపై వైట్‌హౌస్‌లో జెలెన్‌స్కీతో ట్రంప్ సుదీర్ఘంగా చర్చలు జరిపారు.

## చిన్న చొరవ.. పెద్ద సామాజిక మార్పు

- ఈలలు వేసి.. కర్రలు తిప్పుతారు
- వారణాసి ఉమెన్ గ్రీన్ ఆర్మీ




ఒక చిన్న చొరవ పెద్ద సామాజిక మార్పునకు దారి తీసింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో రవిమిశ్ర, మరో అయిదుగురు యువకులు కలిసి ఏర్పాటుచేసిన 'గ్రీన్ ఆర్మీ' సాంఘిక సంస్కరణ బృందంగా మారింది. గ్రామాల్లో పరిశుభ్రత, చైతన్యం కోసం ఏర్పడిన ఈ ఆర్మీ యూపీ గ్రామీణ ముఖచిత్రాన్ని మార్చే ఉద్యమంగా మారింది. బనారస్ యూనివర్సిటీ నుంచి పట్టభద్రుడైన రవిమిశ్ర సివిల్ సర్వీసులకు వెళ్లాలన్న తన కల సాకారం కాకపోవడంతో సమాజసేవ వైపు మళ్లారు. 2015లో వారణాసి సమీప ఖుషియారీ గ్రామానికి చెందిన 25 మంది మహిళలతో గ్రీన్ ఆర్మీని సిద్ధం చేసి.. వారికి ప్రత్యేక చీరలు, కర్రలు, ఈలలు ఇచ్చారు. సూర్యోదయానికి ముందే నిద్ర లేచే ఈ మహిళలకు ఊరి శివారుల్లో పహారా కాసి గ్రామస్థులు బహిరంగ మలవిసర్జనకు వెళ్లకుండా చూసేలా విధులు అప్పగించారు. ఈ ఉద్యమం క్రమంగా 22 జిల్లాల్లోని 80 గ్రామాలకు విస్తరించి, 2,200 మంది మహిళలు సభ్యులుగా చేరారు. స్థానిక పోలీసులు వీరిని 'పోలీస్ మిత్ర' అని పిలుస్తున్నారు. గ్రామాల్లో గృహహింస, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకూ వీరు సహకరిస్తున్నారు. చెప్పులు, నార సంచుల తయారీ యూనిట్లతో ఈ మహిళలు ఉపాధి సైతం పొందుతున్నారు. వీరి కృషిని గుర్తించిన ప్రధాని మోదీ అభినందన లేఖను పంపారు. యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్ రాజ్‌భవన్‌కు పిలిచి రూ.21 లక్షల సహాయనిధిని అందజేశారు.

## మోడీ మౌనమేలా..?

- కాంగ్రెస్ విమర్శలు

రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశం నుంచి భారత్ ఇక చమురు కొనుగోలు చేయదని మళ్లీ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధాని మోదీ పై కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తుంది. అధ్యక్షుడి మాటలపై మౌనం వహించడాన్ని తీవ్రంగా తప్పుబడుతుంది. కాంగ్రెస్ సీనియర్



నేత జైరాం రమేశ్ ఈమేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. రష్యా నుంచి చమురు దిగుమతులను భారత్ తగ్గిస్తుందని తన మంచి స్నేహితుడు (మోదీని ఉద్దేశిస్తూ) తనకు హామీ ఇచ్చాడంటూ ట్రంప్ పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. 'ఆపరేషన్ సిందూర్‌ను ఆపేశానంటూ, రష్యా ఇంధన కొనుగోళ్లను భారత్ తగ్గిస్తుందంటూ ట్రంప్ చెప్పినప్పుడల్లా.. ఆయన మంచి స్నేహితుడు అకస్మాత్తుగా మౌనీ బాబా అయిపోతారు' అంటూ రమేశ్ విమర్శలు చేశారు. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించే అంశంపై చర్చలు జరిపేందుకు ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీతో ట్రంప్ వైట్‌హౌస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన రష్యా నుంచి భారత్ ఇక చమురు కొనుగోలు చేయదని పేర్కొన్నారు. ఇప్పటికే వాటిని తగ్గించుకుందని వ్యాఖ్యానించారు. ఇంతకుముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రకటనలే చేశారు. ఈ చమురు కొనుగోళ్లు ఆపేయడంపై తనకు మోదీ నుంచి హామీ వచ్చిందంటూ ట్రంప్ పేర్కొన్నారు. అయితే, భారత్ వాటిని ఖండించింది. ఇరువురి నేతల మధ్య అలాంటి సంభాషణ జరగలేదని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే భారత వినియోగదారుల ప్రయోజనాల మేరకే ఇంధన కొనుగోలు ఎంపికల్లో ప్రాధాన్యం ఉంటుందని తేల్చిచెప్పింది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టబద్ధత కల్పించాలి

- రాష్ట్రంలో మద్దతిచ్చి.. కేంద్రంలో బిజెపి వెనకడుగు: మంత్రి పొన్నం



**హైదరాబాద్ అక్టోబర్ 18 వుదయం బ్యూరో :** తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీతక్క, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఇతర ముఖ్య నేతలు నిరసన చేపట్టారు. రాజ్యాంగంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రంలో ఉన్న భాజపాను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. బీసీ బంద్‌లో తెలంగాణ వ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ఇందు కోసం కుల సర్వే నిర్వహించినట్లు తెలిపారు. భాజపా రాష్ట్రంలో బీసీ బిల్లుకు మద్దతిచ్చి.. కేంద్రంలో మాత్రం వెనకడుగు వేస్తోందని విమర్శించారు.

## ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు

- బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదు
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్ అక్టోబర్ 18 వుదయం బ్యూరో :** బీసీ బంద్‌లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అంబర్‌పేట్ చౌరస్తా దగ్గర నిర్వహించిన ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంద్ విజయవంతమైందని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారని తెలిపారు. బీసీ రిజర్వే షన్లపై




కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదు. కుల సర్వే చేశాం. జీవో ఇచ్చాం. బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రధాని మోదీని కలుస్తాం. ప్రభుత్వ పరంగా 42 శాతంతో ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నాం. సాధ్యాసాధ్యాలు పరిశీలించిన తర్వాత స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటాం" అని పేర్కొన్నారు.

## కుదిపేసిన సెక్స్ కుంభకోణం

- రాయల్ టైటిల్ వదులుకున్న ప్రిన్స్

అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణం కేసు పత్రాలలో దేశ మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పాప్ సింగర్ మైఖేల్ జాక్సన్ సహా దాదాపు 200 మంది ధనవంతులు, శక్తిమంతుల పేర్లు ఉన్న విషయం తెలిసిందే. ఈ పత్రాలలో బ్రిటన్



యువరాజు ఆండ్రూ పేరు కూడా ఇటీవల బయటకువచ్చింది. ఈ నేపథ్యంలో ప్రిన్స్ ఆండ్రూ తన రాయల్ టైటిల్ 'డ్యూక్ ఆఫ్ యార్క్'ను వదులుకున్నారు. బ్రిటన్ రాజు చార్లెస్ ఒత్తిడి మేరకు ఆయన తన బిరుదును వదులుకున్నట్లు సమాచారం. ఇకపై తన బిరుదును, తనకు లభించే గౌరవాలను ఉపయోగించనని ప్రిన్స్ ఆండ్రూ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. బ్రిటన్ రాజు చార్లెస్‌తో, తమ కుటుంబసభ్యులతో చర్చల తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. తనపై వస్తున్న ఆరోపణల వల్ల రాజ కుటుంబ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

# బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ ధ్యేయంగా నేడు తెలంగాణ బంద్.. బీసీ సంఘాల పిలుపు..



ఊర్కొండ .అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం

మండల కేంద్రంలో ఈరోజు బీసీ బంద్: బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ ధ్యేయంగా నేడు తెలంగాణ బంద్.. బీసీ సంఘాల పిలుపు. తెలంగాణ బీసీ బంద్:బీసీ రిజర్వేషన్ల పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ బంద్ కు బీసీ సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బంద్ కు బీసీ సంఘాల నేతలు ఏకతాటిపైకి వచ్చి మద్దతు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి, బీసీ %జీూజ% నేతలు డిమాండ్ . ఇక తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో. 42 శాతం కోటా కోసం నేడు తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చారు బీసీ సంఘాల నేతలు. నేటి బంద్ కు కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు మద్దతు తెలియజేశాయి . 42శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ బద్దంగా ఇవ్వాలని అన్ని పార్టీ బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బీసీ హక్కుల కోసం బీసీ బంద్ ను విజయవంతం చేయాలని బీసీ సంఘాలు పిలుపునిచ్చారు. ఊర్కొండ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమం వందలాది మంది బీసీ సంఘాలు, యువకులు, పాల్గొన్నారు. బీసీలకు రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలి సరైన వాటా ఇవ్వాలి అంటూ నినాదాలు చేశారు. బీసీ పట్ల నిర్లక్ష్యం ఆపాలని, బీసీలకు సమాన హక్కులు కల్పించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వివిధ పార్టీ బీసీ సంఘాల నాయకులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు మధ్య ధర్నా కార్యక్రమం విజయవంతం చేశారు

# బీసీ రిజర్వేషన్ల నిజమైన దోషి బిజెపి

## రాజకీయం ముసుగులో బీసీలను నమ్మించి మోసం చేస్తున్న బిజెపి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు



నాగర్ కర్నూల్ అక్టోబర్ 18(వుదయం ప్రతినిధి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో నిజమైన దోషి బిజెపి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు అన్నారు శనివారం నాడు రాష్ట్ర బందులో భాగంగా జిల్లా కేంద్రంలోని సిపిఎం శ్రేణులు ర్యాలీ నిర్వహించి అనంతరం బస్ డిపో దగ్గర సభ నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభలో ఆమోదింపబడిన బిల్లును కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో ఉంచుతూ బిజెపి ద్వంద్వ విధానాలు అవలంబిస్తూ రాజకీయ ముసుగులో బీసీలను మోసం చేస్తున్న బీజేపీ బండారం బయటపెట్టి ప్రజలకు బిజెపి యొక్క నిజస్వరూపం బయటపెట్టాలని ఆయన ప్రజలకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తమిళనాడు తరహాలో అప్పుడు అధికారంలో ఉన్న జయలలిత ప్రభుత్వం బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ఆ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి బిల్లును గవర్నర్ వద్ద ఆమోదింపజేసుకొని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయగా అప్పుడు అధికారంలో ఉన్న పీవీ నరసింహారావు ప్రభుత్వం ఆ బిల్లును ఆమోదం తెలిపి బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అలాంటప్పుడు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయ రణి ఆయన సందర్భంగా ప్రశ్నించారు ఇప్పటికైనా బిజెపి ఆడుతున్న దొంగనాటకాలు ఆపి రాష్ట్రంలో ఉన్న బిజెపి నాయకత్వం కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న బిల్లును ఆమోదించే దానికి ప్రయత్నం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దాని కోసం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ నూతన ప్రజా ప్రభుత్వం బీసీ బిల్లు కోసం అఖిలపక్ష పార్టీల నాయకులతో కలుపుకొని ఢిల్లీ వేదికగా ఉద్యమించాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత, ఆర్ శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య, తారా సింగ్, నాయకులు కాశన్న, మధు,మల్లికార్జున్, సుభాష్, శివ, కురుమయ్య, సుధాకర్ ,లక్ష్మయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ డ్రామాకు వ్యతిరేకంగా బిజెపి నిరసన



నారాయణపేట టౌన్ అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న డ్రామా ను నిరసిస్తూ బీజేపీ నాయకులు నారాయణపేట మండలం కోట కొండ శాఖ ఆధ్వర్యం లో శనివారం నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కేంచె శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ బీసీ కులగలన సరిగా చేయకుండా బీసీలలో ముస్లిమ లను కలిపి పూర్తి తప్పులతో ఎలాంటి చిత్త శుద్ధి లేకుండా అడ్డగోలుగా బిల్లును తయారు చేసి గవర్నర్ కి పంపిందని విమర్శించారు.దాంతో న్యాయ స్థానాలతో చివాట్లు తింటూ.బీసీలను మోసం చేస్తుందని ద్వజమెత్తారురాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పై చిత్త శుద్ధి ఉంటే న్యాయప రమైన సమస్యలు లేని బిల్లును తయారు చేసి అందరి ఆమోదంతో ముందుకు వెళ్లాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంగరి రాములు సాక ప్రవీణ్ వేపూరు రవి కావలి నర్సింలు సూర్తి సాయి ప్యాట నారాయణ సాకలి నవీన్ చెవుల సత్యయ్య బొక్కి సాయిలు వేపూరు నర్సిరెడ్డి ఈడ్గీ గోవర్ధన్ చుక్క జనార్ధన్ భోగం ఓంకార్ కావలి రాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు: ఉద్యమం కొనసాగింపు

మలక్‌పేట, అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): ఎల్బీనగర్ చౌరస్తాలో బీసీలకు 42% రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా బీసీ బంద్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ బీసీ యూత్ లీడర్ శ్రీశైలం యాదవ్, బీసీ నాయకులు పాల్గొన్నారు. బీసీలు 42% రిజర్వేషన్లు సాధించే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని, బీసీ డిక్లరేషన్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం ముషీరాబాద్‌లో బీసీ నాయకుల ధర్నా

ముషీరాబాద్, అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): ముషీరాబాద్ నియోజకవర్గంలోని బీసీ ఎమ్మెల్యేలు, నాయకులు శనివారం తెలంగాణ భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి ఆర్టీసీ క్రాస్ రోడ్ లో ధర్నా నిర్వహించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువ నాయకుడు ముఠా జయసింహ, రాజ్యసభ సభ్యులు ముదిరాజు రవిచంద్ర, మాజీ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అయిజ పట్టణ బందు, రాస్తారోకో



(అలంపూర్ అక్టోబర్ 28 వుదయం ప్రతినిధి ) :అయిజ: తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన తెలంగాణ సర్కార్ బీసీలకు తీసుకొచ్చిన 42% రిజర్వేషన్ను అడ్డుకుంటున్న కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని నిరసిస్తూ శనివారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంగా ఈరోజు అయిజ పట్టణంలో సంపూర్ణ బందు, రాస్తారోకో ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టారు. పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న వ్యాపార సంస్థలన్నీ సంపూర్ణంగా బందు పాటిస్తూ బిసి లా 42 శాతం రిజర్వేషన్ అమలుపరిచేలా మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉత్తనూర్ జయన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి ,మాజీ సింగల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు ,సీనియర్ నాయకులు ఆర్ శ్రీధర్ ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి , మాజీ కౌన్సిలర్లు , గిత్తల దేవరాజు, నారాయణ,జిల్లా అధికార ప్రతినిధి మైనర్ బాబు, సీనియర్ నాయకులు సాంబశివుడు, దేవేంద్ర, పాండురంగ,బసవరాజు, కృష్ణారెడ్డి ,ఫిరోజ్ , శాలి,వివిధ బీసీ నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గద్వాల జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన బంద్.

**పోలీస్ బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు.**

(గద్వాల అక్టోబర్ 18 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బీసీ సంఘాల పిలుపు మేరకు శనివారం రోజు నిర్వహించిన బంద్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది బంద్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు జిల్లా పోలీస్ అధికారులు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వ ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు స్వయంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. గద్వాల పట్టణంలోని ప్రధాన చౌరస్తాలు బస్ స్టాండ్ ఓల్డ్ బస్టాండ్ రాజీవ్ మార్గ్, ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు వ్యాపార



కేంద్రాలు తదితర ప్రాంతాలను సందర్శించి పోలీసు ఏర్పాట్లను సమీక్షించారు ఎస్పీ పర్యవేక్షణలో సమర్థ భద్రతా వ్యవస్థ అమలులోకి వచ్చింది. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అదనపు సిబ్బందిని మోహరించి ప్రధాన రహదారుల వెంట గస్తీ బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి ఈ సందర్భంగా ఎస్పీతో పాటు డి.ఎస్పీ మొగిలయ్య, ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత సీఐ టంగుటూరి శ్రీను ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో



ఊర్కొండ ,అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం

ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించుటకు గుండ్లగుంటపల్లి, జకినాలపల్లి, అమ్మపల్లి తాండా గ్రామాలను సందర్శించటం జరిగింది. నిర్మాణ పనులను వేగవంతం చేయుటకు, ఇంకా నిర్మాణం చేపట్టని లబ్ధిదారులు వెంటనే పనులను ప్రారంభించుటకు సూచనలు చేయడం జరిగింది. అలాగే శ్రీయుత జిల్లా కలెక్టర్ గారి ఆదేశముల ప్రకారం %వా%3 లిస్టు లబ్ధిదారుల రీ వెరిఫికేషన్ కూడా చేయడం జరిగింది. ఈ సందర్శనలో శ్రీమతి ఎస్. కవిత, ఏ. ఈ. హౌజింగ్, కుమారి సాయిరూప, , శ్రీ ముస్తఫా పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# బీసీల వ్యతిరేకి బిజెపి ద్వంద్వ వైఖరి నశించాలి...

## : సిపిఎం, సిపిఐ, ఎంసిపిఐ (యు) వామపక్ష పార్టీలు




కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18,(వుదయం ప్రతినిధి),బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఆటంకంగా ఉన్న రాష్ట్ర గవర్నర్, కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా సిపిఎం, సిపిఐ, ఎం సి పి ఐ ( యు) కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ప్రగతి నగర్ లో బంద్ విజయవంతం చేసారు. ప్రగతి నగర్ సుందరయ్య భవన్ దగ్గర బైక్ ర్యాలీ ప్రారంభించుకొని ప్రగతి నగర్ రోడ్ల పక్కన షాపులు అన్ని బందు చేసుకుంటూ ప్రగతి నగర్ కమాన్ రోడ్డు నుండి త్రీ మంకీస్ చౌరస్తా లో రాస్తారోకో చేసారు. బంద్ ర్యాలీ ముగింపు సందర్భంగా జరిగిన సభకు సిపిఎం బాచుపల్లి మండల కమిటీ నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడి అధ్యక్షత వహించారు. సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ సభ్యులు బి.వెంకటరామయ్య, రాథోడ్ సంతోష్, సిపిఐ రాష్ట్ర నాయకులు కె. ఏసురత్నం, సిపిఐ మండల కార్యదర్శి పి.శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర గవర్నర్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీసీ సంఘాలు వామ పక్షాలు, వివిధ రాజకీయ పార్టీలు తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. బందు సందర్భంగా రాష్ట్ర గవర్నర్ 42% బిసి బిల్లుకు ఆమోదం తెలపకుండా, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటూ ఇంకోవైపు రాష్ట్రంలో బీసీ జేఏసీ రాష్ట్ర బంద్ కు బీజేపీ కూడా మద్దతు ఇవ్వటం బీజేపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర బీజేపీ ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా బీసీ సంఘాలు పోరాడాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసిందన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదించిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని వివరించారు. ఆర్నెల్లైనా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆమోదించలేదని బీసీ రిజర్వేషన్లకు ప్రధాన అవరోధం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాచుపల్లి మండల కమిటీ సభ్యులు బాల వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, సిపిఎం పార్టీ నాయకులు వెంకట్రాజ్యం, శంకర్రావు, అక్బర్, బాలపీరు, స్వామి, భాస్కర్, మార్ఫ్, భగత్, అజయ్, పవన్, వంశీ, సిపిఐ నాయకులు యాదయ్య, ఎంసిపిఐయు నాయకులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గంలో బీసీ బంద్ విజయవంతం



అందోల్ , అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ సంఘాల పిలుపు మేరకు తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర బంద్ సందర్భంగా శనివారం మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలో విజయవంతమైంది. ఈ సందర్భంగా జేఏసీ, వివిధ పార్టీ నాయకులు బిజ్జ సత్యనారాయణ, కంచరి బ్రహ్మం, పల్లె గడ్డ నరసింహులు, సదానందం, కాల రాములు, ఆధ్వర్యంలో విద్యాసంస్థలు, ప్రైవేట్ దుకాణాలు , ప్రభుత్వ కార్యాలయలను మూసి వేయించి బీసీ బందును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేసే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా రాజ్యాంగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జనాభాలో అగ్రభాగాన ఉన్న బీసీలకు ఎన్నో ఏళ్లుగా అన్యాయం జరుగుతుందని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి బీసీల న్యాయమైన కోరికను తీర్చాలని వారు కోరారు. అనంతరం బీసీ రిజర్వేషన్లు పై తహసిల్దార్ మల్లయ్య వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, కుల సంఘాల నాయకులు మాజీ ఎంపిటిసి దశరథ్, మధుసూదన్, బత్తుల సురేష్ ,మాజీ సర్పంచ్ బేతయ్య , ముద్దురి సురేష్ , జైపాల్ ,డాక్టర్ సత్యం, మూసా కరీముల్లా, షేక్ మదర్, నీలి రమేష్ తదితరులున్నారు

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



జన్నారం, అక్టోబర్ 18(వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రంలో సీపీఎం నాయకులు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా వారు శనివారం జన్నారం మండలంలోని ప్రధాన రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొండగొర్ల లింగన్న, సీపీఎం సీనియర్ నాయకులు బుచ్చయ్య ఉన్నారు.

# వరద తగ్గి నిండకుండల తొణికిసలాడుతున్న నిజాంసాగర్ ప్రాజెక్టు

కామారెడ్డి, అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ ప్రాజెక్టులో ఈ ఖరీఫ్ సీజన్లో భారీ వర్షాల కారణంగా 49 రోజుల పాటు వరద ప్రవాహం కొనసాగింది. శనివారం ప్రాజెక్టులోకి 1,463 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు ఏఈ సాకేత్ తెలిపిన వివరాల ప్రకారం, ప్రధాన కాల్వ ద్వారా 1,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1405 అడుగులకు చేరుకుంది. నిజాంసాగర్లో వచ్చిన వరద రికార్డు స్థాయిలో నమోదైంది.

# బీసీ బంధుపై జేఏసీ పిలుపు

## బీజేపీ బీసీల పక్షపాతి అని లక్ష్మీనారాయణ

బాన్సువాడ,అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): బాన్సువాడలో బీసీ బంధుపై జేఏసీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు పైడిమల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, బీజేపీ పార్టీ బీసీల రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని, బీసీల పక్షపాతిగా, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే పార్టీగా బీజేపీ ఉందని తెలిపారు. బలహీన వర్గాల కోసం పాటుపడే పార్టీ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ హత్యపై సీపీ కీలక వ్యాఖ్యలు

జుక్కల్, అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): సాయంత్రం నిందితుడు రియాజ్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తుండగా కానిస్టేబుల్ ప్రమోద్‌పై కత్తితో దాడి చేసి పారిపోయాడు.

ఈ ఘటనపై శనివారం స్పందించిన సీపీ సాయిచైతన్య, కానిస్టేబుల్ గాయపడినప్పుడు ఆటోలు ఆపి ఆస్పత్రికి తీసుకెళ్లాలని కోరినా ఎవరూ స్పందించలేదని, ప్రజలు కేవలం ఫోటోలు, వీడియోలు తీస్తూ ఉ ండిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్నవారికి సాయం చేసే గుణం ఉండాలని, 'మాకెందుకు' అనే ఆలోచన పనికిరాదని సీపీ సూచించారు. ఈ ఘటన తమను తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు.

### బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ బంద్: ఉద్రిక్తతలు

అంబర్‌పేట, అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్ల డిమాండ్‌తో బీసీ సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ హైదరాబాద్‌లో ఉద్రిక్తతలకు దారితీసింది. ఓయూలోని ఎన్ఎస్సి గేట్ వద్ద టిఫిన్ సెంటర్ యజమానులను బీసీ సంఘాల నాయకులు ప్రశ్నించి, షాపులు మూసివేయించారు. బీసీల హక్కుల కోసం పోరాడుతున్నప్పుడు వ్యాపారాలు ఎలా కొనసాగిస్తారని వారు నిలదీశారు. ఈ సంఘటనతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# జాతీయం – అంతర్జాతీయం

## భారత్, అఫ్గన్‌తో ఏకకాలంలో రెండు యుద్ధాలకు రెడీ..



దాయాది పాకిస్థాన్ మరోసారి కవ్వింపులకు దిగింది. అఫ్గనిస్థాన్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ప్రస్తుతం కొనసాగుతోన్న ఘర్షణలను భారత్‌తో ముడిపెట్టింది. సరిహద్దుల్లో భారత్ కపటంగా వ్యవహరించే అవకాశాలున్నాయని పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ కారుకూతలు కూశారు. అఫ్గన్‌తో సరిహద్దుల్లో ఉద్రిక్తతల వేళ ఓ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాక్ రక్షణ మంత్రికి.. ఇండియాతోనూ ఉద్రిక్తతలు పెరిగితే ఎలా? అనే ప్రశ్న ఎదురయ్యింది. దీనికి 'అవును.. దీన్ని కొట్టిపారేయలేం. ఏకకాలంలో రెండు యుద్ధాలను ఎదుర్కోడానికి మేము సిద్ధంగా ఉన్నాం... దీనికి మా దగ్గర వ్యూహాలు ఉన్నాయి. ప్రస్తుతం వాటి గురించి నేను చర్చించను" అని పాకిస్థాన్ రక్షణ మంత్రి అసిఫ్ సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలోనే భారత్‌పై పాక్ మంత్రి నోరుపారేసుకున్నారు. సరిహద్దుల్లో భారత్ దర్టీ గేమ్స్ ప్లే చేస్తుందని పిచ్చివాగుడు వాగారు. అలాగే పాకిస్థాన్‌లోని అఫ్గన్ శరణార్థులపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు. 'వారివల్ల మా దేశానికి ఎలాంటి ప్రయోజనం లేకపోగా ఉగ్రవాద చర్యలకు తెగబడుతున్నారు. పాకిస్థాన్‌లో అక్రమంగా నివసిస్తున్న అఫ్గన్లను గుర్తిస్తున్నాం. తక్షణమే వారు మా దేశాన్ని వీడాలి" అని హెచ్చరించారు. భారత్‌పై పాకిస్థాన్ రక్షణ మంత్రి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. తాలిబన్లను ముందుండి భారత్ నడిపిస్తోందని ఆరోపణలు చేశారు. సరిహద్దుల్లో అఫ్గన్, పాక్ పరస్పరం దాడులు చేసుకోవడంతో ఇరు దేశాలకు ప్రాణనష్టం సంభవించింది. తాలిబన్ మంత్రి తొలిసారి భారత్‌లో పర్యటిస్తున్న సమయంలో కాబూల్ సహా అఫ్గన్‌లోని పలుచోట్ల పాకిస్థాన్ వైమానిక దాడులు చేసింది. దీనికి ప్రతీకారంగా అఫ్గన్ సరిహద్దుల్లోని పాకిస్థాన్ సైనిక స్థావరాలపై తాలిబన్లు విరుచుకుపడ్డారు. అయితే, అఫ్గన్ విదేశాంగ మంత్రి ఢిల్లీలో ఉన్నారని, భారత ఆదేశాల ప్రకారమే తమపై దాడులు జరిగాయని దాయాది ఆరోపించింది. తమపై తాలిబన్లతో భారత్ పరోక్షంగా యుద్ధం చేయిస్తోందని ఖ్వాజా ఆసిఫ్ విమర్శించారు.

## మడగాస్కర్ అధ్యక్షుడిగా ఆర్మీ కల్నల్ మైఖేల్ రాండ్రియానిరినా ప్రమాణస్వీకారం



సైనిక తిరుగుబాటుతో అధికారాన్ని చేజిక్కించుకున్న ఆర్మీ కల్నల్ మైఖేల్ రాండ్రియానిరినా మడగాస్కర్ కొత్త ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. మడగాస్కర్ రాజ్యాంగన్యాయస్థానం శుక్రవారం ఒక వేడుకలో కల్నల్ మైఖేల్ రాండ్రియానిరినా నియామకాన్ని అధికారికంగా ఆమోదించింది. దేశ ఉన్నత రాజ్యాంగ న్యాయస్థానంలో ప్రమాణ స్వీకారం చేస్తారని రాష్ట్రమీడియా ఒక ప్రకటనలో తెలిపింది. విద్యుత్, నీటి కొరతపై యువత చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ ఘర్షణల్లో 22మంది మరణించగా, సుమారు 100మందికి పైగా గాయపడ్డారని ఐక్యరాజ్యసమితి నివేదించింది. ప్రజా తిరుగుబాటుతో సైన్యం అధికారాన్ని స్వాధీనం చేసుకోవడంతో మాజీ అధ్యక్షుడు ఆండ్రీ రాజోలినా దేశం నుండి పారిపోయిన సంగతి తెలిసిందే. విధులను విడిచిపెట్టడంతో రాజోలీనాను అభిశంసించిన గందరగోళ పరిస్థితుల్లో .. మూడు రోజులకే సైన్యాధికారి అధ్యక్ష పదవి చేపట్టడం గమనార్హం. మూడువారాల యువత ప్రభుత్వ వ్యతిరేక నిరసనల తర్వాత దేశాన్ని సైన్యం స్వాధీనం చేసుకోవడాన్ని ఐక్యరాజ్యసమితి ఖండించింది. మడగాస్కర్‌ను ఆఫ్రికన్ యూనియన్ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. సైనికులతో తన ప్రాణాలకు ప్రమాదం ఉందంటూ దేశాన్ని విడిచిపెట్టిన అధ్యక్షుడు ఆండ్రీ రాజోలినా ప్రస్తుతం ఎక్కడ ఉన్నదీ వివరాలు తెలియదు.

## దేశంలో మావోయిస్టు ఉగ్రవాదాన్ని త్వరలోనే అంతం చేస్తాం



న్యూఢిల్లీ: భారతదేశం త్వరలోనే మావోయిస్టు ఉగ్రవాదం నుంచి పూర్తి విముక్తి పొందుతుందని, ఇది తన వ్యక్తిగత గ్యారెంటీ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. దేశంలో మావోయిస్టుల హింస ముగింపు దశకు చేరుకుందని ఆయన స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. దశాబ్దాలుగా అభివృద్ధిని అడ్డుకుంటూ, పేద గిరిజనులు, రైతులు, గ్రామస్థుల ప్రాణాలను బలిగొంటున్న మావోయిస్టు హింసపై ప్రధాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కొందరు బాధితులు ఢిల్లీ వచ్చి, తమ గోడును వినిపించుకోవడానికి ఏడు రోజులు పడిగాపులు కాశారని గుర్తుచేశారు. వారిలో కాళ్లు, చేతులు కోల్పోయిన వారు కూడా ఉన్నారని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో 'అర్బన్ నక్సల్స్' రాజ్యాంగాన్ని అడ్డుపెట్టుకుని మావోయిస్టుల దారుణాలను కప్పిపుచ్చారని మోదీ ఆరోపించారు. ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యల వల్ల మావోయిస్టుల ప్రాబల్యం గణనీయంగా తగ్గిందని ప్రధాని తెలిపారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా 125 జిల్లాల్లో ఉన్న మావోయిస్టుల ప్రభావం, ఇప్పుడు కేవలం 11 జిల్లాలకే పరిమితమైందని వివరించారు. వాటిలో కూడా అత్యంత తీవ్రంగా ప్రభావితమైనవి కేవలం 3 జిల్లాలు మాత్రమేనని స్పష్టం చేశారు. గడిచిన 72 గంటల్లోనే 303 మంది నక్సలైట్లు లొంగిపోయారని, వీరిలో రూ.1 కోటి వరకు రివార్డు ఉన్న కీలక నేతలు కూడా ఉన్నారని వెల్లడించారు."వీరంతా సాధారణ నక్సలైట్లు కాదు. వారంతా ఇప్పుడు రాజ్యాంగంపై నమ్మకంతో జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధంగా ఉన్నారు" అని మోదీ అన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధి, భద్రతకు పెద్దపీట వేయడం వల్లే ఈ మార్పు సాధ్యమైందన్నారు.

## ఒకేసారి 24 మంది ట్రాన్స్‌జెండర్ల ఆత్మహత్యాయత్నం

ఒకేసారి 24 మంది ట్రాన్స్‌జెండర్లు ఆత్మహత్యకు ప్రయత్నించారు. ఈ దిగ్భ్రాంతికరమైన సంఘటనలో ఇండోర్ లో చోటు చేసుకుంది. ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి చెందిన 24 మంది ఫ్లోర్ క్లీనర్‌ను తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారని పోలీసులు తెలిపారు.వివరాల్లోకి వెళితే.. మూడు నెలల క్రితం జర్నలిస్టులుగా నటిస్తూ ఒక ట్రాన్స్‌జెండర్ వ్యక్తిపై అత్యాచారం చేసి, బ్లాక్‌మెయిల్ చేసినట్లు ట్రాన్స్ జెండర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్షయ్ కుమావున్, పంకజ్ జైన్ అనే ఇద్దరు వ్యక్తులపై అత్యాచారం, దోపిడీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. అయితే పోలీసు అధికారులు మాత్రం వారి ఫిర్యాదులపై సరిగ్గా స్పందించలేదు. అధికారిక ఫిర్యాదు చేసినప్పటికీ, తాము ఆలస్యంగా స్పందించడంతో నిందితుల నుంచి తాము వేధింపులు ఎదుర్కొన్నామని బాధితులు ఆరోపించారు. అలాగే వారు సామూహికంగా వెళ్లి పోలీసులను తమ ఫిర్యాదులపై ఎందుకు స్పందించలేదని నిలదీశారు. అయితే పోలీసులు సమాధానం వారిని నిరాశకు గురిచేసింది. దీంతో తమ వారికి జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ.. 24 మంది ట్రాన్స్‌జెండర్లు తమతో తెచ్చుకున్న ఫ్లోర్ క్లీనర్ లిక్విడ్ తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశారు.

## కొత్త బిల్లు తీసుకొచ్చిన సెనెట్ అమెరికాలో ట్రక్కు డ్రైవర్లకు ఇంగ్లీష్ కష్టాలు

అమెరికా రోడ్లు అంటేనే పెద్ద పెద్ద ట్రక్కులు, వేగంగా దూసుకుపోయే వాహనాలు. అక్కడి రోడ్లు మొత్తం గుంతలు లేకుండా ఉండటంతో రయ్‌మంటూ దూసుకెళ్తుంటాయి. దీంతో ట్రక్కు డ్రైవర్లకు సరికొత్త కష్టాలు వచ్చాయి. ఇంగ్లీష్ రాకుండా బాధపడుతూ ఉండే ట్రక్కు డ్రైవర్లకు అమెరికాలో ఇప్పుడు కొత్త చిక్కులు వచ్చి పడ్డాయి. అయితే.. ఇటీవల ఫ్లోరిడా టర్న్‌పైక్ మీద జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదం.. ఇప్పుడు దేశం దృష్టిని మొత్తం అటు వైపు తిప్పింది. ఆ యాక్సిడెంట్‌కు అసలు కారణం ఏంటని అధికారులు ఆరా తీయగా.. అసలు ఆ ప్రమాదం చేసిన ట్రక్కు డ్రైవర్‌కు సరిగా ఇంగ్లీష్ రాదు అనే విషయం బయటికి వచ్చింది. రోడ్డు మీద ఉండే ట్రాఫిక్ గుర్తులు అర్థం చేసుకోలేక.. వాటిని కమ్యూనికేట్ చేయలేక పోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని తేలింది. ఈ ఘటనను అమెరికా సెనెట్ తీవ్రంగా తీసుకుంది. ట్రక్కు డ్రైవర్లకు ఇంగ్లీష్ భాషలో పట్టు ఉండాల్సిందేనని కొత్త బిల్లు తెచ్చింది. అంటే ఇక నుంచి ఇంగ్లీష్‌తో ఆడుకోవడానికి లేదు అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చేసింది. ఈ బిల్లు పాస్ అయితే.. దేశవ్యాప్తంగా కమర్షియల్ ట్రక్కు డ్రైవర్లు అందరూ మళ్లీ ఇంగ్లీష్ టెస్టులు రాయాల్సి వస్తుంది. ఈ టెస్ట్‌లో ఫెయిల్ అయితే.. అప్పటికప్పుడే అవుట్ ఆఫ్ సర్వీస్ అనే బోర్డు తగిలించేసి.. వారిని బండి నడపకుండా ఆపేస్తారు. అంటే వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తారు.

అయితే ఇది డ్రైవర్లపై వివక్షలా కొంతమందికి అనిపించవచ్చు.. కానీ ఇండస్ట్రీ లీడర్స్, సెనెటర్లు మాత్రం దీన్ని ఒక భద్రతా పరమైన విషయంగా చూస్తున్నారు. హైవేపై వెళ్తున్నపుడు.. పక్కన భారీ ట్రక్కు నడుపుతున్న డ్రైవర్‌కు ట్రాఫిక్ సైన్‌బోర్డులు ఏవి అర్థం కాకపోయినా.. యాక్సిడెంట్ జరిగితే పోలీసులు, అంబులెన్స్, ఫైర్ సిబ్బందితో మాట్లాడేందుకు భాష రాకపోతే అలాంటి పరిస్థితుల్లో ప్రాణాలకే ప్రమాదం కదా అంటూ ఈ బిల్లును సమర్థిస్తున్నవారు చెబుతున్నారు. బేసిక్ కమ్యూనికేషన్ స్కిల్స్, రోడ్డు నియమాలను అర్థం చేసుకోవడానికి ఇంగ్లీష్‌ను ఒక నాన్ నెగోషియబుల్ సేఫ్టీ అవసరంగా మార్చేశారు.

## జపాన్ మాజీ ప్రధాని తోమిచి మురయామా కన్నుమూత




శుక్రవారం జపాన్ మాజీ ప్రధాని తొమిచి మురయామా (101) కన్నుమూశారు. ఈ విషయాన్ని జపాన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ వెల్లడించింది. మురాయామా గత కొన్నిరోజులుగా అనారోగ్య కారణాలతో బాధపడుతున్నారు. ఆయన నైరుతి జపాన్‌లోని తన స్వస్థలమైన ఒయిటాలో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసినట్లు జపాన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ అధిపతి మిజుహెూ ఫుకుషిమా ప్రకటనలో తెలిపారు. కాగా, తోమిచి మురయామా జపాన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ అధినేత. ఆయన జూన్ 1994 నుంచి జనవరి 1996 వరకు సంకీర్ణ ప్రభుత్వానికి ప్రధానిగా ఉన్నారు. రెండవ ప్రపంచ యుద్ధాన్ని ముగించిన జపాన్ బేషరతుగా లొంగిపోయి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా.. 1995 ఆగస్టు 15న తన దేశ దురాక్రమణకు గురైన ఆసియా బాధితులకు క్షమాపణలు చెబుతూ తొమిచి ప్రకటన చేశారు. ఈ ప్రకటన ద్వారా ఆయన ప్రసిద్ధి చెందారు. 2013 వరకు ఉన్న ప్రధానులు తోమిచి సంప్రదాయాన్ని కొనసాగించారు. యుద్ధ సమయంలో ఆసియా బాధితులకు అప్పటి ప్రధానులు క్షమాపణలు చెప్పారు. కానీ 2013లో అప్పటి ప్రధాని షింజో అబే మాత్రం పొరుగు దేశాలకు క్షమాపణలు చెప్పడం ఆపేశారు. దీనిపై ఆయన పలు విమర్శలు ఎదుర్కొన్నారు.

## మొజాంబిక్‌లో ఘోర ప్రమాదం బోటు బోల్తా పడి ముగ్గురు భారతీయుల మృతి



మొజాంబిక్‌లోని బీరా పోర్టు తీరంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారతీయులతో ప్రయాణిస్తున్న ఒక బోటు బోల్తా పడటంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు గల్లంతయ్యారు. ఈ దురదృష్టకర సంఘటనను మొజాంబిక్‌లోని భారత హైకమిషన్ అధికారికంగా ధ్రువీకరించింది. సముద్రంలో లంగరు వేసి ఉన్న ఒక ఆయిల్ ట్యాంకర్‌లోకి సిబ్బందిని తరలించేందుకు 14 మంది భారతీయులతో ఒక బోటు బయలుదేరింది. శుక్రవారం బీరా పోర్టు సమీపంలో ఈ సిబ్బంది బదిలీ ప్రక్రియ జరుగుతుండగా, అనుకోని రీతిలో బోటు నీటిలో బోల్తా పడింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో ఆరుగురు భారతీయులను సురక్షితంగా కాపాడగలిగారు. వీరిలో ఒకరు ప్రస్తుతం బీరాలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, మిగిలిన ఐదుగురు క్షేమంగా ఉన్నారని భారత హైకమిషన్ వెల్లడించింది. అయితే, ఈ ప్రమాదంలో ముగ్గురు భారతీయులు మరణించినట్లు పేర్కొంది. గల్లంతైన మరో ఐదుగురు సిబ్బంది ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపింది. "ఈ దురదృష్టకర ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మృతుల కుటుంబాలతో మేం టచ్‌లో ఉన్నాం. వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తున్నాం" అని భారత హైకమిషన్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఒక ప్రకటనలో పేర్కొంది. గల్లంతైన వారిని గుర్తించేందుకు స్థానిక సముద్రయాన ఏజెన్సీలతో కలిసి పనిచేస్తున్నామని, హైకమిషన్‌కు చెందిన ఒక కాన్సులర్ అధికారి బీరాలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలియాల్సి ఉంది.

### దర్బార్ బదిలీ పద్ధతిని పునరుద్ధరించనున్న ఒమర్ అబ్దుల్లా

జమ్మూ: దర్బార్ బదిలీ పద్ధతిని పునరుద్ధరించనున్నట్లు జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రకటించారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాల మేరకు నాలుగేళ్ళ పై నుండి ఈ పద్ధతిని నిలిపి




వేశారు. ఖర్చులు తగ్గించుకునేందుకే ఈ పద్ధతిని నిలిపివేసినా దీనివల్ల జమ్మూ ప్రాంతంలోని వాణిజ్య, వ్యాపార కార్యకలాపాలు కొంతమేరా దెబ్బ తిన్నాయి. 1872లో అప్పటి కాశ్మీర్ మహారాజు గులాబ్ సింగ్ ఈ దర్బార్ మూవ్‌ను ప్రవేశపెట్టారు. ఈ పద్ధతి కింద సివిల్ సెక్రటేరియట్, కీలక ప్రభుత్వ కార్యాలయాలు వేసవి కాలంలో శ్రీనగర్ నుండి, శీతాకాలంలో జమ్మూ నుండి పనిచేస్తాయి. కానీ 2021లో దీన్ని లెఫ్టినెంట్ గవర్నర్ పాలనా యంత్రాంగం నిలిపివేసింది. దీనివల్ల దాదాపు రూ.200కోట్లు ఖజానాకు ఏటా మిగులుతున్నాయని పేర్కొంది. అయితే తాను అధికారంలోకి వస్తే ఈ పద్ధతిని మళ్లీ తీసుకువస్తానని ఒమర్ అబ్దుల్లా గతంలో హామీ ఇచ్చారు. గతేడాది డిసెంబరులో ఒమర్ దీనిపై స్పందిస్తూ, దర్బార్‌మూవ్‌ను పునరుద్ధరిస్తామని, జమ్మూకు గల ప్రాముఖ్యతను తగ్గిపోవడాన్ని అనుమతించబోమని చెప్పారు. డిప్యూటీ ముఖ్యమంత్రి సురీందర్ చౌదరి కూడా ఈ ఆలోచనకు మద్దతిచ్చారు. దీనివల్ల జమ్మూ ఆర్థిక వ్యవస్థకు లాభాలు వుంటాయని అన్నారు. ఈ ఏడాది సెప్టెంబరులో కేబినెట్ ఈ పద్ధతి పునరుద్ధరణకు సిఫార్సు చేసిందని ముఖ్యమంత్రి చెప్పారు. ఆమోదం నిమిత్తం ఫైల్‌ను లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపారు.

### హిందూ యువతులపై కుట్ర జరుగుతోందన్న ఎమ్మెల్యే గోపీచంద్ పడాల్కర్

ముంబై: హిందూ అమ్మాయిలు జిమ్‌కు వెళ్లకూడదని మహారాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే గోపీచంద్ పడాల్కర్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. బీడ్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, కళాశాలలకు వెళ్లే హిందూ



అమ్మాయిలు జిమ్‌లకు వెళ్లవద్దని, ఇంటి వద్దనే యోగా సాధన చేయాలని సూచించారు. హిందూ యువతులపై కుట్ర జరుగుతోందని, ఎవరిని విశ్వసించాలో వారికి తెలియని పరిస్థితి నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. హిందూ అమ్మాయిలపై ఒక పెద్ద కుట్ర జరుగుతోంది. ఈ విషయాలను క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి. ఎవరైనా బాగా మాట్లాడుతున్నారని లేదా మంచి వ్యక్తి అని మోసపోవద్దు. జిమ్‌లలో శిక్షణ ఇచ్చేవారు ఎవరు అనే విషయాన్ని గమనించాలి.

## ఎవరి సిద్ధాంతాలు వారికి ఉన్నప్పటికీ, ఉద్యోగులు నిబంధనలు పాటించాలని వ్యాఖ్య

బెంగళూరు: ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న అధికారులకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసిందని, వారిని సస్పెండ్ చేసే అవకాశాలు ఉన్నాయని వచ్చిన వార్తలను కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే ధృవీకరించారు. తన శాఖలో ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ఉద్యోగులకు నోటీసులు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఎవరి సిద్ధాంతాలు వారికి ఉండవచ్చని, కానీ ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. ఆరెస్సెస్, బీజేపీ జన సమీకరణ పేరుతో సమాజాన్ని విషపూరితం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ ప్రాంగణాల్లో ఇక నుంచి ఎలాంటి సమావేశాలను నిర్వహించరాదని కర్ణాటక మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సంస్థల సమావేశాలు నిర్వహించకూడదని తాను ముఖ్యమంత్రికి లేఖ రాశానని ఖర్గే తెలిపారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వ సంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలకు సంబంధించిన కొత్త నిబంధనలను అమల్లోకి తెస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఇక నుంచి ఎలాంటి సమీకరణాలకు, సమావేశాలకైనా ముందస్తుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని అన్నారు. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మహాత్మాగాంధీ వంటి గొప్ప వ్యక్తులనే ఆరెస్సెస్, బీజేపీ వాళ్లు లెక్కచేయనప్పుడు ఇక తాను ఎంత అని ప్రశ్నించారు. ప్రధాన అంశాల నుంచి దారి మళ్లించేందుకు బీజేపీ వ్యక్తిగత దాడులకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. తనను వ్యక్తిగతంగా నిందించడానికి బదులు ఆరెస్సెస్ తరఫున ఎందుకు మాట్లాడుతున్నారో బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆరెస్సెస్ తరఫున మాట్లాడేందుకు వాళ్లెవరు తనను తాను సమర్థించుకోలేదా అని ప్రశ్నించారు. ఆరెస్సెస్ కార్యక్రమాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రభుత్వ అధికారులు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు తటస్థంగా ఉండటాన్ని తప్పనిసరి చేస్తూ కర్ణాటక స్టేట్ సివిల్ సర్వీసెస్ రూల్స్–2021ను అమలు చేయాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ఆయన కోరారు. ఇది తాను పెట్టిన నిబంధన కాదని, కర్ణాటక సివిల్ సర్వీసెస్ నిబంధన అని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ సంస్థలతో సంబంధం ఉన్న ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనరాదనే ఆ నిబంధన చెబుతోందని అన్నారు.


## డిజిటల్ అరెస్టుల పట్ల సుప్రీం తీవ్ర ఆందోళన

న్యూఢిల్లీ: డిజిటల్ అరెస్టుల కేసులు పెరిగిపోతుండడం పట్ల సుప్రీం కోర్టు శుక్రవారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ముంబయి ఇడి అధికారి హెూదాలో ఫోర్జరీ చేసిన సీల్‌ను కలిగివున్న అరెస్టు ఉత్తర్వులను, ఫోర్జరీ చేసిన జ్యుడీషియల్ అధికారుల నిఘా ఉత్తర్వులను కూడా వారు చూపించడం పట్ల కోర్టు నివ్వెరపోయిందని బెంచ్ పేర్కొంది. ఫోర్జరీ చేసిన కోర్టు ఉత్తర్వులతో, డిజిటల్ అరెస్టు పేరుతో సాగిస్తున్న దురాగతాలను సుమోటోగా తీసుకున్న అత్యున్నత న్యాయస్థానం దీనిపై కేంద్రం, సిబిఐ, హర్యానా ప్రభుత్వాల నుండి స్పందన కోరుతూ నోటీసులు జారీ చేసింది. 27న తదుపరి విచారణ చేపట్టేలోగా దర్యాప్తు స్థితిగతులపై నివేదికను అందజేయాలని ఆదేశించింది. హర్యానాలోని అంబాలాకు చెందిన 70ఏళ్ల మహిళ రాసిన లేఖ నేపథ్యంలో కోర్టు జోక్యం చేసుకుంది. సిబిఐ, ఇడి, జ్యుడీషియల్ అధికారులమని చెప్పుకుని కొంతమంది ఫోన్, వీడియో కాల్స్ చేసి, తనను, తన భర్తను డిజిటల్ అరెస్టు చేసి దాదాపుగా కోటిన్నర రూపాయిలు కాజేయడాన్ని ఆమె ఆ లేఖలో వివరించారు. ఫోర్జరీ చేసిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను చూపించారు. తమ జీవితకాలంలో దాచుకున్న మొత్తాలను వివిధ బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేసేలా ఒత్తిడి తీసుకొచ్చారని ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. దీంతో అంబాలా సైబర్ క్రైమ్ బ్రాంచ్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. సాధారణ పరిస్థితుల్లో అయితే దర్యాప్తును వేగవంతం చేయాలనే రాష్ట్ర పోలీసులకు ఆదేశాలు జారీ చేసే వారమని, ఈ కేసులో సుప్రీం కోర్టు పేరుతో అనేక బూటక జ్యుడీషియల్ పత్రాలను ఆ



మోసగాళ్ళు సంపాదించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్యా బాగ్చిలతో కూడిన బెంచ్ వ్యాఖ్యానించింది. దేశవ్యాప్తంగా కఠిన కార్యాచరణ వుండాలని, ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల పోలీసు అధికారులు సంఘటితంగా కృషి చేయాలని పేర్కొంది.

## టీవీకే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ కాదు..



న్యూఢిల్లీ: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి భారీ షాక్ తగిలింది. టీవీకే పార్టీ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ కాదని.. కేంద్ర ఎన్నికల సంఘం .. మద్రాస్ హైకోర్టుకు వెల్లడించింది. ప్రస్తుతం కరూర్ తొక్కిసలాటకు సంబంధించిన కేసు విచారణ జరుగుతుండగా.. టీవీకే పార్టీ గుర్తింపును రద్దు చేయాలని దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా మద్రాస్ హైకోర్టుకు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. కొన్ని రోజుల క్రితం తమిళనాడులోని కరూర్ జిల్లాలో జరిగిన విజయ్ ప్రచార ర్యాలీలో తొక్కిసలాట చోటు చేసుకోగా.. 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ నేపథ్యంలోనే విజయ్ టీవీకే పార్టీ గుర్తింపు రద్దు చేయాలని.. దీంతోపాటు రాజకీయ పార్టీల ప్రచార సభల్లో మహిళలు, చిన్నారులు పాల్గొనకుండా కఠిన ఆంక్షలు విధించాలని.. పలువురు మద్రాస్ హైకోర్టులో పలు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు అయ్యాయి. వీటిని మద్రాస్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఎంఎం శ్రీవాస్తవ.. జస్టిస్ జీ అరుల్ మరుగణ్‌ల ధర్మాసనం విచారణ జరిపింది. ఇక ఈ కరూర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు తప్ప.. ఈ కేసులన్నింటినీ విచారణ జరిపేందుకు ఓ ధర్మాసనాన్ని ఏర్పాటు చేసేందుకు వీలుగా వాటన్నింటిని హైకోర్టు పాలనా వ్యవహారాల విభాగం ముందు ఉంచాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. ఇక టీవీకే పార్టీ గుర్తింపు రద్దు విషయానికి వస్తే.. ఇప్పటికీ ఆ పార్టీకి హెూదా లేనందున ఆ పిటిషన్ నిలబడదని ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది నిరంజన్ రాజగోపాల్ వెల్లడించారు.

## సంపాదకీయం

# ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఇసి

బీహార్‌లో భారత ఎన్నికల సంఘం(ఈ.సి.ఐ) ప్రారంభించిన ప్రత్యేక సమగ్ర పరిశీలన (సర్)ను సందర్భాన్ని బట్టి చూస్తే విపత్కర ప్రభావాలు చూపబోతుందని చెప్పడం దిగ్భ్రాంతి కలిగించవచ్చు.అయితే ఇప్పుడు ఆ ప్రభావాలేమిటో బహిర్గతమవుతున్న పరిస్థితి. జూన్25న ఈ ప్రక్రియను ప్రారంభించి కొద్దిరోజుల్లోనే దాని అసలు లక్ష్యం ఓటర్ల జాబితాల ప్రక్షాళనను మించి ఇంకా చాలా వుండబోతోందని స్పష్టమైంది. ఆ కసరత్తులో మూడు ప్రత్యేక లక్షణాలు కొట్టొచ్చినట్టు కనిపించాయి. మొదటిది ఈ ప్రక్రియలో అతను లేక ఆమె ఓటర్ల జాబితాలో తన పేరు వుంచాలంటే పౌరులు నిరూపణకు తమ ఆధారాలను తామే సమకూర్చుకునే బాధ్యత తీసుకోవాలి. గతంలోనైతే ఓటర్ల జాబితాల పున:పరిశీలన బాధ్యత ఇ.సి.ఐ నియమించిన ఎన్యూ మరేటర్లు నిర్వహించేవారు. కానీ ప్రస్తుత సందర్భంలోనైతే ఇప్పుడున్న లేక కాబోతున్న ఓటర్లు ఒక ఫారం సమర్పించడమే గాక ఇ.సి.ఐ నిర్దేశించిన పదకొండు పత్రాల్లో ఏదో ఒకటి చూపిం చాల్సి వుంటుంది. అధికార పత్రాల అందుబాటు స్థాయి చాలా తక్కువలోనే వుండే నేపథ్యంలో ఈ ప్రక్రియ పున:పరిశీలనకు గాక తొలగింపునకూ, తీసివేతకూ ఉద్దేశించబడిందని తేలిపోయింది. రాజ్యాంగం, తర్వాత వరుసగా అనేక సుప్రీంకోర్టు తీర్పులు గుర్తించిన సార్వత్రిక ఓటు హక్కు అనే సూత్రానికి తిలోదకాలు ఇస్తున్నట్టు అర్థమైంది. రండవ ప్రశ్న ఈ.సి.ఐ ఓటరు పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు బలవంతాన లాక్కుంటున్నదా? రాజ్యాంగం 326వ అధికరణం ప్రకారం ఓటరు హక్కుకు సంబంధించి పౌరసత్వంపై యథాలాపంగా చేసిన ప్రస్తావన ఆధారంగా ఈ వాదన తీసుకురాబడింది. పౌరసత్వం వుండాలనే ముందస్తు షరతుకు మినహాయింపు లేదు గానీ దాన్ని నిర్ధారించే బాధ్యత మాత్రం ఈ.సి.ఐది కాదు. ఈ విషయంలో హోం మంత్రిత్వ శాఖకు బాధ్యత అప్పగించబడింది. ఏమైనా 'సర్' తతంగం ఈ అవసరాన్ని తెలిగ్గా ఏకపక్షంగా తోసిపారేసింది. ఇక చివరగా కాలవ్యవధి. పెద్ద సంఖ్యలో వలస కార్మికులు జీవనోపాధి కోసం రాష్ట్రం వదలివెళ్లే బీహార్ వంటి రాష్ట్రంలో ఇచ్చిన ఈ కాలవ్యవధి చాలా స్వల్పం. అనేక ప్రాంతాల్లో వరద పరిస్థితుల వంటివి వుండగా వర్షా కాలంలో ఈ కసరత్తుకు అతి స్వల్ప వ్యవధి మాత్రమే లభించింది. బూత్‌స్థాయి అధి కారులు (బి.ఎల్.ఓ)లకు శిక్షణ లేని పరిస్థి తులలో ఇంత నిశితమైన ప్రక్రియ పూర్తి కావడం నిజంగానే అసంభవం. కనుకనే ఈ విషయంలో వచ్చిన తుది ఫలితం ఏమాత్రం ఆశ్చర్యం కలిగిం చేదిగా లేదు. 81 లక్షల మందికి పైగా ఓటర్లు తుది జాబితాలో పేరు పొందలేకపోయారు. 1.38 కోట్ల మంది ఓటర్ల చిరు నామాలు అనుమానాస్పదంగా వున్నాయన్నారు. తొమ్మిది లక్షల మందికి పైగా మహిళా ఓటర్లు తమ ఓటుహక్కు కోల్పోయారు. 14 లక్షల మందికి పైగా ఓటర్లకు ఒకటికి మించిన ఎపిక్ కార్డులున్నట్టు తేలింది. 100 మందికి పైగా ఓటర్లు వున్న ఆవాసాలు 2258 వున్నాయి. కనుక ఇది పారదర్శకంగా జరిగిందనడానికి ఎలాంటి ఆధారం లేదు. ఫిర్యాదులు లేని స్వచ్ఛమైన జాబితా ఎంతమాత్రం కాదు ఇది, తుది ఓటర్ల జాబితాలు తీవ్ర సందేహాలకు నిలయంగా మారాయి. బీహార్ శాసనసభ ఎన్నికల్లో బీజేపీకి మేలు చేసేందుకే ఈ తతంగం ఉద్దేశించబడిందని మొదటి నుంచి స్పష్టమవుతూనే వుంది. ఎందు కంటే గతంలో ఈ ఎన్నికలు హోరాహోరీ పోటా పోటీగా జరిగాయి. ఈసిఐ తలపెట్టిన 'సర్'ను బలపర్చేందుకు రంగంలోకి దిగింది బీజేపీ మాత్రమే. సహజం గానే ప్రతిపక్షాలు, ఆందోళన చెందిన పౌరులు గట్టిగా ఎదిరించేందుకు ముందు కొచ్చారు. దీన్ని చక్క దిద్దేందుకు రాజ్యాంగం ఇచ్చిన ప్రతి వేదికనూ వాడుకోవడానికి ప్రయత్నించారు. రాజకీయ పార్టీలూ పౌర సంఘాలు దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్లు ఇప్పటికీ సుప్రీంకోర్టు విచారణ లోనే వున్నాయి. అత్యున్నత న్యాయస్థానం ఈ.సి.ఐ ఆధార్ కార్డు అనే 12వ పత్రాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని పరిమిత మధ్యంతర ఉత్తర్వు ఇచ్చినప్పటికీ విస్తారమైన సమస్యలు మిగిలే వున్నాయి. ఓటర్ల సంఖ్య భారీ ఎత్తున తగ్గిపోయింది. ఈ.సి.ఐ ప్రయత్నమంతా మోసపూరితంగా వుందనేది ఇప్పుడు కండ్లకు కట్టినట్టు కనిపిస్తుంది. 2025 బీహార్ ఎన్నికలలో 'సర్' ప్రక్రియ చేపట్టడం అంటే.. 2003లో జరిగిందే మరోసారి జరుగుతున్నది తప్ప ఎంతమాత్రం అసాధారణం కాదని, ఈ.సి.ఐ ముందు నుంచీ వాదిస్తూ వచ్చింది. అయితే అప్పటి మార్గదర్శకాలను వెల్లడించాలని కోరగా ఎన్నికల సంఘం అందించలేదు. ఇందుకు సంబంధించి నాటి అధికార పత్రాలు అందుబాటులో లేవన్నది అపరిపక్వతను బయట పెట్టుకోవడమే గాక వ్యవస్థా గతమైన అసమర్థతను కూడా వెల్లడించుకుంది. అయితే వారు పచ్చి అబద్ధాలకు పాల్పడ్డారనేది ఇప్పుడు తేటతెల్లమైపోయింది. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎ.డి.ఆర్) సుప్రీం కోర్టుకు నాటి ఈ పత్రాలను సమర్పించడాన్ని బట్టి ఇది అబద్ధమని తేలింది. 2003 ఆదే శాలు వేల పేజీలున్నాయి. ఈ కసరత్తు చేపట్టే తరుణంలో మూడు కోణాలలోనూ ఈ.సి.ఐ ఎలాంటి మోసానికి పాల్పడిందో ఇప్పుడు సంపూర్ణంగా తెలిసిపోయింది. ఇంకా ఏమైనా గజిబిజి అంటూ వుండి వుంటే నరేంద్ర మోడీ దళపతి అయిన హోంమంత్రి అమిత్ షా దాన్నీ లేకుండా చేశారు. పౌరులు కాని వారిని గుర్తించి తొలగించి పంపించేయ డానికే 'సర్' ద్వారా ప్రయత్నం జరిగిం దని ఆయన చెప్పేశారు. ఈ వాదనను సమర్థిం చుకోవడం కోసం ఆయన దేశ ముస్లిం జనాభాలో సాపేక్షంగా వచ్చిన స్వల్ప పెరుగుదలను నొక్కి చెప్పారు. ఈ పెరుగుదలకు కారణం సంతానోత్పత్తి రేటు పెరగడం గాక పెద్ద ఎత్తున జరిగిన చొరబాట్లేనని ఆయన మరీమరీ చెప్పారు. దేశంలో ముస్లిం జనాభా 24.6 శాతం చొప్పున పెరిగితే హిందూ జనాభా 4.5 శాతం చొప్పున తగ్గిపోతూ వస్తోందని ఆయన లెక్కలు చెప్పారు. ఈ వాదన ఆధారం గానే ఆయన పార్టీ ప్రభుత్వం చొర బాటుదార్లను గుర్తిస్తానంటున్నది. ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లు తొలగించడానికి చేయవలసింది మొత్తం చేస్తుంది. ఉత్తరోత్తరా వారిని స్వదేశాలకు పంపించేస్తుంది అన్నారు. 'సర్' నేపథ్యమేమిటో ఆయన స్పష్టంగానే ఏకరువు పెట్టారు. అయితే పహల్గాంలో ఉగ్రవాదులను పట్టుకోవడంలో విఫలమైనట్టే ఆయన మంత్రివర్గం చొరబాటుదారులను స్పష్టంగా ఎత్తిచూపడంలోనూ ఘోరంగా విఫలమైంది. ఆ విధంగా విఫలమైన కారణంగా ఆయన ఇప్పుడు ఇసిఐ భుజాల మీద తుపాకి పెట్టి కాల్చాలని ప్రయత్నిస్తున్నారు. భారీ సంఖ్యలో న్యాయమైన భారతీయ ఓటర్ల పేర్లు తొలగించబడినా సరే 'సర్'ను ఎవరూ ఏ మాత్రం వ్యతిరేకించరాదని ఆయన చాలా మొండిగా కరుగ్గా చెబుతున్నారు. భారత దేశంలో జనాభా తీరుతెన్నుల గురించి 'ప్యూ' అధ్యయన కేంద్రం వెలువరించిన నివేదిక మతాల వారీ జనాభా వివరాలను పొందుపర్చింది. భారత దేశంలో మొత్తంగా జననాల రేటు తగ్గడమే కాదు. 2015లో ఈ తగ్గుదల దాదాపు అభివృద్ధి చెందిన సంపన్న దేశాలతో సమానంగా వుంది. ఇక భారతీయ ముస్లింలలోనూ జననాల రేటు ఒక మహిళకు 4.4 వుంటే ఇప్పుడు 2.6కు తగ్గి పోయింది.

# గాజాలో మారణహోమం ముగిసినట్టే


డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

అక్టోబర్ 7, 2023న హమాస్ దాడి తర్వాత ప్రారంభమైన ఇజ్రాయిల్–గాజా యుద్ధం రెండు సంవత్సరాలు దాటినా, గాజాలోని 2.3 మిలియన్ల పాలస్తీనా ప్రజల జీవితాలు భయంకరమైన మానవతా సంక్షోభంలో మునిగిపోయాయి. ఇజ్రాయిల్ సైనిక చర్యలు, నిరంతర బాంబు దాడులు, సరిహద్దు మూసివేతలు వల్ల ఆహారం, నీరు, ఔషధాలు, విద్యుత్ లాంటి ప్రాథమిక అవసరాలు లభించక, వేలాది మంది పిల్లలు, మహిళలు, వృద్ధులు మరణిస్తున్నారు. ఐక్యరాష్ట్ర సమితి (యూఎన్) నివేదికల ప్రకారం, 2025 అక్టోబర్ నాటికి 67,000కి పైగా పాలస్తీనావాసులు మరణించారు, ఇందులో 30% పిల్లలు. ఆకలి, నీటి కొరత, వ్యాధుల వల్ల మరణాలు మరింత పెరిగాయి. ఇజ్రాయిల్ అధికారికంగా ఆహారం, నీరు, ఔషధాలను అడ్డుకోవడం, అమెరికా ఆయుధ సరఫరా చేయడం వంటి దుశ్చర్యలు ప్రపంచవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఈ దుర్గతికి సానుభూతి చూపుతూ, ఇజ్రాయిల్, అమెరికాలను ఖండిస్తూ ప్రపంచంలో వివిధ దేశాల్లో జరిగిన నిరసనలు, ఊరేగింపులు, సభలు మానవత్వానికి చిహ్నాలు. ఈ వ్యాసం ఆ ఉద్యమాలను తేదీలతో సహా వివరిస్తుంది.యుద్ధం ప్రారంభమైన వెంటనే, 2023 అక్టోబర్ 8న అమెరికాలోని న్యూయార్క్, చికాగో, లాస్ ఏంజిల్స్ నగరాల్లో వేలాది మంది పాలస్తీనా అనుకూలవాదులు ఊరేగింపులు నిర్వహించారు. "ఫ్రీ పాలస్తీన్" అంటూ నినాదాలు చేస్తూ, ఇజ్రాయిల్ దాడులను ఖండించారు. అక్టోబర్ 9న యూరప్‌లో లండన్‌లో 10,000 మంది పైగా ప్రదర్శనకారులు ఇజ్రాయిల్ ఎంబసీ వద్ద ఆందోళన చేపట్టారు. ఫ్రాన్స్‌లో పారిస్‌లో అక్టోబర్ 12న జరిగిన నిరసనలు పోలీసులతో ఘర్షణలకు దారితీశాయి. మధ్యప్రాచ్యంలో జోర్డాన్‌లో అమ్మాన్‌లో అక్టోబర్ 13న వేలాది మంది ఇజ్రాయిల్ ఎంబసీ వద్ద ఆందోళన చేపట్టారు, ఆకలి, నీటి కొరతతో మరణిస్తున్న పాలస్తీనా పిల్లలకు సానుభూతి చూపారు. టర్కీలో ఇస్తాంబుల్‌లో అక్టోబర్ 14న 50,000 మంది పైగా ఊరేగింపు నిర్వహించారు, అమెరికా మద్దతును ఖండించారు.అక్టోబర్ 15న ఆస్ట్రేలియాలో సిడ్నీ, మెల్‌బోర్న్‌లో ప్రదర్శనలు జరిగాయి. ఆసియాలో ఇండోనేషియాలో జకార్తాలో అక్టోబర్ 20న 100,000 మంది పైగా అమెరికా ఎంబసీ వద్ద నిరసన చేపట్టారు, గాజాలో ఆకలి మరణాలను హైలైట్ చేశారు. నవంబర్ 4న లండన్‌లో 300,000 మంది పైగా భారీ ఊరేగింపు నిర్వహించారు, ఇది బ్రిటన్ చరిత్రలో అతిపెద్ద పాలస్తీనా అనుకూల ఉద్యమాల్లో ఒకటి. వాషింగ్టన్ డీసీలో నవంబర్ 4న 100,000 మంది మార్చ్ చేసి, అమెరికా ఆయుధ సరఫరాలను ఆపాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 2023లో జర్మనీలో బెర్లిన్‌లో వేలాది మంది చలికాలంలోనూ నిరసనలు చేపట్టారు.2024లో ఉద్యమాలు మరింత తీవ్రమయ్యాయి. జనవరి 13న లండన్‌లో 500,000 మంది ఊరేగింపు జరిగింది, గాజాలో ఔషధాల కొరత వల్ల మరణిస్తున్న మహిళలు, వృద్ధులపై దృష్టి సారించారు. అమెరికాలో ఫిబ్రవరి 2024లో క్యాంపస్ ఆందోళనలు ప్రారంభమయ్యాయిబీ కొలంబియా యూనివర్సిటీలో విద్యార్థులు టెంట్ క్యాంపులు వేసి, ఇజ్రాయిల్‌తో సంబంధాలు తెంచుకోవాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 2024లో యూఎస్ విశ్వవిద్యాలయాల్లో 2,000 మంది పైగా విద్యార్థులు అరెస్టయ్యారు. మే 2024లో డబ్లిన్‌లో ఐర్లాండ్ ప్రజలు భారీ నిరసనలు చేపట్టారు. జూన్ 2024లో ఫ్రాన్స్‌లో పారిస్‌లో 100,000 మంది మార్చ్ చేశారు.మధ్యప్రాచ్యంలో 2024 జూలైలో యెమెన్‌లో సనాలో వేలాది మంది ఊరేగింపులు జరిగాయి. ఆగస్టు 2024లో మొరాకోలో రబాట్‌లో 50,000 మంది పైగా అమెరికా మద్దతును ఖండించారు. సెప్టెంబర్ 2024లో టర్కీలో అంకారాలో ప్రదర్శనలు తీవ్రమయ్యాయి. అక్టోబర్ 7, 2024న యుద్ధం ఒక సంవత్సరం పూర్తి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయిబీ రోమ్‌లో 20,000 మంది, బెర్లిన్‌లో 15,000 మంది పాల్గొన్నారు.2025లో ఉద్యమాలు మరింత విస్తరించాయి. జనవరి 2025లో వాషింగ్టన్ డీసీలో 200,000 మంది మార్చ్ చేసి, గాజాలో ఆకలి మరణాలను హైలైట్ చేశారు. ఫిబ్రవరి 2025లో లండన్‌లో పాలస్తీనా సాలిడారిటీ క్యాంపెయిన్ (పీఎస్‌సీ) నిర్వహించిన ఊరేగింపులో 400,000 మంది పాల్గొన్నారు. మార్చి 2025లో ఇండోనేషియాలో జకార్తాలో 150,000 మంది అమెరికా ఎంబసీ వద్ద నిరసన చేపట్టారు. ఏప్రిల్ 6, 2025న మొరాకోలో రబాట్, కాసాబ్లాంకాలో లక్షలాది మంది ఊరేగింపులు నిర్వహించి, అమెరికా మద్దతును ఖండించారు. మే 23, 2025న ఇజ్రాయిల్‌లోనే యుద్ధ వ్యతిరేక ఆందోళనలు పెరిగాయి, వేలాది మంది "నో సోల్జర్స్, నో ఆక్యుపేషన్" అంటూ నినాదాలు చేశారు.జూన్ 13, 2025న లండన్‌లో ఎమర్జెన్సీ ప్రొటెస్ట్ జరిగింది, ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడులను ఖండిస్తూ. జూలై 30, 2025న ఫ్రీడమ్ ఫ్లోటిల్లా కోయలిషన్ సభ్యులు గాజా సీజ్‌ను బ్రేక్ చేయడానికి ప్రయత్నించి, ఇజ్రాయిల్ జైలులో హంగర్ స్ట్రైక్ చేపట్టారు. ఆగస్టు 23, 2025న ఆస్ట్రేలియాలో సిడ్నీలో వేలాది మంది ఇజ్రాయిల్ స్పెషల్ ఎన్వాయ్‌పై నిరసన చేపట్టారు. సెప్టెంబర్ 5, 2025న లండన్‌లో ఎమర్జెన్సీ ప్రొటెస్ట్ జరిగింది, ఇజ్రాయిల్ ప్రెసిడెంట్ యూకే పర్యటనను వ్యతిరేకిస్తూ.సెప్టెంబర్ 11, 2025న లండన్‌లో మరో ఎమర్జెన్సీ ప్రొటెస్ట్ జరిగింది. అక్టోబర్ 7, 2025న యుద్ధం రెండు సంవత్సరాల సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయిబీ ఇండోనేషియాలో జకార్తాలో 1,000 మంది పైగా అమెరికా ఎంబసీ వద్ద మార్చ్ చేశారు. అక్టోబర్ 9, 2025న పాకిస్తాన్‌లో లాహోర్‌లో టెహ్రీక్-ఇ-లబ్బైక్ (టీఎల్‌పీ) నిరసనలు ఘర్షణలకు దారితీశాయి, అమెరికా–ఇజ్రాయిల్ ఒప్పందాన్ని ఖండిస్తూ. అక్టోబర్ 10న లండన్‌లో పీఎస్‌సీ టుమారో మార్చ్ జరిగింది. అక్టోబర్ 11, 2025న లండన్‌లో సెంట్రల్ లండన్‌లో 12 గంటల నుండి భారీ మార్చ్ జరిగింది, రెండు సంవత్సరాల జెనోసైడ్‌ను ఖండిస్తూ. అక్టోబర్ 11న పాకిస్తాన్‌లో లాహోర్‌లో టీఎల్‌పీ ప్రదర్శనకారులు అమెరికన్ కాన్సులేట్‌ను చుట్టుముట్టారు. అక్టోబర్ 13, 2025న పాకిస్తాన్‌లో మురిద్కే, లాహోర్‌లో 180 మంది గాయపడ్డారు, ఇస్లామాబాద్‌కు మార్చ్ చేస్తూ. ఈ ఉద్యమాలు గాజా ప్రజల బాధలపై ప్రపంచ దృష్టిని సారించాయి.ఈ నిరసనలు కేవలం ఆందోళనలు మాత్రమే కాక, మానవ హక్కులు, అంతర్జాతీయ చట్టాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాయి. గాజాలో పిల్లలు ఆకలితో, మహిళలు ఔషధాల లేమితో, వృద్ధులు నీటి కొరతతో మరణిస్తుంటే, ఇజ్రాయిల్ సీజ్, అమెరికా మద్దతు దుశ్చర్యలుగా ముద్రవేయబడ్డాయి. యూఎన్, అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి సంస్థలు ఈ మరణాలను జెనోసైడ్‌గా వర్ణించాయి. ప్రపంచవ్యాప్త ఉద్యమాలు సీజ్‌ఫైర్, సహాయం పెంచడం కోసం పోరాడుతున్నాయి. ఈ గళాలు గాజా, పాలస్తీనాలో శాంతి,భూ భాగాలు సంరక్షణ,పూర్వం స్థితికి మార్పును తీసుకురావాలని ఆశిస్తున్నాం.ప్రపంచ దేశాలు విరివిగా విరాళాలు ఇచ్చి అంతర్జాతీయ శాంతి సంఘాన్ని ఏర్పాటు చేసి ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణలో పూర్వస్థితికి తీసుకురావాలి.అక్కడ ప్రజలకు విద్య, వైద్యం, ఔషధాలు, రక్షణ, గృహ నిర్మాణం, మొదలైన చర్యలను అంతర్జాతీయ సంస్థలు పూనుకొని తమ మానవత్వాన్ని చాటుకోవాలి. ఇజ్రాయిల్ అమెరికా దేశాల నేతలను (నెతన్యాహు, డోనాల్డ్ ట్రంప్ లపై యుద్ధ నేరాన్ని మోపాలి,

ఈ మారణహోమానికి బాధ్యులను చేయాలి. అంతర్జాతీయ కోర్టులో విచారణ జరిపించి తగిన శిక్షలు, పెనాల్టీ వేయాలి.గాజా, పాలస్తీనా విముక్తి, స్వతంత్ర దేశంగా ఐక్యరాజ్యసమితి గురించి, దాన్ని పర్యవేక్షణలో ఏర్పాటు చేయాలి.పాలస్తీనా ఒక సార్వభౌమాధికారం కలిగిన స్వతంత్ర దేశంగా ప్రపంచ ప్రజలు చూడాలి .

# టపాసుల పట్ల అవగాహన ఏదీ?




టపాసులకు ఆద్యులు చైనీయులు. క్రీ.పూ. 200 సం. లోనే వెదురు (బాంబూ) టపాకాయలు వాడినట్లు ఆధారాలు ఉన్నాయి. దాన్ని చైనా బాషలో బాజు అంటారు. పేలుతున్న వెదురు అని అర్థం. తుపాకి మందు కని పెట్టేంత వరకు వెదురు టపాసులనే చైనా వారు వాడేవారు. క్రీ.శ. 600ల ప్రాంతంలో చైనా వారు తుపాకి మందుని కనిపెట్టారు. గన్ పౌడర్ లేక బ్లాక్ పౌడర్ రసాయన ప్రేలుడు పదార్థం. ఇది గంధకం, చార్కోల్, పోటాషియం నైట్రేట్ ల మిశ్రమం. దీన్ని సాల్ట్ పౌడర్ అంటారు. ఇది మండినప్పుడు 427 నుంచి 464డిగ్రీల ఉష్ణం వెలువడుతుంది. దీని తరువాత చేసేవారు అందుకే టపాసులకు బాజు పేరు స్థిరపడి పాయింది. క్రీ.శ. 900వ సం.లో చైనా నుండి టపాసులు ఇంగ్లాండు అరబ్బు దేశాలు, భారత దేశానికి చేరుకున్నాయి. మనదేశంలో టపాకాయల పరిశ్రమ తమిళనాడులోని శివకాశిలో విస్తరించివుంది. దేశంలోని టపాకాయల ఉత్పత్తిలో 70% శివకాశిలోని 1000కి పైగా పరిశ్రమలలో తయారవు తున్నది. పరిశ్రమలలో పనిచేసే వారు ముఖ్యంగా పసిపిల్లలు. వారిలో 4 నుంచి 16 సం.లోపు వారు 30% మంది వున్నారు. అందులో 90% మంది ఆడ పిల్లలు, పేద పిల్లలు, వెనుకబడిన తరగతివారు. చేతులకు ఎలాంటి రక్షణ కవచాలు (గ్లౌజులు) లేకుండా ప్రమాదకర రసాయన పదార్థాలలో టపాసులు తయారు చేస్తున్నారు పిల్లలు. రసాయనాల వల్ల శ్వాసకోశ సంబంధ వ్యాధులు, చర్మ వ్యాధులతో బాధ పడుతున్నారు. ప్రభుత్వ చట్టాలు ఎన్ని వున్నా పిల్లలు చేసే ఈ చాకిరీని అరికట్టలేక పోతున్నారు. 1991లో శివకాశిలో ఓ ఫ్యాకల్టీలో జరిగిన ప్రేలుడు వల్ల 39 మంది చనిపోయారు. 65 మంది గాయపడ్డారు. 2009, జూలైలో జరిగిన ప్రమాదంలో 40 మంది చనిపోయారు. ఆగస్టు 2011లో ఫ్యాక్టరీ ప్రమాదంలో 7 మంది చనిపోగా ఐదుగురు గాయపడ్డారు. సెప్టెంబర్ 2012 ప్రమాదంలో 40 మంది చనిపోగా 38 మంది గాయ పడ్డారు. ఇవి అధికారిక లెక్కలు కాగా, నిజానికి ఎక్కువగానే ప్రమాదాలు జరిగి వుంటాయి. టపాకాయలు కాల్చడం వల్ల పర్యావరణం దెబ్బతింటుంది. గాలి కాలుష్యం, శబ్ద కాలుష్యం, రసాయన కాలుష్యం చాలా ఎక్కువగా వుంది. టపాసులు కాల్చినప్పుడు శబ్దం 140 డెసీబెల్స్ దాటుతోంది. ఆరోగ్య పరంగా శబ్దాలు 125 డెసిబెల్స్ దాట కూడదు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం టపాకాయల శబ్ద తీవ్రత 125 డెసిబెల్స్ దాట కూడదు. కానీ టపాకాయల తయారీ కంపెనీలు నియమాన్ని పాటించడం లేదు. ఈ శబ్దాల వల్ల తాత్కాలిక చెవుడు, శాశ్వత చెవుడు ఏర్పడు తున్నది. అధిక శబ్దం వల్ల వినికిడి సమస్యలు, రక్తపోటు, గుండెపోటు, నిద్రలేమి లాంటి సమస్యలు వస్తున్నాయి. ఎన్నో రకాల ప్రమాదాలు పొంచి వున్నాయి. టపాకాయలు కాల్చడంలో అగ్ని ప్రమాదాలు కోకొల్లలు. చేతిలో చిచ్చుబుడ్డి పేలడం, ఒళ్ళుకాలడం, బట్టలు కాలి పోవడం జరుగుతూనే వుంటాయి. చాలా మంది ఆ వెలుగు చూడలేక కళ్ళు పోగొట్టుకున్న సందర్భాలు అనేకం. దీపావళి సందర్భంగా టపాకాయలు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు. టపాకాయలు కాల్చేటప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ప్రమాదాలు సంభవిస్తాయి. బాణ సంచాలను ఇంటిలో కాల్చ కూడదు. ఇంటికి దూరంగా బహిరంగ ప్రదేశాలలో కాల్చడం వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. టపాకాయలు కొన్నిసార్లు అవి పేలకుండా ఆగిపోతాయి. వాటిని వెంటనే వెళ్లి పట్టుకోవడం లాంటివి చేయకూడదు. ముందుగా వాటిపై నీటిని పోయడం వల్ల వాటి నుంచి ఎలాంటి ప్రమాదం జరిగే అవకాశం ఉండదు. టపాకాయలు కాల్చేటప్పుడు ముఖ్యంగా ఆల్కహాల్ శానిటైజర్ లను వాడి టపాకాయలను వెలిగించ కూడదు. శానిటైజర్ లకు తొందరగా మండే స్వభావం ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దీపావళి రోజు శానిటైజర్ లను వాడక పోవడం మంచిది. టపాకాయలపై ఇచ్చిన సలహాలు సూచనలను ఖచ్చితంగా చదివి పాటించాలి. మంటలు అంటుకునే ప్రదేశాలు... కరెంటు తీగలు, ఎండు గడ్డి, పూరి గుడిసెలు ఉన్న ప్రదేశాలలో బాణా సంచాలు కాల్చ కూడదు. టపాకాయలను కాల్చి వాటిని అలాగే రోడ్డు మీద పడేయడం వల్ల ఆ దారి వెంట వెళ్లే వారికి వాటి నుంచి ప్రమాదం కలగవచ్చు. ఒక బకెట్లో ఇసుక పెట్టుకొని అందులో కాల్చిన కాకర పువ్వులను, టపాకాయలను వేయడం మంచిది. బాణా సంచాలను కాల్చేటప్పుడు ముందస్తు జాగ్రత్తగా ఒక బకెట్ నిండా నీటిని పక్కన ఉంచుకోవాలి. చిన్నపిల్లలకు పెద్దవారే దగ్గరే ఉండి జాగ్రత్తగా టపాకాయలను కాల్పించాలి. వీలైనంత వరకు అందరూ కూడా కాటన్ దుస్తులను ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. బాణసంచా కాల్చిన తర్వాత పిల్లలు టపాకాయలను కాల్చిన చేతులతోనే ముక్కు, చెవులు, కళ్లను రుద్దుకుంటారు. చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. గొంతులో నీళ్లు పోసుకుని గార్గిలింగ్ చేయాలి. గాయం అయితే దాని మీద పదిహేను నిమిషాల పాటు చన్నీరు, వేడి నీరు పోయరాదు. తర్వాత ధారగా పోయాలి లేదా నీటి కుళాయి కింద పెట్టాలి. గాయమైన అరగంట లోపల ఈ చికిత్స జరగాలి. ఇలా చేయడం వల్ల వేడి తగ్గిపోతుంది. కంటికి చువ్వలాంటిది తగిలి గాయం అయినప్పుడు వెంటనే చేత్తో కానీ కంటిని రుద్దుతారు. చాలా ప్రమాదం. గాయం తీవ్రత పెరగడానికి, గాయం విస్తరించ డానికి కారణం అవుతుంది. కంటికి వస్త్రంతో గట్టిగా కట్టు కట్టకూడదు. ఇలా చేస్తే కంట్లో గుచ్చుకున్న నలుసు మరింత లోపలికి వెళ్లే ప్రమాదం ఉంటుంది. కాబట్టి గాయమైన కంటిని కప్పు లేదా షీల్డుతో కప్పి డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్ళాలి. రసాయనాలు కంట్లో పడితే కంటిని పరిశుభ్రమైన నీటితో కడగాలి. కంటిని రుద్దకుండా దోసిలితో నీటిని తీసుకుని కంటికి తగిలేటట్లు చేస్తూ శుభ్రం చేయాలి. టపాసుల వినియోగాన్ని తగ్గించాలి. అధిక శబ్దాలు వెలువరించే టపాసులు కాల్చకూడదు. టపాసులు పర్యావర ణానికి ప్రమాద కారకాలు. టపాసుల కోసం డబ్బు వృథా చేయవద్దు. వెలుగులు నింపేదీపాలతో దీపావళి చేసుకుందాం. పర్యావరణ పరిరక్షణ దీపావళిని జరుపుకుందాం.

రామ కిష్టయ్య సంగన భట్ల...

> **చిన్నపిల్లలకు పెద్దవారే దగ్గరే ఉండి జాగ్రత్తగా టపాకాయలను కాల్పించాలి.వీలైనంత వరకు అందరూ కూడా కాటన్ దుస్తులను ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.బాణసంచా కాల్చిన తర్వాత పిల్లలు టపాకాయలను కాల్చిన చేతులతోనే ముక్కు, చెవులు, కళ్లను రుద్దుకుంటారు. చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. గొంతులో నీళ్లు పోసుకుని గార్గిలింగ్ చేయాలి. గాయం అయితే దాని మీద పదిహేను నిమిషాల పాటు చన్నీరు, వేడి నీరు పోయరాదు. తర్వాత ధారగా పోయాలి లేదా నీటి కుళాయి కింద పెట్టాలి. గాయమైన అరగంట లోపల ఈ చికిత్స జరగాలి. ఇలా చేయడం వల్ల వేడి తగ్గిపోతుంది. కంటికి చువ్వలాంటిది తగిలి గాయం అయినప్పుడు వెంటనే చేత్తో కానీ కంటిని రుద్దుతారు. చాలా ప్రమాదం. గాయం తీవ్రత పెరగడానికి, గాయం విస్తరించ డానికి కారణం అవుతుంది. కంటికి వస్త్రంతో గట్టిగా కట్టు కట్టకూడదు. ఇలా చేస్తే కంట్లో గుచ్చుకున్న నలుసు మరింత లోపలికి వెళ్లే ప్రమాదం ఉంటుంది.**

## దీపావళి.... లక్ష్మీ పూజ



దీపమాలికలతో లక్ష్మికి నీరా జనమీయబడే దినం కావటం వల్ల దీపావళి అని నామాంకిత యైనది. నరకలోక వాసులకై దీప ం ఆవళి కల్పించే దినం కనుక దీపావళి అని వాడుక లోని వచ్చింది. దీపావళి అంటే దీపాల సమూహం. హిందూ మత సంప్రదాయానికి దీపావళి పర్వం ఒక చిహ్నం. రాక్షస రాజు బలి చక్రవర్తిని పాతాశానికి విష్ణువు అణగ దొక్కిన దినం కనుక ఒక మహోత్సవంగా పరిగణింప బడుతున్నది. శ్రీరాముడు పట్టాభిషిక్తుడైన దినం కావున ప్రధా న్యత సంతరించుకుంది. విక్రమశక స్థాపకుడైన విక్రమార్క చక్రవర్తి పట్టాభిషేక దినం కూడా ఇదే. లక్ష్మీదేవి ఈనాడు భూలోకానికి దిగి వచ్చి ఇల్లిల్లూ తిరుగుతుందని ప్రజల విశ్వాసం. మధ్యాహ్నం పిండివంటలతో భోజనం, అనంతరం లక్ష్మీదేవి తమ ఇంటికి రావడానికి దారి చూపేందుకే దీపాలంకరణలు. వామనమూర్తి బలిచక్రవర్తిని పాతాళానికి అణచివేసి, ఆయన కారాగారంలో ఉన్న దేవతలను విడుదల చేశారు. అలా విడుదలైన వారిని లక్ష్మీదే వితో పాటు క్షీరసాగరానికి తీసుకెళ్ళారు. ఆ ఆనందానికి స్మారకంగా పండువ ఏర్పడింది. లక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరమైనది. అందుకే దీపావళి పర్వది నాన లక్ష్మీపూజ ప్రధాన కార్యంగా మారింది. పెళ్ళి అయిన కొత్త అల్లుళ్ళను హిందువులు పండగకు తప్పక ఆహ్వానిస్తారు. అల్లుని రాక సందర్భంగా సంతోష సూచకంగా బాణాసంచా కాలుస్తారు. భోజన సమయంలో కొత్త దుస్తులు ఇచ్చి గౌరవిస్తారు. మామతో అల్లుడు కలిసి పంక్తి భోజనం చేస్తారు. రకర కాల పిండి వంటలు వడ్డిస్తారు. ఆశ్వయుజ అమావాస్య విక్రమ సంవత్సరానికి ఆఖరి రోజు. మహారాష్ట్ర ప్రజలు పెదిపూజన్ అంటారు. వారు లక్ష్మీ సరస్వతులను పూజిస్తారు. ఈ నాటి సాయంత్రం జమా ఖర్చులు సరి చూసుకుని, కొత్త పుస్తకాలు పెట్టుకుంటారు. వాటికి పూజ చేస్తారు. నౌకర్లకు బహుమతులు ఇస్తారు. సాయంత్రం దీపాలు వెలిగిస్తారు. దీపావళి నాటి రాత్రి లక్ష్మీపూజ చేసిన తర్వాత నిద్ర పోకుండా ఉండి, అర్ధరాత్రి దాటాక చేటల మీద కర్రలు కొట్టి, డిండిమం అనే వాయిద్యం వాయించాలని శాస్త్ర వచనం. ఆ వాద్యాలే ఇప్పుడు టపాకాయలుగా కాల్చడం జరుగుతున్నది. నరకాసురుడి చావుకి సంతోషించి, భూలోక వాసులు బాణాసంచా కాలుస్తూ వస్తున్నట్లు వాడుక. ఉల్కా – దర్శనం, అగ్గిపుల్లలు, కాకర పువ్వొత్తులు, దీపపు – కడ్డీలు, చిచ్చుబుడ్లు, మతాబులు, తారాజువ్వలు, చేటలు, డిండిమలు, తాటాకు టపాకాయలు ఫిరంగి కాయలు, నేల టపాకాయలు పేల్చుట జరు గుతున్నది. దీపావళి నాటి నుండి నెల రోజులు పెట్టే దీపాలతో క్రిమికీటకాదులు నశిస్తాయి. మందుల కాల్పుల వల్ల దీపాల వెలిగింపు వల్ల వాయువులో కీటకాదులను నశింప చేసే శక్తి ఉంది. దీపావళి నాడు సైతం పాప క్షయార్థం సూర్యోదయానికి ముందే తైలాభ్యంగన స్నానం చేయాలి. ప్రదోష కాలమందు దీపాలను ఉంచాలి. దీపావళి నాటి లక్ష్మీ పూజ వల్ల ఉన్న లక్ష్మిని తొలగించి, లక్ష్మి దేవిని ప్రసన్నం చేసుకోవడానికి దోహదం చేస్తుందని నమ్మకం. దీపావళి అమావాస్య మొదలు నెల రోజులు ఆకాశదీపం పెట్టే వారికి అనంత పుణ్యమని శాస్త్రాధారం.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బందు సంపూర్ణం.





జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ కిష్టయ్య జేఏసీ పిలుపువేరకు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వ్యాపార దుకాణాలు పెట్రోల్ పంపులు పాఠశాలలు బ్యాంకులు సంపూర్ణ బంధు పాటించారు. జాతీయ రహదారి ఎన్ హెచ్ 365 రహదారిపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించుకుంటూ బీసీలకు రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన విధంగా తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య, ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల అధికార ప్రతినిధి తక్కలపల్లి బాబురావు, జిల్లా నాయకులు గుగులోతు లక్ష్మణ్ నాయక్, వల్లేపు శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కోరే సుధాకర్, మండల యూత్ ప్రెసిడెంట్ కోరే రాము, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, ఎస్ కే యాకూబ్ పాషా, పై%శీ%డ్ల యాదగిరి, మేకల కుమారస్వామి, ముచ్చ యాదగిరిరావు జాటోతు రమేష్, బంధారపు శ్రీనివాస్ గౌడ్, నాయకులు మర్రి రామస్వామి, ఆబోతు అశోక్, వల్లె సోమయ్య, భాదవత్.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ రాజకీయ డ్రామా ఆడుతుంది.

- ♦ బీసీలకు బిజెపి పార్టీతోనే న్యాయం జరుగుతుంది.
- ♦ బీసీ బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన బిజెపి.
- ♦ బిజెపి మండల అధ్యక్షుడు రాదారపు అశోక్.





ఖానాపురం, అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి):బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని రాజకీయ పబ్బం గడుపుకోవడానికి మాత్రమే బీసీ రిజర్వేషన్ డ్రామా కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతుందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ కిష్టయ్య జేఏసీ పిలుపుమేరకు మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని బంద్ సంపూర్ణంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు బిజెపి పార్టీతోనే న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి అనబతుల విజయ్, సీనియర్ నాయకులు నార్లపురం పాపయ్య, శ్యామ మల్లా రెడ్డి, తేజావత్ లవన్ నాయక్, బానోతు అనిల్ నాయక్, అజ్మీరా రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవంగా బీసీల ఉద్యమం బంద్ విజయవంతం



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 18(వుదయం ప్రతినిధి):రాష్ట్ర బీసీ కుల సంఘాల జేఏసీ పిలుపు మేరకు మహాదేవపూర్ మండల కేంద్రంలో శనివారం బీసీ బంద్ విజయవంతం గా జరిగిందని బీసీ ఐక్య వేదిక కాటారం డివిజన్ నాయకులు సముద్రాల తిరుపతి తెలిపారు. ఈ బంద్ కు బీసీ కుల సంఘాల నాయకులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మేమెంతో మా కంత వాటా ఇవ్వాల్సిందేనని నినదించారు.సామాజిక విప్లవంగా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని,పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు సమ వాటా దక్కేవరకు బీసీ ఐక్యతారాగాన్ని వినిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ నాయకులు శ్రీపతిబాపు,అక్బర్ ఖాన్,పోత వెంకటస్వామి, కారెంగుల బాపురావు,సిరంగి రవీందర్,సల్మాన్ ఖాన్,జాగృతి మహేష్, నలబూగ ధర్మయ్య,బెల్లంపల్లి సురేష్,దుర్గం ఉద్యోగుల సంఘం నాయకులు విక్రమ్ సింగ్, దడిగేల శంకరయ్య, ఆరెందల అంకన్న,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలతో చెలగాటమాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు .

జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్.

అక్టోబర్ 18 భూపాలపల్లి వుదయం ప్రతినిధి. బీసీలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని బీసీలకు అన్యాయం చేస్తున్నాయని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ఆరోపించారు. శనివారం ఆయన టేకుమట్ల మండల కేంద్రంలో మాట్లాడుతూ శనివారం జరిగిన సకల జనుల బీసీ బంద్ లో బిజెపి కాంగ్రెస్ పార్టీలు పాల్గొనడం తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రేక్షక పాత్ర వహించడం సరైనది కాదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టసభల్లో ఆమోదం తెలిపి రాష్ట్ర గవర్నర్ సంతకం కోసం పంపగా గవర్నర్ సంతకం చేయకుండా అడ్డుకున్నది బిజెపి పార్టీ అని మళ్లీ బీసీ బందులో బిజెపి పాల్గొనడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు.

# పూలే అంబేద్కర్‌ను అర్థం చేసుకుంటేనే రాజ్యాధికారం సాధ్యం

- ♦ బీసీ రిజర్వేషన్ అమలు కాకుంటే మరో తెలంగాణ ఉద్యమమే
- ♦ రిజర్వేషన్ ఎవరు ఇస్తరో ఎవరుతీసుకుంటరో అలోచించాలే
- ♦ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

జయశంకర్ భూపాలపల్లి (మంథని)అక్టోబర్ 18(వుదయం ప్రతినిధి):కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్‌లు తీసుకువచ్చి బీసీల చేతుల్లో పెట్టాలని లేకుంటే మరో తెలంగాణ ఉద్యమంలా మారుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్‌తో బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు శనివారం మంథనిలో చేపట్టిన బంద్‌లో ఆయన పాల్గొన్నారు. ముందుగా మహాత్మా జ్యోతిరావుపూలేకు నివాళులు అర్పించి ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు, అనంతరం వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన బంద్‌లో పాల్గొన్న వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు మేమెంతో మాకంత అని మహాత్మాజ్యోతీరావు పూలే సంకల్పించారని, పూలేను అర్థం చేసుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగం అందించారన్నారు. అయితే పూలే, అంబేద్కర్‌ను అర్థం చేసుకోకపోవడం మూలంగానే అనేక అనర్థాలు జరుగుతున్నాయని, వారిని అర్థం చేసుకున్న నాడే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు అన్ని రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ నాయకులు రోడ్డు మీదకు వచ్చి బంద్ మద్దతు తెలుపడం సంతోషకరమన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనకపోతే తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోతామని ప్రతి ఒక్కరు ఉద్యమంలో ముందుకు వచ్చారని, అదే తరహాలో ఈనాడు బంద్‌కు సహకారిస్తున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ అసలు బీసీ రిజర్వేషన్‌లు ఇచ్చే వారు ఎవరు తీసుకునే వారు ఎవరనే అయోమయం నెలకొనెలా అధికార పార్టీలు పాల్గొంటున్నాయన్నారు. బీసీ రిజర్వేషన్‌లు కేంద్రం ఇస్తుందా రాష్ట్రం ఇస్తుందా అని ఆలోచించకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మద్దతుపై బీసీ సమాజం సూక్ష్మంగా ఆలోచన చేయాల్సిన అవసరం ఉ ందన్నారు. ఒకరిపై ఒకరు నెపం మోపి బీసీలు ఒక్కటి కాలేరనే ఆలోచనతో బీసీవర్గాల్లో చిచ్చు పెట్టి రిజర్వేషన్‌లు ఆపేందుకు కుట్రలు జరుగుతున్నాయనే అనుమానం వ్యక్తం చేశారు. అందరూ బాపనోళ్లు అయితే రొయ్యల మొలతాడు ఏడ పోయినట్లు అన్న చందంగా అన్ని పార్టీల నాయకులు బీసీ బంద్‌లో పాల్గొంటే అసలు రిజర్వేషన్‌లు ఎవరు అమలు చేయాలనే ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ సంఘాల ఏర్పడిన జేఏసీ ఎవరో ఒకరిపై గురి పెట్టకపోతే అయోమయపరిస్థితులకు దారి తీస్తుందని ఆయన వాపోయారు. తెలంగాణ ఉద్యమంలో ఎలాగైతే ప్రభుత్వాల మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నామో అదే రీతిలో బీసీ రిజర్వేషన్‌లు సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీ రోడ్లపై కాకుండా పార్లమెంట్‌లో గళమెత్తాలని, అలాగే ప్రధాని మోడీ బీసీల గురించి ఆలోచన చేయాలన్నారు. వీళ్లిద్దరు కలిసి మాట్లాడుకుంటే బీసీ రిజర్వేషన్‌లు సునాయమవుతాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు. బీసీ సంఘాల పిలుపుమేరకు నియోజకవర్గంలో బంద్‌కు సహకరించిన వ్యాపార సంస్థలు, అన్ని రాజకీయ పార్టీ ల నాయకులు, ప్రజలు, మేధావులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ నాయకులు కార్యకర్తలు బీసీ సంఘం ప్రజలు పాల్గొన్నారు.



# క్రీడ విజేతలతో ముఖ్య అతిథులు

- ♦ న్నిస్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తా!
- ♦ డి వై ఎస్ ఓ అశోక్ కుమార్
- ♦ ఏసీపీ నర్సిం హ రావు
- ♦ టెన్నిస్ విజేతలు నాగయ్య, శ్రీధర్, రడం శ్రీనివాస్, సాత్విక్



హనుమకొండ, అక్టోబర్ 18(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండలో టెన్నిస్ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తానని హనుమకొండ జిల్లా క్రీడాభివృద్ధికారి(డి వై ఎస్ ఓ) గుగులోతు అశోక్ కుమార్, హనుమకొండ ఏసీపీ నర్సింహ రావు అన్నారు. శనివారం హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జేఎన్ఎస్ స్టేడియంలోని టెన్నిస్ గ్రౌండ్ లో ఇన్విటేషన్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ జేఎన్ఎస్ స్టేడియంలోని టెన్నిస్ కోర్టులో ఫ్లడ్ లైట్లు,క్ల కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హనుమకొండలో విస్తరిస్తున్న టెన్నిస్ క్రీడకు కావలసిన మౌలిక వసతుల ఏర్పాటుకు సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో ఘనంగా టెన్నిస్ పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ నల్లా సురేందర్ రెడ్డి ఈరోజు పోటీలకు పూర్తిగా సహాయం అందించడం అభినందనీయం అన్నారు. హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నల్ల సురేందర్ రెడ్డి, ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి మాట్లాడుతూ జిల్లాలోని ఔత్సాహిక క్రీడాకారులను వెలుగులో తీసుకొచ్చేందుకు హనుమకొండలో ప్రతినెల ఒక టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలిపారు. హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ పాట్రన్ కే. రవిచంద్ర మాట్లాడుతూ హనుమకొండ టెన్నిస్ కోర్టులో మౌలిక వస్తువులకు ఆర్థిక సాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు, ఈ పోటీలో ప్రథమ బహుమతి నాగయ్య(ఏసీపీ), శ్రీధర్ (ఆర్ ఐ) జోడి ప్రథమ స్థానంలో నిలవగా, రడం శ్రీనివాస్, తిప్పాని సాత్విక్ జంట ద్వితీయ స్థానంలో నిలిచారు. హనుమకొండ టెన్నిస్ కోశాధికారి సిరికొండ సుదర్శన్, ఉపాధ్యక్షులు వెంకట్ నారాయణ, మల్లారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరుమాండ్ల వెంకట్, వినీల్, శివ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ వర్గానికి అన్యాయ్యం ఏం జరిగినా వెన్నంటే ఉండి పోరాటం చేస్తాం

జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 18(వుదయం ప్రతినిధి):ఏ వర్గానికి అన్యాయం జరిగినా వారి వెన్నంటే ఉండి మద్దతు పలుకుతూ పోరాటం చేస్తామని పలిమెల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు శనివారం బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం నిర్ణయంతో మంథని నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాలతో గ్రామగ్రామాన తిరిగి దుకాణాలను బంద్ ను చేయించినట్లు తెలిపారు ఏ వర్గానికి చెందిన ప్రజలు,అన్యాయానికి గురైనా బాధితులకు అండగా ఉండేది ఒక్క బిఆర్ఎస్ పార్టీయేనని ఈ సందర్భంగా నాయకులు అన్నారు.పలిమెల మండలంలో బీసీల కోసం మద్దతుగా అందరు సంపూర్ణంగా బంద్ పాటించేలా అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు మండలంలోని కిరాణం షాప్ లా యజమానులను , పాఠశాలలను అంగన్వాడీ కేంద్రాలను, ఫర్టిలైజర్ తదితర షాప్ లు అన్నీ బంద్ పాటించడం జరిగిందని అన్నారు బిసీలకు రాజ్యాంగ బద్ధంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్, ముకునూర్ మాజీ సర్పంచ్ ఆలం సత్యనారాయణ, మడే సత్యనారాయణ,మట్టి సత్యం,మోతె కిష్టయ్య,గట్టయ్య, బొచ్చు తిరుపతి,మేకల రాజక్క కమ్మల రంజిత్, ప్రశాంత్, పడాల.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బందు సంపూర్ణం.





ఖానాపురం, అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి):జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ కిష్టయ్య జేఏసీ పిలుపుమేరకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వ్యాపార దుకాణాలు పెట్రోల్ పంపులు పాఠశాలలు బ్యాంకులు సంపూర్ణ బంధు పాటించారు. జాతీయ రహదారి ఎన్ హెచ్ 365 రహదారిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వము బీసీల 42 శాతం ప్రకటించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడె%శీ% ఎల్లగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లే శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్కె లాల్ సాబ్, మండల కార్యదర్శి కోరే రాములు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తాఫా, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు పల్నాటి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మగాని నవీన్ గౌడ్, ఆరే సంపత్ కుమార్, పిండి కుమార్, ఎస్.కె కమాలుద్దీన్, లింగిడి వెంకటేశ్వర్లు, కొనుకటి రాజు, నాయకులు మారబోయిన రాములు, భూక్యా నరసింహనాయక్, జాటోత్ పూల్యానాయక్ శివరాత్రి వెంకన్న, వరదయ్య, రవికుమార్ , మల్లికార్జున్, నాగరాజు, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు



జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేజయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 18(వుదయం ప్రతినిధి):లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు దీపావళి పండుగ నేపథ్యంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శనివారం టపాసుల విక్రయదారుల షాపులను పర్యవేక్షించారు అదేక్రమంలో ప్రజలకు, విక్రయదారులకు ముఖ్య సూచనలు చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ టపాసులు విక్రయించాలనుకునేవారు తెలంగాణ ఎక్స్‌ప్లోసివేస్ యాక్ట్, 1884 మరియు ఎక్స్‌ప్లోసివేస్ రూల్స్, 2008 ప్రకారమే సరైన లైసెన్స్ పొందడం తప్పనిసరి. లైసెన్స్ లేకుండా విక్రయించవద్దుబీ లైసెన్స్ లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అని హెచ్చరించారు టపాసుల షాపులు జనం రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, ట్రాఫిక్ బిజీ ఏరియా, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ల పక్కలో, పెట్రోల్ బంకుల సమీపంలో ఏర్పాటుచేయకూడదని సురక్షిత, అనుమతించబడిన ప్రాంతాల్లోనే షాపులు ఏర్పాటు చేయాలి అని అన్నారు తహసిల్దార్, ఫైర్ సర్వీస్, పోలీస్ శాఖ సూచించిన ప్రదేశాల్లో మాత్రమే లైసెన్స్ ఉన్న వ్యాపారులు షాపులు నిర్వహించాలని తెలిపారు లైసెన్స్ గడువు ముగిసిందైతే వెంటనే రీన్యువల్ తీసుకుని ఆ తర్వాతే విక్రయాలు కొనసాగించాలని సూచించారు. భద్రతా ప్రమాణాలు పాటించకుండా టపాసులు విక్రయించినట్లు నిరూపితమైన సందర్భాల్లో కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి ఉండాలని భద్రతా నియమాలు పాటించి, ఈ దీపావళిని ఆనందంగా ప్రమాద రహితంగా జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబుకు సన్మానం



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 18(వుదయం ప్రతినిధి):జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబును మహదేవపూర్ లోని ఆయన నివాసంలో శనివారం తెలుగుదేశం పార్టీ నేతలు అజ్మీర రాజు నాయక్,అందె భాస్కరాచారి శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట రాజబాబు 1978 నుండి మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు అనుచరుడుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీలో అంచలంచలుగా ఎదిగాడన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అండదండలతో రెండు సార్లు మహదేవాపూర్ సర్పంచ్ గా, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా ప్రస్తుతం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకం కావడం బీసీలకు పెద్దపీట వేసినట్లు అయిందన్నారు. బాల్యం నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేసిన రాజబాబు ఈ ప్రాంతంలో అందరితో సత్సంబంధాలు కొనసాగిస్తూ పార్టీలకతీతంగా అందరిని కలుపుకు పోయో మృదుస్వబావి.

## బీసీల బంద్ కు మద్దతు తెలిపిన ఎస్టిపిపి, బిసి , ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్.

**కలిసి వచ్చిన ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్లు.**



అక్టోబర్ 18 భూపాలపల్లి ప్రుదయం ప్రతినిధి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీల బంద్ కు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ బిసి, ఓబిసి, ఎంప్లాయిస్ అసోసియేషన్ తమ పూర్తి మద్దతు తెలపడం జరిగిందనీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కెవి శ్రీనివాసరావు తెలియజేశారు. ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ సభ్యులు కూడా బీసీల బంద్ కు పూర్తి సహాయ సహకారాలను అందించడం జరిగింది. నందర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ కలసి ఎస్టిపిపి జిఎం. ఎం నరసింహారావు కి తమ డిమాండ్లను తెలియజేస్తూ మెమోరాండంను సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దశాబ్దాలుగా బీసీ వర్గాలకు తగిన రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందడం లేదని దానివల్ల బీసీలు అన్ని రకాలుగా నష్టపోయారని తెలియజేశారు. బీసీ వర్గాలకు తగిన రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ బీసీ సంఘాల నిరంతర కృషి , అనేక ఉద్యమాల ఫలితంగా ప్రస్తుత గవర్నమెంటు బీసీలకు ఇటీవల బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ జీవో నెంబర్ 9 ని విడుదల చేసిందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కొంతమంది నాయకులు కోర్టులో పిటిషన్ వేయడం ద్వారా బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. బీసీలు రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్నా కూడా రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగాల్లో తగిన విధంగా లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ సందర్భంగా నేటి బంద్ బీసీ వర్గాల ఆత్మగౌరవంతో పాటు, దామాషా పద్ధతిన చట్టసభల్లో రాజ్యాంగ పదవులు సాధించడం భవిష్యత్తులో బీసీల రాజ్యమే ధ్యేయంగా ముందుకు కదలాలని వారు కోరడం జరిగింది. భూపాలపల్లి లో బిసి రిజర్వేషన్ బందుకు మద్దతు సింగరేణి బీసీ అండ్ ఓ బి సి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు నాగేశ్వరరావు ,ప్రధాన కార్యదర్శి రమేష్ ఆదేశానుసారంగా భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షులు మురళీమోహన్, కార్యదర్శి కురుట్ల నవీన్ కుమార్ , ఆధ్వర్యంలో ఒసిపీ 3, కేటీకే 8 ఇంక్లైన్ గని మేనేజర్ కి 42 శాతం రిజర్వేషన్ కోసం రామన్న, చంద్రగిరి శంకర్, రామగిరి శంకర్, కుదుదుల శంకర్ ,శ్రీనివాస్ ,అప్పం రాములు, లకవాత్ శంకర్,సంగం శ్రీను, మిగిలిన బీసీ సభ్యులందరూ పాల్గొని శనివారం మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి, బిసి , ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ,ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్లు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం...

- అన్ని రాజకీయ పార్టీ నాయకులకు కుల సంఘాలకు వ్యాపార వాణిజ్య రంగాలకు కృతజ్ఞతలు.
- బీసీల హక్కులు సాధించేంత వరకు మా పోరాటం ఆగదు.
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం
- పరకాల నియోజకవర్గ ఇంచార్జి మల్లేష్ గౌడ్.



పరకాల అక్టోబర్ 18 (ప్రుదయం ప్రతినిధి): బీసీ లకు 42% రిజర్వేషన్ అమలు చేయడానికి తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బందు పిలుపునివ్వడంలో భాగంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన బంధు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యడ శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండి సారంగపాణి బిజెపి పార్టీ నాయకులు గాజుల నిరంజన్ బీఎస్పీ పార్టీ నాయకులు శనిగరపు రాజు ఎమ్మార్పీఎస్ నాయకులు అంకిస రాజు సిపిఐ పార్టీ నాయకులు మహేందర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చిదురాల రాములు బీసీ సంఘం నాయకులు వరికెల కిషన్ రావు విద్యార్థి సంఘ నాయకులు బొచ్చు కళ్యాణ్ నాయకత్వంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘాల విద్యార్థి సంఘా లు ఉద్యోగ సంఘాలు మేధావులు అన్ని వర్గాల ప్రజలు బందులో పాల్గొనడం హర్షనీయమని పరకాల మండలంలో ఉన్నటువంటి అన్ని పార్టీలు బిసి బంద్ ను స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వడంతోనే 100% బీసీల బంద్ విజయవంతం అవడం జరిగింది. దానికి తోడు అన్ని సంఘాలు ఏకమవడం బిసి ఉద్యమానికి మరియు బందుకు మరింత బలాన్ని చేకూర్చింది ముఖ్యంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు కోసం బంద్ ఫర్ జస్టిస్ అనే ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగింది స్వచ్ఛందంగా దుకాణాలు బందు పాటించి మద్దతు ఇవ్వడాన్ని హర్షిస్తూ మరోసారి తెలంగాణ ఉద్యమాన్ని తలపించే విధంగా ఈ ఉద్యమం జరిగిందని భవిష్యత్తులో బీసీల హక్కులను సాధించేందుకు ఇది తోడ్పడుతుందని అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు కలిసికట్టుగా బిసి హక్కుల కోసం పోరాడాలని స్థానిక సంస్థల్లో విద్యా ఉద్యోగ అన్ని రంగాల్లో 42% వాటా అమలయ్యేదాకా పోరాటం ఆగదని మనమెంతో మనకంత రిజర్వేషన్లు సాధించేవరకు ఉద్యమం ఆవద్దని పిలుపునివ్వడం జరిగింది అనంతరం %=జ% డిపో నుండి బస్సులను నడవకుండా నిలిపివేయడం జరిగింది అక్కడి నుండి బైకు ర్యాలీ %=జ% డిపో నుండి ప్రారంభమై బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ సెంటర్ భూపాలపెల్లి రోడ్ హన్మకొండ రోడ్ వెల్లంపల్లి రోడ్ మార్కెట్ రోడ్ ల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించి బందులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ బీఎస్పీ పార్టీ సిపిఐ పార్టీ తెలుగుదేశం పార్టీ ఎమ్మార్పీఎస్ నాయకులు విద్యార్థి సంఘాలు మేధావులు అన్ని కుల సంఘాలు పాల్గొన్నారు.

## బీ.సీ. రిజర్వేషన్ లపై అసలు దోషి బిజెపియే.

**సిపిఎం జిల్లా కమిటీ.**




అక్టోబర్ 18 భూపాలపల్లి ప్రుదయం ప్రతినిధి. బీసీ రిజర్వేషన్లపై అసలు దోషి బీజేపీయే అని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పోలం రాజేందర్ అన్నారు.బంద్ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్రంగా కేంద్ర ద్వంద వైఖరిని నిరసిస్తూ కేంద్ర దిష్టిబొమ్మని దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న మా పార్టీ రాష్ట్ర కమిటీ గవర్నర్కు మెమొరండాన్ని ఇవ్వడానికి వెళితే నిర్బంధాన్ని ప్రయోగించి అడ్డుకొని ఆ ప్రజాస్వామికంగా వ్యవహరించిన తీరుని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, అదేవిధంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కులగణను చేపట్టి బీసీలు 56% గా ఉన్నారని తేల్చిందని అన్నారు. 56% గా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పించడం సముచితమైనదని భావించి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని అన్నారు.కానీ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేస్తున్నదని విమర్శించారు.రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించి న్యాయస్థానాలపై మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.నేడు తలపెట్టిన బందులో పాల్గొనే నైతిక అర్హత బీజేపీకి లేదన్నారు.బీసీ రిజర్వేషన్లను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటు.. బిజెపి, ఏ ఉద్దేశంతో బంద్ లో పాల్గొంటుందో తెలంగాణ సమాజానికి చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీలు వేసిన ఓట్లతో గద్దెనెక్కిన ఎనిమిది మంది ఎంపీలు,ఎమ్మెల్యేలు,ముగ్గురు ఎమ్మెల్సీలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే విధంగా ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ లపై నేడు తలపెట్టిన బంద్ పూర్తిగా బిజెపి కపట వైఖరికి,ధమన నీతికి,ద్వంద విధానాలకు వ్యతిరేకం అనే విషయాన్ని తెలంగాణ సమాజం గుర్తించుకోవాలని అన్నారు.కాబట్టి తక్షణమే బీజేపీ రాజ్యాంగ సవరణ చేసి,9వ షెడ్యూల్ లో చేర్చాలని, 42% నికి చట్ట బద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపినమని మా బాధ్యత తీరిపోయిందని ఉండడం సరైనది కాదని, కేంద్రం బీజేపీ మెడల్ వంచేందుకు అఖిలపక్షాన్ని బీసీ సంఘాలని తీసుకుని ఢిల్లీ కేంద్రంగా యుద్ధం చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆత్కూరి శ్రీకాంత్ వంగాల విజయలక్ష్మి పార్టీ సభ్యులు జోడే కిష్టయ్య,తోట జ్ఞానేశ్వరి, గోమాత, మహిళలు మరియు డివైఎఫ్ఐ నాయకులు బంద్ సుజాత, బుర్ర స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల పై బిజెపి కుట్ర చేస్తుంది

**కొయ్యడ శ్రీనివాస్**
**పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.**



పరకాల అక్టోబర్ 18 (ప్రుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ బందు పిలుపుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మరియు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీల బందుకు సంపూర్ణ మద్దతు తెలిపి కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడలు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీల బందును సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీ తరపున తెలియజేయడం జరిగింది అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో దేశంలోన ఎవ్వరు చేయలేని విధంగా ఎ రాష్ట్రంలో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లుఇవ్వలేని తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు తెలంగాణ అసెంబ్లీలో క్యాబినెట్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించి ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించి బీసీలకు విద్య వైద్య రంగాలలో రాజకీయ వ్యాపార రంగాలలో రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో అమలు చేయాలని నిర్ణయం చేయడం జరిగింది. ఈ 42% బీసీ రిజర్వేషన్ను గవర్నర్ మరియు కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే కనీసం రిజర్వేషన్లపై ఉసే లేకుండా నిర్లక్ష్యం చేస్తుంది బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ఎన్నిసార్లు కేంద్రానికి పోయి బీసీ రిజర్వేషన్ పై పెద్ద ఎత్తున ధర్నా చేసిన కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా కావడం లేదు మరియు బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తుంది బిజెపి బిఆర్ఎస్ నాయకులు కుమ్మక్కై బీసీలకు అన్యాయం చేసే విధంగా చూస్తున్నారు కాబట్టి బీసీలకు 42 శాతం అమలు పై కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తూ బీసీ ల పక్షాన నిలబడి వారి తరఫున పోరాటానికి సిద్ధంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఉన్నామని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు ఎక్స్ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి సేవదల్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ ఎక్స్ ఎంపీపీ పావుకొశెట్టి వెంకటేశ్వర్లు మెరుగు శ్రీశైలం గౌడ్ మడికొండ సంపత్ కుమార్ బండి సదానందం గౌడ్ పసుల రమేష్ ఒంటేరు శ్రావణ్ కుమార్ పోరండ్ల వేణు మంద నాగరాజు ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ మడికొండ శీను పాడి ప్రతాప్ రెడ్డి పాలకుర్తి శ్రీనివాస్ అముదలపెల్లి మల్లేశం గౌడ్ ఇనగల రమేష్ గూడలి సదన్ కుమార్ లడే శ్రీకాంత్ దావు పరమేష్ లక్కం వసంత గడ్డం శివ బోచ్చు ఆనంతు శ్రీనివాస్ సురేష్ ప్రకాష్ కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## సీఎండీ వరుణ్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి చర్యలు**
**రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా ప్రధాన లక్ష్యం**



హనుమకొండ, అక్టోబర్ 18(ప్రుదయం జిల్లా ప్రతినిధి): హన్మకొండలోని ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో సీఎండీ వరుణ్ రెడ్డిని శనివారం ఆయన కలిసి వివిధ వినతి పత్రాలు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో తరచుగా విద్యుత్ ఒత్తిడి తగ్గిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి కొత్త ఆపరేషన్ విభాగాలు, సబ్‌స్టేషన్ల మంజూరు అత్యవసరమని కోరారు. జనగాం జిల్లాలోని జాఫర్‌గఢ్, లింగాల ఘన్‌పూర్, చిల్పూర్ మండలాల్లో ఒక్క ఆపరేషన్ విభాగం మాత్రమే ఉండడం వల్ల సేవలు సమయానికి అందడం లేదని ఎమ్మెల్యే తెలిపారు. అందుకే కొత్త విభాగాల మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు.

జాఫర్‌గఢ్ మండలంలో 7 సబ్‌స్టేషన్లు ఉన్నప్పటికీ, లోడ్లు వేగంగా పెరుగుతున్నందున కొత్త 132/33%ఖఎ% సబ్‌స్టేషన్ అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయం, పారిశ్రామిక మరియు గృహ లోడ్లు రోజురోజుకూ పెరుగుతున్నాయన్నారు. కొత్త సబ్‌స్టేషన్ ఏర్పడితే విద్యుత్ సరఫరా నాణ్యత పెరుగుతుంది, లో వోల్టేజ్ సమస్యలు తీరుతాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, రైతులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తే లో వోల్టేజ్ సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయి అన్నారు.

ఎమ్మెల్యే విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన ఎన్పీడిసిఎల్ సీఎండి వరుణ్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించి, నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గారికి హామీ ఇచ్చారు.

## 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలనీ స్వతంత్రంగా పాల్గొన్నా సిపిఎం పార్టీ .



కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనంను బగ్నం చేసిన పోలీసులు.
సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోలం రాజేందర్.

అక్టోబర్ 18 భూపాలపల్లి ప్రుదయం ప్రతినిధి.బీసీ రిజర్వేషన్లు 42% అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర బిజెపిదే అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారుఈరోజు మహా ముత్తారం మండల కేంద్రంలోని యమనుపల్లి సెంటర్ లో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకొని దిష్టి బొమ్మ నూ పోలీస్ స్టేషనకు తరలించడం జరిగింది మేము బీసీ సంఘాల జాకు రాష్ట్ర బంద్లో లో స్వాతంత్రంగా పాల్గొంటే పోలిలుసు అడ్డుకోవడం విడ్డురంగా వుంది అన్నారు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 42% రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించినప్పుడు కేంద్రంలో బిల్లు పాస్ చేసి రాష్ట్రపతి ఆమోదం ముద్ర వేయాల్సింది కేంద్రభాధ్యతే అని వారన్నారూ, ఒకవైపున కేంద్రంలో అడ్డుకుంటూ రాష్ట్రంలో మద్దతునీయడం ఈ ద్వంద వైఖరికి నిదర్శనమని అట్లాంటి సామాజిక న్యాయానికి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉన్నటువంటి బిజెపిని ఒంటరి చేయాలి ఆ పార్టీకి వ్యతిరేకంగా ఈ రాష్ట్ర బందు జరగడం వల్లనే దానికి సరైన అర్థం ఉంటుందని సూచించారు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్రం దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది అని వరన్నారు కారఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ పార్టీ సభ్యులు ఆతుకూరి శ్రీధర్ మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తితో జిల్లా కలెక్టర్, ఎస్పీ భేటీ



జయశంకర్ భూపాలపల్లి (ప్రుదయం ప్రతినిధి ):అక్టోబర్ 18జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్పర్సన్ సి.హెచ్.రమేష్ బాబు తో జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, ఎస్.పి. కిరణ్ ఖరే శనివారం భేటీ అయ్యారు. అండర్ ట్రయల్ ప్రిసెనెర్లు మరియు ఇతర అంశాలపై సమీక్షించారు.న్యాయ, పరిపాలన రక్షణ పరమైన అంశాలపై కలెక్టర్, ఎస్పీ. లకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, సి.ఐ. నరేష్ కుమార్, స్పెషల్ పి. పి. ఎన్.విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా! ఫౌండేషన్' చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి అక్టోబర్ 18 (ప్రుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోనిరుపేద కుటుంబనికి చెందిన ఎండీ గౌస్ పాషా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో '50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్' సహాయం చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, చందు రామ్,పార్టీ నాయకులు ఎండీ అక్బర్, చందు మల్లేష్, గుడ్ల గురునాథం, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, కుంట రాంబాబు, మామిడ్ల అశోక్, మచ్చ సోమయ్య, ఉబ్బని మధు, గారే విష్ణు,గుండె రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సహకారంతోనే ఇసుక రవాణాలో అక్రమాల.?



**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 18(ప్రుదయం ప్రతినిధి):సంబంధిత శాఖ అధికారుల సహకారంతోనే అక్రమ ఇసుక రవాణా జరుగుతుందా అని మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు శనివారం ఆయన మాట్లాడుతూ మహాదేవపూర్ శివారులోని ఓ ఇసుక క్వారీలో విచ్చలవిడిగా అక్రమాలకు తెర లేపుతున్నారని శుక్రవారం రాత్రి ఓ క్వారీ లో ఓ లారీ నెంబర్కు బదులు మరో నెంబర్ గల లారీ ఇసుక క్వారీలో లోడింగ్ కోసం రాగా రాత్రికి రాత్రే భరాసారాలాడి ఆ లారీని వదిలేసారని ఆరోపించారు సంబంధిత శాఖ అధికారి సహకారంతోనే కిందిస్థాయి సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు ఈ విషయం స్థానిక ప్రజలలో జోరుగా చర్చలు సాగుతున్నాయని తెలిపారు సంబంధిత శాఖ ఉన్నత స్థాయి అధికారులు ఈ ప్రాంతంలోని క్వారీలపై పై దృష్టి సారించి విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అక్రమాలకు తావు లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ విషయంపై టీజీఎండిసి పిఓ ను వివరణ కోరడానికి ప్రుదయం ప్రతినిధి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.?

# మధిరలో అఖిలపక్షపార్టీల ఆధ్వర్యంలో బీసీ బంద్ సంపూర్ణం



మధిర,అక్టోబర్ 18(వుదయం ప్రతినిధి): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఇటీవల జీవో విడుదల చేయడం జరిగింది ఆ జీవోను హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తెలంగాణ బీసీ బంద్ కు పిలుపునిచ్చిన తరుణంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో మధిర మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని బీసీ బందును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఓబీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడానికి కట్టుబడి ఉందన్నారు. 100 సంవత్సరాల పైబడి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆర్థిక,సామాజిక, విద్య,రాజకీయ సర్వే నిర్వహించాం. సర్వే వివరాలు తో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్ కు పంపాము. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2018 సంవత్సరంలో స్థానిక ఎన్నికల సమయంలో స్థానిక సంస్థలలో 50 శాతం పెంచకుండా క్యాబ్ విధిస్తూ చట్టం తీసుకువచ్చింది.ఆ చట్టాన్ని తొలగిస్తూ ఆర్డినెన్స్ ఇచ్చాం. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు,విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు సంబంధించి రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్ కు పంపినాము. అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్ కు పంపిన ఇలా అన్ని దశల్లో అవసరమైన చర్యలు చేపడితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొన్ని నెలలుగా బీసీ చట్టం అమల్లోకి రాకుండా అడ్డుకుంటుంది అని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రమేనని బిజెపి నైజం రాష్ట్ర ప్రజలకే కాదు దేశం మొత్తానికి తెలిసింది అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల టౌన్ బీసీ సెల్ నాయకులు చిలువేరు బుచ్చి రామయ్య, బిట్రఉద్దండయ్య, ఏ.ఎం.సి డైరెక్టర్ అద్దంకి రవికుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామారావు,ఆవుల కిరణ్ కుమార్,తలుపుల వెంకటేశ్వర్లు,బుల్లెద్దు రాజేంద్ర, పత్తేపురపు సంగయ్య,మాగం ప్రసాద్, కోటా దేవిడ్,ఆలకృష్ణ, గొర్రెముచ్చు విజయరావ్, ఐఎన్టియుసి జిల్లా నాయకులు వేల్పుల అనంత రాములు, మైనార్టీ నాయకులు జహంగీర్, నూర్ మొహమ్మద్, మహమ్మద్ రహీం,షేక్ బాజీ గౌసుద్దీన్, ఫయాజు, కరిముల్లా జాకీర్ హుస్సేన్ స్థానిక సురేష్,దూదేకుల జానీ తదితరులు పాల్గొని బందును విజయవంతం చేశారు.

# కార్తీక మాసంలో సత్తుపల్లి నుండి ప్రత్యేక డీలక్స్ బస్సులు



సత్తుపల్లి అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి ): కార్తీక మాసం సందర్భంగా సత్తుపల్లి డిపో నుండి ప్రముఖ పుణ్యక్షేత్రాలైన అన్నవరం మరియు పంచారామాలకు ప్రత్యేక డీలక్స్ బస్సులు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత తెలిపారు. శనివారం డిపో మేనేజర్ కార్యాలయంలో సత్తుపల్లి ఎంవిఐ శ్రీనివాస్ తో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు సత్తుపల్లి నుండి అన్నవరం , పంచారామాలకు డీలక్స్ బస్సు బయలుదేరి కార్తీక సోమవారం పుణ్యక్షేత్రాలకు చేరుకుంటుందని అన్నారు. అన్నవరం పెద్దలకు చార్జి 570 రూపాయలు, పిల్లలకు చార్జి 330 నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. (ఒకవైపు మాత్రమే). పంచారామాలకు పెద్దలకు చార్జి 1500 రూపాయలు ,పిల్లలకు చార్జి 770 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆమె వివరించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 4న కూడా డీలక్స్ బస్సులు నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. 30 మంది భక్తులు ఎవరైనా ఉన్నట్లయితే వారికి ప్రత్యేకంగా బస్సు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె వివరించారు. ప్రయాణికులే దైవంగా భావించి ప్రయాణికుల సౌకర్యార్థం సత్తుపల్లి డిపో నుండి అన్నవరం, పంచారామాలు అయిన పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక డీలక్స్ బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు.సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులు ఈ సదా అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ రాములు, ఆనంద్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ప్రశాంతంగా బీసీల బంద్

–బీసీల బంద్ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాలు
–బీసీ బంద్ నేపథ్యంలో మూతపడిన వర్తక వాణిజ్య వ్యాపార సముదాయాలు



మధిర,అక్టోబర్ 18(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో అఖిలపక్ష పార్టీలు బీసీ బందుకు మద్దతు తెలిపి బంధు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈరోజు ఉదయం నుండి మధిర ఆర్టీసీ బస్టాండ్ నుండి బస్సులు నిలిపివేశారు ఆర్టీసీ డిపో ముందు అఖిలపక్ష పార్టీలు ధర్నా నిర్వహించారు. మధిర ప్రధాన వీధులలో వర్తక వాణిజ్య వ్యాపారాలను మూసివేశారు వ్యాపారస్తులు కూడా బీసీ బందుకు సహకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, టిడిపి,సిపిఎం, సిపిఐ, బిజెపి పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్ మాల మహానాడు ఇతర కుల సంఘాలు మద్దతు తెలిపి బందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లును పెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా, బెజవాడ రవిబాబు సిపిఐ, శీలం నాగేశ్వరరావు, రామ నర్సయ్య సిపిఎం, టిడిపి నాయకులు నాగలవంచ శ్రీను, జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు యార్లగడ్డ నరసింహారావు యర్రగుంట రమేష్ మున్నూరు కాపు నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ, టౌన్ సెక్రెటరీ దేవిశెట్టి కృష్ణ లంకిమళ్ళ నాగేశ్వరరావు ఆవుల కిరణ్, తలుపుల వెంకటేశ్వర్లు, దూదేకుల జానీ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాలిక సురేష్, కర్ణాటిరామారావు, బీసీ సెల్ చిలువేరు బుచ్చయ్య, బిట్రా వుద్దండయ్య మైనార్టీ సెల్ షేక్ జహంగీర్, దండిశెట్టి సంపత్ జానీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేకల రాజా, వేల్పుల పవన్ కళ్యాణ్, పార్శపు ఎనుక, కాంగ్రెస్ నాయకులు సంగయ్య మోదుగు బాబు, ఆవుల కృష్ణ, చెన్నం స్వామి బాణావతి రమణ నాయక్ వేల్పుల అనంతరామయ్య ఐఎన్టీసీయు అధ్యక్షుడు నూరుద్దీన్ కృష్ణ నాసిం నాగులవంచ శ్రీనివాసరావు టిడిపి, విశ్వబ్రాహ్మణ సంఘ రాష్ట్ర కార్యదర్శి బాణాల శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# రోగుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలి

♦ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
♦ ఖమ్మం వైద్య కళాశాలలో నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం ,అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): వైద్య వృత్తి పవిత్రమైనదని, రోగుల పట్ల సేవా భావాన్ని వైద్యులు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య కళాశాలలో సీటు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. 3 సంవత్సరాల క్రితం వైద్య కళాశాలను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు వైద్యుల పట్ల అపార నమ్మకంతో తమ రోగాలకు చికిత్స చేయించుకునేందుకు వస్తారని, ప్రతి ఒక్కరూ వైద్యులను దైవ స్వరూపంగా చూస్తారని కలెక్టర్ తెలిపారు. ఇటీవల కాలంలో తమ కుటుంబంలోని ఒక సభ్యులకు కీలకమైన సర్జరీ నిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా జరిగిందని, వైద్యులు లేకుండా మనకు ప్రియమైన వారి ప్రాణాలు కాపాడటం కష్టం అవుతుందని అన్నారు. కోయంబత్తూర్ కు చెందిన అరవింద్ అనే ఆప్తమాలజిస్ట్ తన కెరీయర్ లో వేల మందికి చికిత్స అందించి కంటి చూపు కాపాడారని, అదే విధంగా ఇక్కడ ఉన్న వైద్యులు కూడా సేవా భావంతో ఉండాలని అన్నారు. వైద్య కోర్సులో ప్రాక్టికల్ పరిజ్ఞానం కోసం క్షేత్రస్థాయిలో పి.హెచ్.సి. లలో పని చేస్తున్నప్పుడు మన దగ్గరికి రోగులు వస్తున్నారని దృక్పథంతో పని చేయాలని అన్నారు. విద్యార్థులు రీసెర్చ్ పై దృష్టి సారించాలని, ఫీల్డ్ విజిట్ లో మనకు స్థానికంగా అధికంగా కనిపించే వ్యాధులు, అతుల్ ఘవాండే అనే రచయిత రాసిన చెక్ లిస్ట్ మేనిఫెస్టో అనే పుస్తకం విద్యార్థులు చదవాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్న ఒత్తిడిని తట్టుకుంటూ మన విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు చెక్ లిస్ట్ ఎలా తయారు చేసుకోవాలి వంటి అంశాలు క్షుణ్ణంగా ఆ పుస్తకంలో పొందుపర్చారని అన్నారు. ప్రజలకు మన పట్ల ఉన్న నమ్మకాన్ని ఎప్పుడూ నిలబెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైద్యులు నైతిక విలువలను తప్పనిసరిగా పాటించాలని, రోగులు మనతో చెప్పే అంశాలను అనవసరంగా ఇతరులకు తెలియజేయరాదని అన్నారు. మనం చేస్తున్న వృత్తి పట్ల మనకు సంపూర్ణ పట్టు సాధిస్తే మనకు వృత్తి పట్ల అభిరుచి పెరుగుతుందని అన్నారు. వైద్యులు ఎప్పటి కప్పుడు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. 5 సంవత్సరాల ఎంబిబిఎస్ కోర్సు సమయంలో చదువు పట్ల శ్రద్ధ పెట్టాలని, తల్లిదండ్రుల ఆశలను పిల్లలు నెరవేర్చాలని, ప్రతి ఒక్కరూ మంచి వైద్యులుగా ఎదిగి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. శంకర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, డా. రాజేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ లు డా. సరిత, డా. సృజన, డా. వేణు, డా. కిరణ్ కుమార్, డా. రాంప్రసాద్, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం

♦ పెద్దపల్లి జిల్లా కోర్టు యందు నిర్వహణ



పెద్దపల్లి,అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా కోర్టు యందు ఈ రోజు సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసుసిటేషన్) పై అవగాహన కార్యక్రమం శ్రీమతి సునీత కుంచాల, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, పెద్దపల్లి సహకారంతో జిల్లా కోర్టు సిబ్బందికి, అడ్వకేట్ ల కొరకు నిర్వహించడం జరిగింది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా డా. మౌనిక, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం పాల్గొని సిపిఆర్ చేసే విధానంపై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ ఇచ్చారు. అనంతరం పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డా. వాణిశ్రీ మాట్లాడుతూ, "జీవన శైలి లో మార్పులు తెచ్చుకోవాలి. నిత్యం వ్యాయామం చేయాలి, తక్కువ క్రొవ్వు ఉన్న ఆహారం తీసుకోవాలి, ఉప్పు వాడకాన్ని తగ్గించాలి, అధిక బరువు నియంత్రణలో పెట్టు కోవాలి అని సూచించారు. " ఎవరికైనా గుండె ఆకస్మికంగా ఆగితే వెంటనే శ్వాస ఉన్నదో లేదో పరిశీలించాలి, నాడి పనిచేయడం లేదు అని గమనించిన వెంటనే 108 కు సమాచారం ఇచ్చి, సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కల్పించవచ్చు. ఈ పరిజ్ఞానం అందరూ నేర్చుకోవడం ద్వారా గుండె ఆగిన వారి గుండెను పునర్ పని చేసేలా చేసే ఒక ప్రక్రియ అని అన్నారు. జిల్లా జడ్జి శ్రీమతి కె.సునీత, గారు మాట్లాడుతూ కోర్టు సిబ్బంది, అడ్వకేట్ లు ఈ ప్రక్రియ యందు అవగాహన పెంపొందించు కోవాలి అని అన్నారు. ఈ కాలంలో జీవన శైలి మార్పుల వల్ల గుండె స్ట్రోక్ చాలా మందికి వస్తుంది. ఎవరికైనా గుండె ఆగిన సందర్భం లో సరియైన సమయంలో స్పందించి సి పి ఆర్ చేసి ప్రాణాలను రక్షించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ, సెక్రటరీ శ్రీమతి కె.స్వప్న రాణి , ప్రోగ్రామ్ అధికారి డా. ఆర్. రాజమౌళి, డా. బి. కిరణ్ కుమార్, డా. మమత, న్యాయవాదులు మరియు జిల్లా న్యాయ స్థాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ ఘన మద్దతు





సత్తుపల్లి అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): సత్తుపల్లిలో తెలంగాణ బీసీ సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన బీసీ బంద్ కు బీఆర్ఎస్ పార్టీ ఘన మద్దతు తెలిపింది. సత్తుపల్లి పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బీసీ హక్కుల కోసం బంద్ కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కూసంపూడి మహేష్ మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ న్యాయసమ్మతమని పేర్కొన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం తెలంగాణ అభ్యున్నతికి ముఖ్యమైన అడుగు అవుతుందని తెలిపారు. బీసీ వర్గాలు నిలదొక్కుకోవాలంటే రిజర్వేషన్లు తప్పనిసరి అంటూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ డిమాండ్ పై స్పందించాలని కోరారు. బీసీ వర్గాల సమగ్రమైన అభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. బీసీ సమాజం హక్కుల సాధనలో బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించాలి

♦ బీసీ సంఘాల జేఏసీ



హుజురాబాద్ ఇల్లందకుంట ,అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): బీసీల రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఇల్లందకుంట మండల కేంద్రంలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శాంతియుత బంద్ జరిగింది. ఈ బంద్‌లో బీసీ సంఘాలతో పాటు కాంగ్రెస్, సీపీఐ, యం.ఆర్.పి.ఎస్. ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్, ఇంగ్లే రామారావు, అన్నం ప్రవీణ్, గుండ్ల గణపతి, తిరుమల మాట్లాడుతూ జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, కుల గణన పూర్తి చేసి, రాష్ట్ర శాసన సభలో ఆమోదం పొందిన బిల్లును గవర్నర్ కేంద్రానికి పంపి 3 నెలలు గడుస్తున్నా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. రిజర్వేషన్లు బీసీల న్యాయమైన హక్కని, ఇది ఎవరికీ వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు లేకపోవడం వలన బీసీలు వెనుకబాటుకు గురవుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి, పార్లమెంటులో చట్టం చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరి శ్రీనివాస్, మాదారపు రత్నాకర్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఇసుక దొరక్క ఇబ్బందులు

–పట్టించుకునే నాథుడే లేడా?



గద్వాల,అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఉచిత ఇసుక పంపిణీ చేస్తుండగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రెండు నియోజకవర్గాలలో మాత్రం అధికార పార్టీకి చెందిన నాయకుల రాజకీయానికి లబ్ధిదారులకు ఇసుక పంపిణీ జరగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తుంగభద్ర నదిలో తుమ్మిళ్ళ దగ్గర ఇసుక రీచ్ ను దక్కించుకున్న ఏపీ కాంట్రాక్టర్ తన దారికి రాకుండా ఎటువంటి అంతరాయం లేకుండా పథక ప్రారంభంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా చేస్తూ వచ్చాడు.

అయితే తనను కలవకుండా, వాటా ఇవ్వకుండా ఇసుక రీచ్ పనులను కొనసాగిస్తుండగా రోడ్లు దెబ్బతింటాయనే కారణంతో ఓ మాజీ ప్రజా ప్రతినిధి స్థానిక అనుచరుల చేత టిప్పర్లను నిలిపి వేయించారని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు 7.25 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక దీంతో ఇసుక రవాణా గత 6 రోజులుగా నిలిచిపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుకను రవాణా చేసే టిప్పర్లు రాజోలి మండలం తుమ్మిళ్ళ రీచ్ దగ్గరే ఉండిపోవాల్సి వచ్చింది. లబ్ధిదారులు ఆన్లైన్ లో ఇసుకకు బుక్ చేసుకుంటున్నారు. కాంట్రాక్ట్ ఒప్పందం మేరకు 7.25 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను వివిధ పథకాలు, అవసరాలకు సరఫరా చేసేందుకు సిద్ధమయ్యాడు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పథకాలకు, ఇతర ఆన్లైన్ బుకింగ్ లకు సరఫరా చేస్తుండగా అధికార పార్టీకి చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధికి మింగుడు పడడం లేదు. కొన్నాళ్లు తమ వారి వాహనాలే వాడాలని కండిషన్ పెట్టగా, అందులో కొన్ని టిప్పర్లకు బిల్లింగ్ లేకుండా అనుమతి ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారనే విమర్శలు ఉన్నాయి. నేడు ఏకంగా తన పర్సంటేజ్ కోసం అనేక వాహనాలను నిలిపివేయించాడని టిప్పర్ల యజమానులు వాపోతున్నారు. ఏకంగా నేటికీ ఆరు రోజులు కావడంతో ఇసుకరా సరఫరా చేయాలని కలెక్టర్కు సైతం లబ్ధిదారులు మొరపెట్టుకున్నారు ప్రభుత్వ లక్ష్యాలకు మైనింగ్ శాఖ తిలోదకాలు ప్రభుత్వ పథకాలకు ఎటువంటి అంతరాయం లేకుండా ఇసుక సరఫరా అయ్యేలా చూడాల్సిన మైనింగ్ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి ఎస్ బాస్ అనే పరిస్థితిలో కాలం వెళ్ల దీస్తున్నారని లబ్ధిదారులు విమర్శిస్తున్నారు. రాజోలి మండలంలోని పలు గ్రామాలలో అనధికారికంగా ప్రైవేట్ వ్యక్తులు ఇసుక డంపులు నిలువ చేసుకొని టిప్పర్ ఇసుకను స్థానికంగా 20 వేలకు, దూర ప్రాంతాలకు 40 వేలకు పైగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. మరికొందరు అనుమతుల పేరుతో ప్రైవేట్ గా అమ్ముకుంటూ అక్రమ దందాతో కొందరు కోట్లకు పడగలెత్తుతున్నారు పట్టించుకునే నాథుడే లేడా? ఈ వ్యవహారమంతా అధికారులకు తమకేమీ పట్టనట్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఆ అధికారి సైతం ఎవరికి అందుబాటులో ఉండడని కేవలం కొందరికి మాత్రమే ఫోన్ లో అందుబాటులో ఉంటారనే విమర్శ ప్రజల్లో బలంగా ఉంది. జిల్లా కేంద్రంలో సైతం మొరం టిప్పర్లు యతేచగా ప్రభుత్వ గుట్టలను వ్యతిరేక తవుతున్న పట్టించుకునే నాథుడే లేడని ప్రజలు విమర్శిస్తున్నారు. సహజ వనరులను అధికార పార్టీ ముసుగులో రాజకీయ నాయకుల కనుసన్నలలో కొందరు అక్రమార్కులు మట్టి ఇసుక రవాణా చేస్తున్న బైండింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేసి అరికట్టాల్సింది పోయి ప్రభుత్వానికి వచ్చే రాయల్టీని సైతం పట్టించుకోకుండా కొందరి రాజకీయ నాయకుల అనుచరులు చేసే దందాను అరికట్టలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి.

# తెలంగాణ బంద్ లో బిజెపి పార్టీ బైక్ ర్యాలీ



మంథని, అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): తెలంగాణ లోని బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో చట్టసభలలో విద్యా, ఉద్యోగ ఉపాధి రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని ప్రధాన డిమాండ్ తో బీసీ సంఘాల ఐక్యవేదిక అఖిలపక్ష పార్టీల ప్రజా సంఘాల ఇచ్చిన తెలంగాణ బంధు పిలుపులో భాగంగా శనివారం బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు బిజెపి మంథని పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌక్ నుండి బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పురవీధుల గుండా వ్యాపార వాణిజ్య సంస్థలు విద్యాసంస్థలు ఆటోలు హోటల్ లు అన్ని దుకాణాల సముదాయాలను బంద్ చేయించారు. అనంతరం పాత పెట్రోల్ బంక్ దగ్గర రాస్తారోకో నిర్వహించి బీసీల రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించ. ఈ కార్యక్రమంలో బిజెపి మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, బీసీ నాయకులు పెండ్యాల రామ్ కుమార్, నాయకులు బూడిద తిరుపతి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, రాపర్తి సంతోష్ , అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ , ఓబిసి మోర్చ మండల అధ్యక్షులు రేపాక శంకర్, సీనియర్ నాయకులు చిలివేరి సతీష్ , బోయిని నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శిలు సామల అశోక్, ఎడ్ల సాగర్, పట్టణ ఉపాధ్యక్షులు ఆకుల అరుణ్, బొల్లంపల్లి లక్ష్మణ్ మండల ఉపాధ్యక్షుడు సుంకరి రాకేష్, పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు, పట్టణ కోశాధికారి వొడ్నాల శ్రీనివాస్, బిజెపి నాయకులు గుడ్ల గురువేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్నది బీజేపీయే

♦ సీపీఎం మండల కార్యదర్శి శీలం అశోక్



హుజురాబాద్/జమ్మికుంట,అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ, బీసీలను మోసం చేస్తోందని సీపీఎం మండల కార్యదర్శి శీలం అశోక్ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి, గవర్నర్‌కు పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించకపోవడం సిగ్గుచేటని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మోత్కులగూడెం చౌరస్తా నుండి ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శీలం అశోక్ మాట్లాడుతూ, కేంద్రం బిల్లును ఆమోదించకుండానే బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందకపోవడం వలన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ బిల్లును వెంటనే తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని ఆయన కేంద్ర బీజేపీ సర్కార్‌ను డిమాండ్ చేశారు. గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్స్‌ను ఆమోదించకుండా కాలయాపన చేయడం వల్లే జీవో నెంబర్ 9 అమలు నిలబడలేదని, దీనికి పూర్తి బాధ్యత బీజేపీ వహించాలని అన్నారు. తెలంగాణలోని బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బిల్లును ఆమోదింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# బిజినెస్





# ఫిజికల్ షేర్ల బదిలీ సులువు!

ఇప్పటికీ చాలా మంది దగ్గర ఫిజికల్ షేర్లు ఉండి ఉండొచ్చు. వీటిని డీమ్యాట్‌లోకి మార్చడానికి మదుపర్లు పడే కష్టాలు ఎక్కువే. ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి సెబీ ప్రతిపాదనలు చేస్తోంది. 2019 ఏప్రిల్ 1 కన్నా ముందు, వీటి బదిలీకి దరఖాస్తు పెట్టుకున్న వాటిలో

అమలు చేయనుంది. ఇందుకు అమలవుతున్న ప్రక్రియలోని అనవసర అంశాలను తొలగించాలని సెబీ నిర్ణయించింది. 'పాత షేర్ల బదిలీకి నిబంధనలను తాత్కాలికంగా సడలించాలని' ప్రతిపాదించింది. ఈ మినహాయింపు నిర్దిష్ట కాలం వరకే ఉంటుంది. కంపెనీ లేదా రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్(ఆర్‌టీఏ) తనిఖీ పూర్తయితే, ఆ షేర్లు నేరుగా మదుపర్లకు చెందిన డీమ్యాట్ ఖాతాలో జమ అవుతాయి. ఈ ప్రతిపాదనతో పాటు ప్రస్తుత ప్రక్రియలో ఉన్న లెటర్ ఆఫ్ కన్ఫర్మేషన్ (ఎల్‌ఓసీ) జారీ చేయ డాన్ని తొలగిస్తోంది. 2019 ఏప్రిల్ 1కి ముందు దరఖాస్తు చేసుకున్న వారికి, ఒకవేళ అవి తిరస్కరణకు గురి అయిన పక్షంలో మరోసారి అవకాశం ఇస్తూ 2021 మార్చి 31 వరకు సెబీ గడువు ఇచ్చింది. వేర్వేరు కారణాల వల్ల మదుపర్లు కొందరు ఆ సమయాన్ని వినియోగించుకోలేకపోయారు. మళ్లీ ఈ ఏడాది జులై 7 నుంచి 2026 జనవరి 6 వరకు బదిలీ పత్రాలను తిరిగి సమర్పించ డానికి అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే.

## జియోకు 3 నెలల్లో రూ. 2.59 లక్షల కోట్ల ఆదాయం

దేశంలోని దిగ్గజ కంపెనీలు వరుసగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 రెండో త్రైమాసికం-క్యూ2 (జులై- సెప్టెంబర్) ఫలితాల్ని ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. ముందుగా ఐటీ దిగ్గజకంపెనీలు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ తర్వాత టెక్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్ ఇలా అన్నీ వరుసగా ఫలితాల్ని ప్రకటించేశాయి. ఇప్పుడు ఇతర కంపెనీల వంతు వచ్చింది. అక్టోబర్ 17న దేశంలో మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా అతిపెద్ద కంపెనీ.. దిగ్గజ పారిశ్రామిక వేత్త ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ రెండో త్రైమాసికం ఫలితాల్ని వెల్లడించింది. ఇక్కడ మరోసారి రిలయన్స్.. మార్కెట్ అంచనాల్ని మించి రాణించడం విశేషం. సమీక్షా త్రైమాసికంలో రిలయన్స్ నికర లాభం రూ. 18,165 కోట్లుగా వచ్చింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో సంస్థ నికర లాభం రూ. 16,563 కోట్లుగా ఉండగా.. ఇది 10 శాతం పెరిగింది. కంపెనీ కార్యకలాపాల ఆదాయం ఇదే సమయంలో రూ. 2.59 లక్షల కోట్లుగా వచ్చింది. కిందటేడాది ఇదే సమయంలో సంస్థ ఆదాయం రూ. 2.35 లక్షల కోట్లుగా ఉండగా.. ఇక్కడ కూడా 10 శాతం వృద్ధి నమోదు చేసింది. ప్రాఫిట్ ఆఫ్టర్ టాక్స్ విషయానికి వస్తే మాత్రం మార్కెట్ అంచనాలు తప్పడం గమనార్హం. ఇది రూ. 18,643 కోట్లుగా వచ్చింది. ఇక టాప్ లైన్.. అంచనాల్ని మించి రూ. 2.51 లక్షల కోట్లుగా నమోదైంది. స్థూల ఆదాయం కూడా వార్షిక ప్రాతిపదికన 10 శాతం పెరిగి రూ. 2.83 లక్షల కోట్లుగా ఉంది. కంపెనీ ఎబిటా విషయానికి వస్తే.. అంటే ఇక్కడ వడ్డీ, పన్ను కలుపుకొని ఆదాయం చూస్తే రూ. 50,367 కోట్లుగానే ఉంది. ఇది వార్షిక ప్రాతిపదికన 15 శాతం ఎగబాకింది. ఎబిటా మార్జిన్ 17.8 శాతంగా ఉంది. ఇది అంతకు ముందు ఇదే సమయంతో పోలిస్తే 80 బేసిస్ పాయింట్ల మేర పెరిగింది. సెగ్మెంట్ల వారీగా చూస్తే.. జియో ప్లాట్‌ఫామ్స్ ఆదాయం 14.9 శాతం పెరిగి.. రూ. 7,379 కోట్లుగా నమోదైంది. జియో ఆర్పు (యూజర్ నుంచి నెలకు సగటు ఆదాయం) రూ. 211.4కు పెరిగింది. అంతకు ముందు ఇదే సమయంలో ఇది రూ. 195.1గా ఉండేది. రిలయన్స్ రిటైల్ విభాగం రిలయన్స్ రిటైల్ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 18శాతం పెరిగింది. ఆయిల్ టు కెమికల్స్ విభాగం ఆదా యం స్వల్పంగా 3.2 శాతం పెరిగింది. ఆయిల్ అండ్ గ్యాస్ సెగ్మెంట్ ఆదాయం 2.6 శాతం తగ్గింది. ఫలితాల నేపథ్యంలో.. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ ధర పుంజుకుంది. శుక్రవారం రోజు 1.49 శాతం పెరిగి రూ. 1419.10 వద్ద సెషన్ ముగించింది.




ఇంట్రాడేలో రూ. 1423.30 వద్ద గరిష్టాన్ని తాకింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 19.17 లక్షల కోట్లుగా ఉంది. స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 1551 కాగా.. కనిష్ట ధర రూ. 1114.85గా ఉంది.

## ఎంఇఐఎల్‌కు కువైట్ కంపెనీ భారీ ఆర్డర్

కువైట్ ఆయిల్ కంపెనీ (కెఒసి) నుంచి భారీ ఆర్డర్‌ను దక్కించుకున్నట్లు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) వెల్లడించింది. కెఒసి నుంచి ఏకంగా 225.5 మిలియన్ అమెరికన్ డాలర్ల (దాదాపు రూ. 1984 కోట్లు) విలువైన ఈ ప్రాజెక్ట్ ఆర్డర్‌తో మరో అంతర్జాతీయ మైలురాయిని అధిగమించామని ఆ సంస్థ శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. కెఒసి బూస్టర్ స్టేషన్ బిఎస్ 171 సమీపంలో ఈ ప్లాంట్ ను 790 రోజుల్లో ఎంఇఐఎల్ నిర్మించి ఆ తరువాత ఐదు సంవత్సరాల పాటు నిర్వహించడానికి ఒప్పందం కుదర్చుకుంది. బిల్డ్ ఓన్ ఆపరేట్ పద్ధతిలో వెస్ట్ కువైట్ ఆయిల్‌ఫీల్డ్స్‌లో కొత్త గ్యాస్ స్వీటెనింగ్, సల్ఫర్ రికవరీ ఫెసిలిటీ (ఎస్‌జిఎస్‌ఎఫ్ ) రూపకల్పన, నిర్మాణ, నిర్వహణ, సంరక్షణ బాధ్యతలను ఎంఇఐఎల్ చేపట్టనుంది. ఎస్‌ఆర్‌యులో నాలుగు శాతం హైడ్రోజన్ సల్ఫైడ్, 10 శాతం వరకు కార్బన్ డైఆక్సైడ్ ఉన్న 120 మిలియన్ స్టాండర్డ్ క్యూబిక్ ఫీట్ల (ఎంఎంఎస్‌సిఎఫ్‌డి) సౌర్ గ్యాస్‌ను శుద్ధి చేసే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎంఇఐఎల్ ఏర్పాటు చేయనుంది. సహజ వాయువులోని తేమను తొలగించి, పర్యావరణానుకూలమైన, శుభ్రమైన, వినియోగానికి సురక్షితమైనదిగా మార్చే గ్యాస్ స్వీటెనింగ్ ప్రక్రియను నిర్మించనుంది. "పశ్చిమ కువైట్‌లోని ఈ వ్యూహాత్మక గ్యాస్ స్వీటెనింగ్ ఫెసిలిటీ నిర్మాణంలో భాగస్వామ్యం అవ్వడం మాకు గర్వకారణం. ఈ ప్రాజెక్ట్ మా సంస్థ పర్యావరణ భద్రత, సాంకేతిక నాణ్యత, ఆపరేషనల్ సామర్థ్యానికి ప్రతిబింబం. ప్రపంచస్థాయి ఇంధన మౌలిక సదుపాయాలను అందించడంలో మా సమర్థతను ఇది మరింత బలోపేతం చేస్తుంది" అని ఎంఇఐఎల్ డైరెక్టర్ పి దొరయ్య పేర్కొన్నారు.

## ఇకపై 36 నెలలు ఆగాల్సిందే.. పీఎఫ్‌లో మారిన ఈ రూల్స్

ఉద్యోగుల కోసం ఈపీఎఫ్‌వో కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పుడు జాబ్ పోయినా, పీఎఫ్ డబ్బులు తీసుకోవడం చాలా ఈజీ అయింది. జాబ్ లేకపోతే పీఎఫ్ డబ్బుల్లో 75శాతం వరకు వెంటనే తీసుకోవచ్చు, మిగిలిన 25శాతం ఒక సంవత్సరం తర్వాత తీసుకోవచ్చు. అయితే పెన్షన్ డబ్బులు తీసుకోవడానికి మాత్రం 36 నెలలు ఆగాల్సి ఉంటుంది. ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ మరో గుడ్ న్యూస్ తెలిపింది. పీఎఫ్ విషయంలో కీలక మార్పులు చేసింది. ఈ రూల్స్ మనీ విత్ డ్రాను మరింత ఈజీగా మార్చను న్నాయి. జాబ్ కోల్పోయిన ఉద్యోగుల కోసం ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుంది. ఒక వ్యక్తికి ఉద్యోగం పోయి, ఖాళీగా ఉంటే, వాళ్ళు తమ పీఎఫ్ డబ్బుల్లో 75శాతం వరకు వెంటనే




తీసేసుకోవచ్చు. ఇంకా ఉద్యోగం దొరకకపోతే మిగిలిన 25శాతం డబ్బును ఒక సంవత్సరం తర్వాత తీసుకోవడానికి అవకాశం ఉంది. ఇక్కడ నిరాశ కలిగించే విషయం ఏంటంటే.. జాబ్ పోయిన తర్వాత మీ పెన్షన్ స్కీమ్ డబ్బులు తీసుకోవాలంటే ఇకపై కేవలం 2 నెలలు కాదు.. ఏకంగా 36 నెలలు ఆగాల్సి ఉంటుంది. భవిష్యత్తులో మీకు లేదా మీ కుటుంబానికి పెన్షన్ ప్రయోజనాలు దక్కేలా చూసేందుకే ఈ మార్పు అని ప్రభుత్వం చెబుతోంది. ఆర్థిక భద్రతను ప్రోత్సహించాలనేదే తమ లక్ష్యమని ప్రభుత్వం చెబుతోంది.

## విదేశీ మారకం నిల్వల్లో పతనం

భారతదేశ విదేశీ మారకం నిల్వల్లో మరోమారు తగ్గుదల చోటు చేసుకుంది. అక్టోబర్ 10తో ముగిసిన వారంలో 2.18 బిలియన్ డాలర్లు తగ్గి 697.78 బిలియన్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తెలిపింది. ఇది ఇంతక్రితం వారం అక్టోబర్ 3న నమోదైన 699.96 బిలియన్లతో పోల్చితే తగ్గుదలను సూచిస్తుందని పేర్కొంది. ఫారెక్స్ నిల్వలలో ప్రధాన భాగం అయినా విదేశీ



కరెన్సీ ఆస్తులు సమీక్షా వారంలో 5.61 బిలియన్ డాలర్లు తగ్గి 572.10 బిలియన్లకు పరిమితమయినట్టు ఆర్బీఐ తెలిపింది. ఈ ఆస్తులలో యూరో, యెన్, పౌండ్ వంటి కరెన్సీలు డాలర్‌తో పోలిస్తే విలువలో హెచ్చు తగ్గులు చెందడం ఈ తగ్గుదలకు కారణం. ఇటీవల డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోవడంతో ఈ విలువ తగ్గింది. అదే సమయంలో బంగారం నిల్వలు 3.60 బిలియన్లు పెరిగి 102.37 బిలియన్లకు చేరాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డిఆర్) 18.68 బిలియన్ డాలర్లకు తగ్గాయని వెల్లడించింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లో భారతదేశ నిల్వలు 36 మిలియన్ డాలర్లు తగ్గి 4.63 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి.

# ఆట

## ట్రావిస్ హెడ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

భారత్ - ఆస్ట్రేలియా మధ్య సమరానికి మరికొద్ది గంటలే మిగిలున్నాయి. అక్టోబర్ 19 నుంచి ఆసీస్ వేదికగా మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు నుంచి రోహిత్ - కోహ్లి భవిష్యత్ ఏంటి అనేది అభిమానుల్లో పెద్ద చర్చే జరుగుతోంది. ఈ ఇద్దరూ 2027 వన్డే వరల్డ్ కప్ ఆడతారా? లేదా? అన్నది ప్రశ్నార్థకంగానే ఉంది. ఈ ఊహాగానాల నడుమ ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. మొదటి వన్డేకు రెండు రోజుల ముందు, పెర్త్ ఆప్టస్ స్టేడియంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ట్రావిస్ హెడ్, భారత ఆల్ రౌండర్ అక్షర్ పటేల్‌తో కలిసి మాట్లాడాడు. రోహిత్ - విరాట్‌ల గురించి ప్రశ్న రాగానే హెడ్ ప్రశంసల వర్షం కురిపించాడు. 'వీరిద్దరూ అద్భుతమైన ఆటగాళ్లు. భారత్ కోసం ఎన్నో విజయాలను అందించారు. విరాట్ కోహ్లి నిస్సందేహంగా ప్రపంచంలోనే ఉత్తమ వైట్ బాల్ ప్లేయర్. రోహిత్ కూడా అంతే. ఓపెనర్‌గా ఆయన చేసిన కృషి గొప్పది' అని హెడ్ అన్నాడు. తర్వాత కొంచెం నవ్వుతూ అక్షర్ వైపు తిరిగి చూస్తూ 'నాకు అనిపిస్తోంది వీరిద్దరూ 2027 వరల్డ్‌కప్ వరకు ఆడతారని. వీరిద్దరూ ఇంకా ఆ టోర్నీ కోసం సిద్ధమవుతున్నారు. ఈ ఇద్దరు ఇంకా ఆడుతుండటం ఆటకే మేలని నేను భావిస్తున్నాను' అని చెప్పడంతో అక్షర్ పటేల్ చిరునవ్వు చిందించాడు. తన వంతుగా అక్షర్ పటేల్ స్పందిస్తూ 'వీరిద్దరూ వరల్డ్ క్లాస్ ప్లేయర్లు. వాళ్లకు ఏం చేయాలో బాగా తెలుసు. వాళ్లు సిద్ధంగా ఉన్నారు. ప్రొఫెషనల్‌గా వ్యవహరించడం వాళ్ల ప్రత్యేకత. ఫిట్‌నెస్ టెస్టులు కూడా పూర్తి చేశారు. మొదటి వన్డేకు అందరూ రెడీ. గిల్ నాయకత్వంలో ఉన్నప్పటికీ, రోహిత్ - కోహ్లి



ఉండటం జట్టుకు ధైర్యం ఇస్తుంది' అని పేర్కొన్నాడు. భారత జట్టు గురువారం ఉదయం ఆస్ట్రేలియా చేరుకుంది. రోహిత్, కోహ్లి ఇద్దరూ ఇప్పటికే రెండు సాధన సెషన్లలో పాల్గొన్నారు. ప్రాక్టీస్ సెషన్‌లలో ఈ ఇద్దరు గౌతమ్ గంభీర్‌తో చర్చల్లో పాల్గొన్నట్లు సమాచారం. కెప్టెన్సీ కోల్పోయిన తర్వాత రోహిత్ తన ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టగా, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చిన తర్వాత కోహ్లి కూడా తన కమ్ బ్యాక్ గట్టిగా ఇవ్వాలని కసిగా ఉన్నాడు.

## మొహ్సిన్ నఖ్వీకి మద్దతు పలికిన మహమ్మద్ యూసుఫ్



పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మహమ్మద్ యూసుఫ్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచాడు. ఆసియా కప్ 2025 ట్రోఫీ వివాదంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీకి మద్దతు పలికాడు. భారత జట్టు ప్రవర్తనను తప్పుబడుతూ, వారికి ట్రోఫీ ఇవ్వకపోవడమే సరైన చర్య అని వ్యాఖ్యానించాడు. ఆసియా కప్ ఫైనల్ గెలిచిన తర్వాత బహుమతి ప్రదానోత్సవం సందర్భంగా టీమిండియా, ఏసీసీ అధ్యక్షుడు కూడా అయిన మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించేందుకు నిరాకరించింది. దీంతో నఖ్వీ ట్రోఫీని భారత జట్టుకు అందజేయకుండా తనతో పాటే తీసుకెళ్లారు. ఈ ఘటనపై పాకిస్థాన్‌కు చెందిన 'సమా టీవీ' ఛానెల్‌తో యూసుఫ్ మాట్లాడాడు. "ఛైర్మన్ (మొహ్సిన్ నఖ్వీ) చేసింది పూర్తిగా సరైనదే. ఆయన సరైన నిర్ణయమే తీసుకున్నారు" అని యూసుఫ్ అన్నాడు. "ఏసీసీ, ఐసీసీ నిబంధనల ప్రకారం, ఆయన అక్కడ ఏసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్నారు. ఆయన చేతుల మీదుగానే ట్రోఫీని తీసుకోవాలి. ఆ సమయంలో మీరు తీసుకోలేదు. మరిప్పుడెందుకు ఆ తొందర? ట్రోఫీ గుర్తుకువచ్చినప్పుడు ఆయన ఆఫీసుకు వెళ్లి తెచ్చుకోవాల్సింది" అని పేర్కొన్నాడు. అంతటితో ఆగకుండా భారత జట్టుపై యూసుఫ్ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. "మైదానంలో మీరు మీ సినిమాలు తీసుకుంటూ బిజీగా ఉన్నారు. నేను ఆ రోజే చెప్పాను. వాళ్లు సినిమా ప్రపంచం నుంచి బయటకు రావడం లేదు. ఇది క్రీడ, ఇది క్రికెట్. ఇక్కడ సినిమాలు నడవవు. సినిమాల్లో రీటేక్‌లు ఉంటాయి కానీ, క్రీడల్లో అలా కాదు.

## తోటి ప్లేయర్ల మృతిపై స్పందించిన రషీద్ ఖాన్, రహ్మతుల్లా

శుక్రవారం అర్ధరాత్రి పాకిస్తాన్ వైమానికదళం చేసిన దాడిలో ముగ్గురు ఆఫ్ఘాన్ క్రికెటర్లు సహా 8 మంది ప్రాణాలు కోల్పోయారు. కాగా ఈ ఎయిర్ స్ట్రైక్ లో మృతి చెందినది ఆఫ్ఘాన్ ప్లేయర్లే అని ఆ దేశ క్రికెట్ బోర్డు అధికారికంగా ధృవీకరించింది. దీంతో పాకిస్తాన్ తీరుపై ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వస్తుంది. ఇదిలా ఉంటే తోటి ప్లేయర్ల మృతిపై ఆ దేశ స్టార్ ప్లేయర్ రషీద్ ఖాన్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆయన తన ట్వీట్‌లో "పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్‌పై జరిపిన వైమానిక దాడుల్లో పౌరులు మరణించడం నాకు చాలా బాధ కలిగించింది. ప్రపంచ వేదికలపై తమ దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కలలు కన్న మహిళలు, పిల్లలు, ఆశావహ యువ క్రికెటర్ల ప్రాణాలను బలిగొన్న విషాదం ఇది. పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం పూర్తిగా అనైతికం, అనాగరికం. ఈ అన్యాయమైన, చట్టవిరుద్ధమైన చర్యలు మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘనను సూచిస్తాయి. ఈ పరిణామాల మధ్య పాకిస్తాన్‌తో జరగబోయే మ్యాచ్‌ల నుండి వైదొలగాలనే నిర్ణయాన్ని నేను స్వాగతిస్తున్నాను. ఈ క్లిష్ట



సమయంలో నేను నా దేశ ప్రజలతో నిలబడతాను, నాకు నా జాతీయ గౌరవం అన్నింటికంటే ముందుండాలి" అని రాసుకొచ్చాడు. అలాగే మరో ప్లేయర్ రహ్మతుల్లా ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. ఆయన తన ట్వీట్‌లో "ఈ అణచివేతల ద్వారా అమాయక పౌరులను, మన దేశీయ క్రికెట్ ఆటగాళ్లను ఊచకోత కోయడం దారుణమైన, క్షమించరాని నేరం. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అమరవీరులకు స్వర్గంలో అత్యున్నత స్థానాన్ని ప్రసాదిస్తారు. నేరస్థులను అవమానించి, వారిని తన కోపానికి గురిచేస్తారు. పాకిస్తాన్ మా ఆటగాళ్లను, పౌరులను చంపడం గౌరవం కాదు. ఇది అత్యంత అవమానకరం. ఈ రోజు పాక్ దుష్చర్యను ఆఫ్ఘనిస్తాన్ అంతటా ఆగ్రహాన్ని రేకెత్తించింది. చాలామంది దీనిని పౌరులపైనే కాకుండా దేశ క్రీడా స్ఫూర్తిపై కూడా దాడిగా అభివర్ణించారు.

## ఆటగాడిగా కామెంటేటర్‌గా కన్నా ఎక్కువ ఒత్తిడి ఉంటుంది

భారత క్రికెట్ జట్టు చీఫ్ సెలెక్టర్ పదవి తన కెరీర్‌లోనే అత్యంత కఠినమైన సవాలు అని మాజీ పేసర్ అజిత్ అగార్కర్ అన్నాడు. ఆటగాడిగా, కామెంటేటర్‌గా పనిచేసినప్పటికన్నా సెలెక్టర్‌గా తీవ్రమైన ఒత్తిడి ఉంటుందని అభిప్రాయపడ్డాడు. ఎన్‌డీటీవీ వరల్డ్ సమ్మిట్ 2025లో అగార్కర్ ఈ కీలక వ్యాఖ్యలు చేశాడు. తన క్రికెట్ ప్రయాణంలోని మూడు దశలను పోలుస్తూ అగార్కర్ మాట్లాడాడు. "ఈ మూడింటిలో కామెంటేటర్ పనే చాలా తేలిక. సరైన సమయంలో సరైన పదాలు మాట్లాడితే చాలు, పని పూర్తవుతుంది. ఇక ఆటగాడిగా దొరికే సంతృప్తి మరెక్కడా ఉండదు. మైదానంలో ఉన్నప్పుడు మన ప్రదర్శన మన చేతుల్లోనే ఉంటుంది. గెలుపోటములను మన ఆటతీరే నిర్దేశిస్తుంది" అని వివరించాడు. అయితే, సెలెక్టర్ బాధ్యత వీటన్నిటికీ పూర్తి భిన్నంగా ఉంటుందని పేర్కొన్నాడు. "సెలెక్టర్‌గా ఒకసారి 15 మంది సభ్యులతో జట్టును ఎంపిక చేశాక, మాచేతుల్లో ఏమీ ఉండదు. మేం తీసుకునే ఒక్కో నిర్ణయం ఆట గాళ్ల కెరీర్‌ను తీవ్రంగా ప్రభా వితం




చేస్తుంది. అందుకే ఇది చాలా పెద్ద బాధ్యత. మేం అందరినీ సంతోషపెట్టలేం. కానీ మాకు అందుబాటులో ఉన్న సమాచారంతో అత్యుత్తమ జట్టును ఎంపిక చేసేందుకు ప్రయత్నిస్తాం" అని వివరించాడు. భారత్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఎక్కువ సంఖ్యలో ఉండటం కూడా సెలక్షన్ ప్రక్రియను మరింత సవాలుగా మారుస్తోందని అగార్కర్ తెలిపాడు. దేశంలో క్రికెట్‌కు ఉన్న ఆదరణ వల్ల నిర్ణయాలపై విమర్శలు రావడం సహజమేనని అంగీకరించాడు.

## ఆల్‌టైమ్ రికార్డుకు ఒక్క అడుగు దూరంలో కోహ్లీ!

స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ సుమారు ఏడు నెలల సుదీర్ఘ విరామం తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ నెల 19న ఆస్ట్రేలియాతో జరగబోయే తొలి వన్డే మ్యాచ్‌తో కింగ్ కోహ్లీ తిరిగి భారత జెర్సీలో కనిపించనున్నాడు. అభిమానులందరూ అతడి ఆటను చూడటానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్న వేళ, ఈ సిరీస్ విరాట్‌కు ఒక అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. క్రికెట్ చరిత్రలోనే 148 ఏళ్లలో ఏ ఆటగాడు అందుకోని మైలురాయిని చేరుకోవడానికి విరాట్ కోహ్లీ కేవలం ఒకే ఒక్క సెంచరీ దూరంలో ఉన్నాడు. ఏడు నెలల సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి వస్తున్న ప్పటికీ, ఆస్ట్రేలియాతో జరగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో కోహ్లీ ఒక సెంచరీ సాధిస్తే, సింగిల్ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన ప్లేయర్‌గా చరిత్రకెక్కుతాడు. ప్రస్తుతం ఈ అరుదైన రికార్డును క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌తో విరాట్ కోహ్లీ పంచుకుంటున్నాడు.



# పాలకంటే ఎక్కువ కాల్షియం అందించే గింజలు..!



ప్రస్తుతం చాలామందిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యల్లో ఎముకల బలహీనత ఒకటి. ముఖ్యంగా చలికాలంలో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఉరుకులూ.. పరుగుల జీవితంలో పోషకాహారాన్ని విస్మరించడం, పలు కారణాలవల్ల శరీరంలో కాల్షియం లోపించడం వల్ల ఈసమస్య తలెత్తుతుంది. అయితే అలాంటి ప్రాబ్లంరాకుండా ముందుగానే నివారించగల సహజ సిద్ధమైన చక్కటి పరిష్కారం ఒకటుంది. అదే అధిక కాల్షియం కలిగిన ఆహారం తీసుకోవడం.ఎముకల బలహీనత వల్ల శరీరం శక్తి హీనంగా మారుతుంది. ఏ పనులూ చేసుకోలేకపోతారు. అలసట, ఇతర అనారోగ్యాలు సైతం వేధిస్తాయి. అలా జరగకుండా కాల్షియం ఉండే ఆహారం, పానీయాలు తీసుకోవాలి. పాలల్లో సహజంగానే ఇది ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రతిరోజూ పాలు తాగడం మంచిదని నిపుణులు చెబుతుంటారు. అయితే పాలకంటే కూడా ఎక్కువ కాల్షియం నువ్వుల్లో ఉంటుందని కూడా పోషకాహార నిపుణులు అంటున్నారు. 100 గ్రాముల నువ్వుల్లో దాదాపు 975 మి.గ్రా. కాల్షియం ఉంటుంది. అంటే ఇది పాలకంటే 6 రెట్లు ఎక్కువ కాబట్టి ఆహారంలో భాగంగా ఈ గింజలను తీసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నువ్వుల్లో జింక్, మెగ్నీషియం వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కీళ్లకు బలాన్నిస్తాయి. కార్టిలేజ్ మరమ్మతును, ఎముక సాంద్రతను పెంచుతాయి. అంతేకాకుండా ఈ గింజల్లో కాపర్, విటమిన్ బీ6 ఉండటంవల్ల కీళ్లలో వాపును తగ్గించడంలో సహాయపడతాయి. జీవక్రియ శక్తిని మెరుగు పరుస్తాయి. నువ్వుల్లోని అమైనో ఆమ్లాలు కొలాజెన్ ఉత్పత్తికి దోహదం చేస్తాయి. ఇది ఎముకలు, చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. నువ్వుల్లోని యాంటీ ఆక్సిడెంట్లు ఎముకలను ఆక్సిడేటివ్ డ్యామేజ్, అలాగే ఏజ్ రిలేటెడ్ సమస్యల నుంచి రక్షిస్తాయి. నువ్వులను రోజువారీ కూరలలో ఉపయోగించవచ్చు. అలాగే స్మూతీలు లేదా సలాడ్‌లలోనూ ఉపయోగించవచ్చు. బెల్లంతో కలిపి స్నాక్‌గా కూడా తీసుకోవచ్చు. చపాతీలు, రొట్టెలలోనూ వీటిని జోడించవచ్చు. చియా సీడ్స్, ఆకుకూరలు, డ్రై ఫ్రూట్స్‌లోనూ ఇది లభిస్తుంది. మొత్తానికి అధిక కాల్షియం ఉండటంవల్ల ఎముకల ఆరోగ్యానికి నువ్వులు చాలామంచిదని పోషకాహార నిపుణులు అంటున్నారు.

## వాముతో కొవ్వు ఐస్‌లా కరిగిపోతుందా?

వాము గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. వామును మనం ఎన్నో రకాలుగా వంటల్లో ఉపయోగిస్తూ ఉంటాం. వాములో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ముఖ్యంగా వాము తీసుకుంటే జీర్ణ సమస్యలు తలెత్తవు. వామునే కాకుండా వాము నీటని తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించేస్తుంది. వాములో నియాసిన్, థయామిన్, సోడియం, పాస్పరస్, పొటాషియం, క్యాల్షియం, గుడ్ ఫ్యాటీ యాసిడ్స్, ఫైబర్, ప్రోటీన్ ఉంటాయి. వాము గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. వామును మనం ఎన్నో రకాలుగా వంటల్లో ఉపయోగిస్తూ ఉంటాం. వాములో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ముఖ్యంగా వాము తీసుకుంటే జీర్ణ సమస్యలు తలెత్తవు. వామునే కాకుండా వాము నీటని తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించేస్తుంది. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు



ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. గోరువెచ్చని నీటిలో వాము పౌడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వాముని నేరుగా కూడా తీసుకోవచ్చు. వామును మెత్తటి పౌడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పౌడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది.

# జీడిపప్పులు లాభాలు..

జీడిపప్పు అంటే తెలియని వారుండరు. రుచికి తిరుగులేని ఈ డ్రై ఫ్రూట్‌ను అనేక వంటకాలలో, స్వీట్లలో వాడుతుంటారు. కేవలం రుచి మాత్రమే కాదు, జీడిపప్పులు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి.వీటిలో అనేక పోషకాలు, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. రోజూ పరిమితంగా జీడిపప్పు తినడం వల్ల కలిగే ప్రధాన లాభాలు చాలా ఉన్నాయి. జీడిపప్పులో మోనో-అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంలో సహాయపడతాయి. దీనివల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. అంతేకాకుండా, జీడిపప్పులో ఉండే మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడానికి సహాయపడుతుంది.జీడిపప్పులో మెగ్నీషియం, ఫాస్ఫరస్, కాపర్ (రాగి) వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల నిర్మాణం, దృఢత్వానికి చాలా అవసరం. ముఖ్యంగా కాపర్ ఎముకల ఆరోగ్యాన్ని కాపాడటం లో కీలక పాత్ర పోషిస్తుంది. రోజువారీ ఆహారంలో జీడి పప్పును చేర్చుకోవడం వల్ల ఆస్టియోపోరోసిస్ (ఎముకలు బలహీనపడటం) వంటి సమస్యలు రాకుండా నివారించవచ్చు. మెగ్నీ షియం, విటమిన్ ఇ మరియు బి - కాంప్లెక్స్ విటమిన్లు జీడిపప్పులో ఉంటాయి. ఈ పోషకాలు మెదడు కణాల పనితీరును మెరుగుపరచి, జ్ఞాపక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. మెదడు చురుకుగా ఉండటానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి జీడిపప్పులు తోడ్పడతాయి. జీడిపప్పులో జింక్, విటమిన్ ఇ మరియు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. వైరల్ ఇన్ఫెక్షన్లు, ఇతర అనారోగ్యాల నుండి శరీరాన్ని రక్షించడంలో ఇవి కీలకంగా పనిచేస్తాయి. జీడిపప్పు ఐరన్ (ఇనుము), కాపర్ కు మంచి వనరు. ఇవి హిమోగ్లోబిన్ ఉత్పత్తికి తోడ్పడి, రక్తహీనత సమస్యను నివారించడంలో సహాయపడతాయి. రక్తంలో ఐరన్ స్థాయిలు తక్కువగా ఉన్నవారు జీడిపప్పు తినడం ప్రయోజనకరం. జీడిపప్పులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, కాపర్ మరియు విటమిన్ ఇ చర్మానికి మంచి మెరుపుని అందించి, చర్మ కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడానికి సహాయపడతాయి. కాపర్ జుట్టు సహజ రంగును కాపాడుతూ, జుట్టు పెరుగుదలకు కూడా తోడ్పడుతుంది. జీడిపప్పు లు ఆరోగ్యానికి చాలా మంచివే అయినప్పటికీ, వాటిలో కేలరీలు మరియు కొవ్వులు కూడా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, రోజుకు 5 నుండి 8 జీడిపప్పులు మితంగా తీసుకోవడం ఉత్తమం. అతిగా తింటే బరువు పెరిగే అవకాశం ఉంటుంది. ఏదైనా ఆహారం అయినా సరే, మితంగా తీసుకుంటేనే దాని పూర్తి ప్రయోజనాలను పొందగలం. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లేదా అలర్జీలు ఉన్నవారు జీడిపప్పులను రోజువారీ ఆహారంలో చేర్చుకునే ముందు వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం మంచిది.




# సోయా బీన్స్ తినడం వల్ల కలిగే లాభాలు..

సోయా బీన్స్ ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిని తరచుగా ఆహారంలో భాగం చేసుకోవడం వలన అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ముఖ్యంగా శాఖాహారులకు ఇది అద్భుతమైన ఆహారం అని చెప్పవచ్చు. సోయా బీన్స్‌లో అధిక మొత్తంలో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు (ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫోలేట్, కాల్షియం) మరియు ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. మాంసంలో లభించే సంపూర్ణ ప్రోటీన్లకు ఇది మంచి ప్రత్యామ్నాయం. సోయా బీన్స్ రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ మరియు ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. దీని వలన రక్త ప్రసరణ మెరుగుపడి, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. సోయాలో ఉండే యాంటీఆక్సిడెంట్లు కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. సోయాబీన్స్‌లో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండటం వలన త్వరగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇది అతిగా తినకుండా నియంత్రించి, బరువు తగ్గడానికి దోహదపడుతుంది. సోయాబీన్స్‌లో కాల్షియం, ఐసోఫ్లేవోన్స్‌అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా ఉంచడంలో సహాయపడతాయి. వయస్సు పెరిగే కొద్దీ వచ్చే ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను నివారించడానికి తోడ్పడతాయి. సోయాలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది మరియు జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. సోయాబీన్స్‌లో ఉండే ఐసోఫ్లేవోన్స్ అనేవి ఈస్ట్రోజెన్ హార్మోన్‌లా పనిచేస్తాయి. ఇది మహిళల్లో హార్మోన్ల సమతుల్యతను కాపాడటానికి, పీరియడ్స్ (నెలసరి) సమస్యలు, నొప్పి తగ్గించడానికి మరియు రుతువిరతి సమయంలో ఎదురయ్యే సమస్యల నుండి ఉపశమనం పొందడానికి సహాయపడతాయి. విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వలన, సోయాబీన్స్ రోగనిరోధక శక్తిని పెంచి, శరీరాన్ని వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. సోయాబీన్స్‌ను తినే ముందు వాటిని 10-12 గంటల పాటు నీటిలో నానబెట్టి, బాగా శుభ్రం చేసి, ఉడికించి తీసుకోవడం వలన జీర్ణక్రియకు సంబంధించిన ఇబ్బందులు లేకుండా చూసుకోవచ్చు. సోయాలో ఉండే పోషకాలను పూర్తిగా పొందడానికి నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం.




# మెంతినీరు తాగడం వల్ల కలిగే లాభాలు..?

మన భారతీయ వంటశాలలో సులభంగా లభించే మెంతులు కేవలం వంట రుచిని పెంచడమే కాదు, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. రాత్రిపూట నానబెట్టిన మెంతులను ఉదయం పరగడుపున ఆ నీటితో సహా తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చు. మెంతులలో ఫైబర్, విటమిన్ సి, విటమిన్ డి, కాల్షియం, పొటాషియం, ఇనుము వంటి ముఖ్యమైన పోషకాలతో పాటు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మెంతి నీరు ఒక వరంలా పనిచేస్తుంది. దీనిలోని కరిగే ఫైబర్ రక్తంలో చక్కెర శోషణను ఆలస్యం చేస్తుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడానికి కూడా సహాయపడుతుంది. మెంతుల నీటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. కడుపులో ఆమ్ల సమతుల్యతను కాపాడటంలో కూడా ఇది సహాయపడుతుంది. ప్రతిరోజూ తాగడం వల్ల పెద్ద జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి. బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి మెంతి నీరు చాలా ఉపయోగపడుతుంది. దీనిలోని ఫైబర్ తక్కువ కేలరీలతో కడుపు నిండిన భావనను ఇస్తుంది. ఇది ఆకలిని అదుపు చేసి, అనవసరంగా తినాలనే కోరికను తగ్గిస్తుంది. అలాగే జీవక్రియను వేగవంతం చేసి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. మెంతి నీరు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. మెంతులలోని పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మం నుండి విషాలను తొలగించి, మొటిమలు, నల్లటి వలయాలను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే, ఇందులో ఉండే ప్రోటీన్ జుట్టు మూలాలను బలోపేతం చేసి, జుట్టు రాలడాన్ని నివారిస్తుంది, చుండ్రు వంటి సమస్యలను తగ్గిస్తుంది. మెంతి నీరు మహిళలకు పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పి నుండి ఉపశమనం కలిగించడంలో సహాయపడుతుంది.



# కాల్చిన జామకాయ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..

జామకాయ (జామపండు) పోషకాల గని. దీనిని కాల్చి తిన్నప్పుడు ఆరోగ్య ప్రయోజనాలు మరింత పెరుగుతాయని చాలా మంది నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా చల్లని స్వభావం కలిగిన జామకాయను కాల్చడం వలన అది వెచ్చగా మారి, దాని గుణాలు వృద్ధి చెందుతాయి. కాల్చిన జామకాయలో పీచు (ఫైబర్) పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో, మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. కాల్చడం వల్ల దీని పీచు మరింత మృదువుగా మారి, జీర్ణం చేసుకోవడం సులభమవుతుంది. గ్యాస్, అసిడిటీ, అజీర్ణం వంటి కడుపు సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. జామకాయ విటమిన్ 'సి'కి అద్భుతమైన మూలం. విటమిన్ 'సి' రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి, శరీరాన్ని అంటువ్యాధులు, జలుబు, దగ్గు వంటి సమస్యల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. కాల్చిన జామకాయను ముఖ్యంగా జలుబు, దీర్ఘకాలిక దగ్గు ఉన్నప్పుడు తినడం వలన గొంతు ఉపశమనం పొందుతుంది. జామకాయలో పొటాషియం, కరిగిపోయే పీచు (సాల్యుబుల్ ఫైబర్) ఉంటాయి.



ఇవి రక్తపోటును నియంత్రించడంలో, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడతాయి. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జామకాయ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. కాల్చిన జామకాయను మితంగా తీసుకోవడం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచి ఎంపికగా చెప్పవచ్చు. కాల్చిన జామకాయలో కాల్షియం, భాస్వరం (ఫాస్ఫరస్) వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి, బలానికి చాలా ముఖ్యమైనవి. కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం పొందడానికి కూడా ఇది తోడ్పడుతుంది. జామకాయలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్లు (ముఖ్యంగా విటమిన్ ఏ, సి) ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేస్తాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. జామకాయ తినడం వల్ల లాభమే తప్ప నష్టం లేదని చెప్పడంలో సందేహం అవసరం లేదు.

# సినిమా


## అందర్నీ థ్రిల్ చేసే 'జటాధర'



హీరో సుధీర్ బాబు నటిస్తున్న సూపర్ నేచురల్ ఫాంటసీ థ్రిల్లర్ 'జటాధర'. నవంబర్ 7న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో అగ్ర కథానాయకుడు మహేష్ బాబు ఈ చిత్ర ట్రైలర్‌ను లాంచ్ చేశారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సంయుక్తంగా నిర్మించాయి. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ,'ట్రైలర్ లాంచ్ చేసిన మహేష్ బాబుకి థాంక్యూ. చిన్నప్పుడు విన్న 'ఓ స్త్రీ రేపు రా', 'లంకె బిందెలు' విన్నప్పుడు చాలా థ్రిల్ ఫీల్ అవుతాం. వెంకట్ వచ్చి కథ చెప్పినప్పుడు అంతేగా థ్రిల్ అనిపించింది. ఆడియన్స్ కూడా థియేటర్స్‌లో అదే థ్రిల్ ఫీల్ అవుతారు. ఈ సినిమాలో అద్భుతమైన కథ ఉంది. చాలా మంచి ఎమోషన్స్ ఉంటాయి. తప్పకుండా చాలా ఎంజాయ్ చేస్తారు. సోనాక్షి చేసిన పెర్ఫార్మెన్స్ ఇంకెవరు కూడా మ్యాచ్ చేయలేరు. ధన పిశాచి పవర్ ఫుల్‌రోల్. శిల్పా క్యారెక్టర్ ఇందులో చూస్తే భయమేస్తుంది. సినిమా ఒక దమ్ బిర్యానిలా తయారైంది' అని తెలిపారు. 'ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా. చాలా స్పెషల్. ధన పిశాచి లాంటి రోల్ ఇప్పటివరకూ చేయలేదు. ఒక యాక్టర్‌గా ఇలాంటి క్యారెక్టర్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది' అని హీరోయిన్ సోనాక్షి సిన్హా చెప్పారు. శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ,"బ్రహ్మ' వచ్చిన చాలా ఏళ్ల తర్వాత మళ్లీ ఈ సినిమాతో తెలుగులోకి రావడం చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది' అని తెలిపారు. 'తెలుగు ఇండస్ట్రీ మాకు చాలా స్పెషల్. ఈ సినిమా పెద్ద సక్సెస్ అవుతుందని కాన్ఫిడెంట్‌గా ఉన్నాం' అని నిర్మాత ఉమేష్ చెప్పారు. నిర్మాత ప్రేరణ అరోరా మాట్లాడుతూ,'మాకు సపోర్ట్ చేసిన జీ స్టూడియోస్‌కి కృతజ్ఞతలు. సుధీర్ బాబుకి నేను పెద్ద ఫ్యాన్‌ని. ఆయన వల్లే ఈ సినిమా తెలుగులో చేయగలిగాం' అని అన్నారు. మరో నిర్మాత శివిన్ నారంగ్ మాట్లాడుతూ,'ఇది బ్లాక్ బస్టర్ స్క్రిప్ట్. తప్పకుండా సినిమా మీ అందరికీ నచ్చుతుంది' అని తెలిపారు.

## 'మీర్జాపూర్' సిరీస్‌లో ప్రముఖ నటి

ప్రముఖ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ మిర్జాపూర్ సీజన్ 4 అభిమానులు ఎదురుచూస్తున్నారు. మేకర్స్ కొన్ని రోజుల క్రితం కొత్త సీజన్ షూటింగ్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీజన్ జనవరి 2026లో ప్రదర్శించబడుతుంది. దాని తీవ్రమైన కథాంశం, శక్తివంతమైన సంభాషణలు మరియు కల్ట్ ఫాలోయింగ్‌ను నిర్మించిన క్రైమ్ డ్రామా మరింత మలుపులు మరియు రక్తపాతాలతో తిరిగి రావడానికి సిద్ధంగా ఉంది. తాజాగా ఇప్పుడు లేటెస్ట్ రిపోర్ట్స్ ప్రకార, ఈ సిరీస్ లో ప్రముఖ నటి సోనాల్ చౌహన్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు ఫిలిం సర్కిల్ లో వార్తలు వినిపిస్తున్నాయి. గుర్మీత్ సింగ్ దర్శకుడిగా మరియు పునీత్ కృష్ణ రచయితగా ఉన్న సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం కానుంది. రితేష్



సిధ్వానీ మరియు ఫర్హాన్ అక్తర్, సహ నిర్మాతలు కాసిమ్ జగ్మాగియా మరియు విశాల్ రాంచందనీలతో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రంలో పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, దివ్యేందు మరియు అభిషేక్ బెనర్జీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇచ్చిన యామీ గౌతమ్



బాలీవుడ్ బ్యూటీ యామీ గౌతమ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'హక్'. 1985లో జరిగిన షాబానో కేసు ఆధారంగా తెరకెక్కుతోన్న ఈ సినిమా.. ఫుల్ కోర్టు డ్రామాగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది.యామీ గౌతమ్, ఇమ్రాన్ హష్మీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న దీనికి.. 'రాణా నాయుడు' అండ్ 'ది ట్రయల్' ఫేమ్ డైరెక్టర్ సుపర్ణ్ వర్మ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా 'హక్' రిలీజ్ డేట్ ప్రకటించింది యామీ గౌతమ్. 'ఆమె తన హక్కుల కోసం పోరాడుతుంది..అతను తన నమ్మకాలను కాపాడుకుంటాడు.. ఈ నవంబర్ 7న హక్ సినిమా థియేటర్లలో విడుదలవుతోంది' అంటూ ఓ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో యామీ కోర్టు రూమ్‌లో ఉండగా.. తన ఎదురుగా న్యాయమూర్తులు ఉన్నారు. కాగా.. ఈ చిత్రం నుంచి ఇటీవల వచ్చిన టీజర్‌కు మంచి స్పందన లభించింది. ఇందులో 'నేను కేవలం ముస్లిం మహిళను కాదు.. హిందూస్థాన్‌కు చెందిన ముస్లిం మహిళను. నేను ఈ దేశానికి చెందినదానిని.. అందుకే చట్టం ఈ దేశంలోని మిగిలిన వ్యక్తులతో ఎలా వ్యవహరిస్తుందో అలాగే నన్ను కూడా చూడాలి' వంటి డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి.

## అంత పెద్ద స్టేట్‌మెంట్ వద్దు బాస్

తమ సినిమాల ప్రమోషన్లలో భాగంగా మైక్ అందుకున్నపుడు ఆర్టిస్టులు, టెక్నీషియన్లు చాలా ఎగ్జైట్ అయిపోతుంటారు. ప్రేక్షకుల్లో హైప్ పెంచేందుకు, వాళ్లను థియేటర్లకు రప్పించేందుకు తమ సినిమాల గురించి కొంచెం ఎక్కువ చేసి మాట్లాడుతుంటారు. ఈ క్రమంలో పెద్ద పెద్ద స్టేట్మెంట్స్ కూడా ఇచ్చేస్తుంటారు. కానీ వాళ్లిచ్చిన హైప్‌కు తగ్గట్లు సినిమా ఉంటే.. ఓకే. కానీ తేడా కొడితే మాత్రం ఆ స్టేట్మెంట్లు బూమరాంగ్ అవుతుంటాయి. వాళ్ల ఇమేజ్‌ను, క్రెడిబిలిటీని బాగా డ్యామేజ్ చేస్తుంటాయి. ట్రోల్స్‌కు కూడా దారి తీస్తుంటాయి. గతంలో విశ్వక్సేన్ 'పాగల్' అనే సినిమా గురించి మాట్లాడుతూ.. కరోనా కారణంగా మూతపడ్డ థియేటర్లను కూడా ఈ సినిమా తెరిపిస్తుందని స్టేట్మెంట్ ఇచ్చాడు. కానీ ఆ సినిమాకు జనం లేక తొలి వారంలోనే షోలు క్యాన్సిల్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది.ఇక ఈ ఏడాది ఆరంభంలో నేచురల్ స్టార్ నాని 'కోర్టు' మూవీ గురించి ఒక పెద్ద స్టేట్మెంట్ ఇచ్చాడు. ఈ సినిమా నచ్చకపోతే తాను హీరోగా నటించే తర్వాతి సినిమాను చూడొద్దని అన్నాడు. ఐతే నాని ఊరికే మాట వదిలే రకం కాదు.



'కోర్టు' మీద పూర్తి ధీమాతోనే ఆ స్టేట్మెంట్ ఇచ్చాడు. జనాలకు ఆ సినిమా నచ్చింది. కాబట్టి 'హిట్-3'కి ఇబ్బంది లేకపోయింది. కానీ 'కోర్టు'లో లీడ్ రోల్ చేసిన ప్రియదర్శి.. నానిని అనుకరిస్తూ 'మిత్రమండలి' సినిమా విషయంలో ఇలాంటి ఛాలెంజే విసిరాడు. 'మిత్రమండలి' నచ్చకపోతే తన తర్వాతి సినిమా చూడొద్దు అనేశాడు. తీరా చూస్తే.. 'మిత్రమండలి'కి చాలా బ్యాడ్ టాక్ వచ్చింది.


## పంచాయతీ కార్యదర్శిగా నటుడు శివాజీ..

వెబ్ సిరీస్‌తో రీ ఎంట్రీ ఇచ్చిన ఒకప్పటి హీరో శివాజీ.. ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ సందడి చేస్తున్నాడు. ఇక ఇటీవల కోర్టుతో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకోగా..ప్రజెంట్ నిర్మాతగా మారి మరో చిత్రానికి సిద్ధం అయ్యాడు. క్రైమ్ కామెడీ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందబోతున్న ఈ చిత్రంలో.. శివాజీ హీరోగా నటి స్తుండగా.. సీనియర్ బ్యూటీ లయ హీరోయిన్‌గా నటి స్తుంది. ఇప్పటికే ఈ సినిమాపై అఫీషి యల్ అనౌన్స్‌మెంట్ రాగా.. పూజా కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. ఎస్ఎస్ఎస్ ప్రొడ క్షన్ నంబర్.2గా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి సుధీర్ శ్రీరామ్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా ఇందులో నుంచి మరో అప్డేట్ వచ్చింది. శ్రీ శివాజీ ప్రొడక్షన్స్‌తో కలిసి ఈటీవీ విన్ కూడా ఇందులో నిర్మాణంలో భాగం అయినట్లు తెలుపు తూ.. శివాజీ పాత్రను రివీల్ చేశారు. 'నిజా యితీకి ప్రతి రూపం.. నటుడు శివాజీ పంచా యతీ కార్యదర్శి శ్రీరామ్‌గా రాబోతున్నాడు.. ఈటీవి విన్ అండ్ శివాజీల కాంబోలో మరో అందమైన మ్యాజిక్ కథ రూపొందుతోంది' అని తెలిపారు. అలాగే.. త్వరలో టైటిల్ అనౌన్స్‌మెంట్ ఉండనున్నట్లు పేర్కొన్నారు.




## మరో సినిమా ఆఫర్ రిజెక్ట్ చేసిన కృతి శెట్టి..

ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన అనతి కాలంలోనే ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది కృతి శెట్టి. డెబ్యూ మూవీ ఉప్పెనతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఈ ముద్దుగుమ్మ. రీసెంట్‌గా కోలీవుడ్ ఎంట్రీ కూడా ఇచ్చేసింది. ఇక రీసెంట్‌గా బాలీవుడ్‌లో కూడా ఓ ఆఫర్ రావడంతో.. అక్కడ ఎంట్రీకి రంగం సిద్ధం చేసుకుంది. బాలీవుడ్ సీనియర్ నటుడు గోవింద కుమారుడు యశ్వర్ధన్ అహుజా డెబ్యూ మూవీతోనే కృతి బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనుందని, దీనికి సాజిద్ ఖాన్ దర్శకత్వం చేస్తారంటూ వార్తలు వినిపించాయి. ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయని, త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానుందని టాక్ వచ్చింది. అయితే ఏమైందో ఏమో కానీ.. యశ్వర్ధన్ అహుజా సరసన నటించాల్సిన మూవీ నుంచి హీరోయిన్‌గా కృతి శెట్టి తప్పుకున్నట్లు తెలుస్తోంది. నిజానికి, గతంలో కూడా కృతి 'బేబీ' హిందీ రీమేక్‌లో హీరోయిన్‌గా దాదాపు ఖరారైంది, కానీ కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్టు ఆగిపోయింది. ఇప్పుడు మరోసారి ఆమె బాలీవుడ్ మూవీ నుంచి తప్పుకోవడంతో.. కృతికి బాలీవుడ్ సెట్ కాదు కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు.



# జన్నారంలో బంద్ విజయవంతం



జన్నారం, అక్టోబర్ 18(వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రంలో బీసీలు తలపెట్టిన బంద్ విజయవంతమైంది. 42 శాతం రిజర్వేషన్ లక్ష్యసాధనగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీల బంద్ పిలుపుమేరకు జన్నారం మండల కేంద్రంలోని పలు వ్యాపార సంస్థలు, హెూటల్లు, చిరు వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించి తమ పూర్తి మద్దతు తెలిపారు. అనంతరం స్థానిక కవ్వాల్ చౌరస్తా వద్ద బీసీ సంఘాల ఆధ్వర్యంలో వంటావార్పు చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిసి సంఘాల నాయకులు, పలు రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లిలో పిహెచ్‌సి తనిఖీ

- డెంగ్యూ వ్యాధులు రాకుండా ప్రజలకు మెరుగైన సేవలు అదించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గరీమ అగ్రవాల్



సిద్దిపేటబీ 18 అక్టోబర్ (వుదయం ప్రతినిధి) : సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సిబ్బందులు అనారోగ్యాలతో వచ్చిన అందరికి వైద్య పరీక్షలు చేసి పేషెంట్లను ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి అని పేర్కొంటూ... సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని పిహెచ్‌సిని శనివారం అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గరీమ అగ్రవాల్. ఆసుపత్రిలో హాజరు, ఓపి రిజిస్టర్లు, మందుల ధృవీకరన రిజిస్టర్లను పరిశీలించారు మరియు రోగులతో సంభాషించి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి ఆస్పత్రిలో నమోదైన డెంగ్యూ వ్యాధులపై వివరాలను వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలు అందించడానికి అవసరమైన అన్ని వైద్య పరికరాలు మరియు మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.

# గోదావరి హారతి స్థల పరిశీలన

## –గోదావరి మహారతి రాష్ట్ర కోకన్వీనర్ రాంసుధాకర్

ధర్మపురి అక్టోబర్ 18(వుదయం విలేకరి): ధర్మపురి గోదావరి నది తీరంలో నవంబర్ 9 వ తారీఖున అత్యంత వైభవంగా నిర్వహించబోయే గోదావరి మహా హారతి ఏర్పాట్ల కోసం శనివారం గోదావరి హారతి కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ దామెర.రాం సుధాకర్ స్థల పరిశీలన చేసి హారతి వేదిక ఏర్పాట్ల గురించి, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల గురించి చర్చించి గోదావరి హారతి కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గోదా వరి హారతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బంద్ కార్యక్రమంలో పాల్గొన్న పేట కాంగ్రెస్ నాయకులు



నారాయణపేట అక్టోబర్ 18(వుదయం ప్రతినిధి): నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డిసిసి అధ్యకులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని తెలంగాణ వ్యాప్తంగా అన్ని పార్టీల సహకారంతో చేపట్టిన బంద్ కు మద్దతు గా నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏఎంసి ఛైర్మన్ రాంపురం శివారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి చట్ట సవరణ చేయాలని డిమాండ్ చేశారు. బస్సులు బయటకు వెళ్లకుండా నారాయణపేట బస్ డిపో ముందు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట పట్టణ అధ్యకులు సలీం, జిల్లా మత్సకార సంఘం అధ్యకులు కాంతు ముదిరాజ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యకుడు కోట్ల మధుసూదన్ రెడ్డి, ఆర్టిఓ మెంబర్ పోషల్ రాజేష్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యకులు సరాఫ్ నాగరాజు, మాజీ కౌన్సిలర్ రమేష్, సాయిబాబా లతో పాటు బీసీ సంఘాల, అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

# మంబాపూర్ గ్రామ మహిళా సంఘం తరపున చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి సన్మానం

గుమ్మడిదల, అక్టోబర్18 వుదయం (ప్రతినిధి) గుమ్మడిదల మున్సిపాలిటీ మంబాపూర్ గ్రామ అంబేద్కర్ మహిళా సంఘం సభ్యులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు మాట్లాడుతూ గోవర్ధన్ రెడ్డి మా గ్రామ ప్రజల అభ్యున్నతికి, సామాజిక కార్యక్రమాల పురోగతికి ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందిస్తున్నారని, విద్య, ఆరోగ్యం, సేవా కార్యక్రమాల్లో గ్రామానికి ఎన్నో విధాలుగా సహకారం అందిస్తున్నందుకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చట్ పూజకి కావాల్సిన ఏర్పాట్లు చేయండి

## మున్సిపల్ కమీషనర్ కి వినతిపత్రం అందచేసిన బీజేపీ నాయకులు



బొల్లారం ,అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): మున్సిపాలిటీ పరిధిలో బీహార్ మరియు ఒడిస్సా ఇతర ఉత్తర భారతదేశ ప్రాంత ప్రజలు ఎంతో పవిత్రంగా జరిపే చట్ పూజకి కావాల్సిన ఏర్పాట్లు చేయవలసిందిగా బొల్లారం మున్సిపల్ కమీషనర్ బి. కిషన్ కి బీజేపీ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ చారి, అఖిల్ మరియు ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి వివేక్



రామకృష్ణాపూర్/ అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): క్యాతనపల్లి మున్సిపాలిటీ కుర్మ పల్లి లో కాంగ్రెస్ నాయకులు బైర మల్లేష్, కట్ల రమేష్ కుటుంబ సభ్యులు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఇటీవల అనారోగ్య పాలైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారేపల్లి రాజయ్య ఇంటికి వెళ్లి త్వరగా కోలుకోవాలని దైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు. యమహా శ్రీనివాస్ కి స్టంట్ వేయగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మంత్రితో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్, పలిగిరి కనకరాజు,ఎర్రబెల్లి రాజేష్, రామస్వామి, కనుకుట్ల కనకయ్య,రామ్ సాయి, సురేష్,వెంకట్ రెడ్డి, గోళ్ళ మల్లేష్ తదితరులు వున్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీసీ బందు సఫలం



రామకృష్ణాపూర్,అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): బిసి జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు సీపీఐ పార్టీ వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, కోర్టు స్టేను రద్దు చేయాలని బీసీ రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. బీసీ బంద్ కు స్వచ్ఛంద గా మద్దతు తెలిపిన వర్తక సంఘం విద్యా సంస్థలు ఆటో యూనియన్ వివిధ కుల సంఘాల వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకయల లింగయ్య జిల్లా సమితి సభ్యులు మిట్ట పెల్లి పౌలు,కాదండీ సాంబయ్య పార్టీ నాయకులు మెతుకులు రాజు, తోకల రాజన్న, మారపెల్లి రవి పోటర్ల రాములు, కుక్క దేవానంద్, కారుకూరి రాయలింగు, బత్తుల మొగిలి, బోయపోతుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాంధారి మైసమ్మ ఆలయంలో బాల్క సుమన్ జన్మదిన వేడుకలు



రామకృష్ణాపూర్/ అక్టోబర్ 18 (వుదయంప్రతినిధి): మాజీ ఎంపీ,మాజీ చెన్నూరు శాసనసభ్యులు మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ జన్మదిన వేడుకలు సందర్భంగా మంచిర్యాల్ రెడ్ క్రాస్ సొసైటీ లో పార్టీ యువ నాయకులు శనివారం రక్తదానం చేసి తమ అభిమానం చాటుకున్నారు. నియోజకవర్గంలో యువతను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తూ బాల్క సుమన్ అండగా నిలుస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే గాంధారి మైసమ్మ ఆలయంలో పార్టీ సీనియర్ నాయకులు బాల్క సుమన్ పేరున అర్చన చేయించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, నాయకులు రామిడి కుమార్, మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, ఓదెలు, అనిల్ రావు,నాయుకులు సదానందం,భూమయ్య గౌడ్,రాజు, కుమార్,గురవయ్య, మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



జన్నారం, అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) పశుపెంపకందారులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పకుండా వేయించాలని పశు వైద్య సిబ్బంది అన్నారు. శనివారం రోజున జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పశువులకు వారు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు నోటి నుంచి చొంగ కారడం, కాలి డొక్కలో పగుళ్లు ఏర్పడి నడవలేకపోవడం, పాల ఉత్పత్తి తగ్గడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే రైతులు తమకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ ఉమేష్, ఎస్ఓ కిషన్, గోపాలమిత్ర రాజన్న, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

♦ డిఆర్డిఏ పిడి రామ్ రెడ్డి..

రాయపర్తి అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా డిఆర్డిఏ పిడి రాంరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో కొనుగోలు చేసే కేంద్రాన్ని డిఆర్డిఏ పిడి రామ్ రెడ్డి సందర్శించి ఆ రైతు తో తేమ శాతం తగ్గించి కొనుగోలు కేంద్రానికి తెచ్చినట్లయితే వెంటనే కంటాలు వేసి రైతులకి ఎలాంటి సమస్య లేకుండా అధికారులు దగ్గర ఉండి కొనుగోలు చేయాలని పాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ రేణుకా దేవి, డీపీఎం దాసు , ఏపీఎం రవీందర్ , సీసీ స్వామి సుధాకర్, ఎమ్మెస్ అధ్యక్షులు నీరజ , వివో ఏ నాగమణి చందర్ కమిటీ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బి సి బందుకు సంపూర్ణ మద్దతు తెలిపిన కాంగ్రెస్



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18,(వుదయం ప్రతినిధి),టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బీసీ బందు కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బీసీలు విద్య, ఉద్యోగ, ఉపాధి రాజకీయాలలో (స్థానిక సంస్థల ఎన్నికల్లో) బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే కృతనిశ్చయంతో, దృఢ సంకల్పంతో బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించే దిశగా కాంగ్రెస్ ప్రయత్నిస్తుందని అసెంబ్లీలో బీసీ బిల్లు ఆర్డినెన్స్ ను ప్రవేశపెడితే బీజేపీ, భారస పార్టీలు మద్దతు ఇచ్చినట్లే ఇచ్చి కోర్టులో నాటకమాడి స్థానిక ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ రాకుండ అడ్డుకుని, బీసీలను మోసం చేసిన బీసీ ద్రోహులు బీజేపీ, భారస పార్టీలు అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర బీజేపీ సర్కార్ మెడలు వంచి బీసీ బిల్లును ఆమోదింపజేసి చట్టం ద్వారా 9వ షెడ్యూల్లో చేర్చడానికి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తే సహకరించాల్సిన బీజేపీ, భారస పార్టీలు మొహం చాటేశాయని బీజేపీ, భారస పార్టీలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తూ బీసీలకు ద్రోహం చేస్తున్నాయని, తెలంగాణాలో పూర్తి స్థాయిలో సమగ్ర కులగణన చేసి బీసీలకు న్యాయం చేసిందే కాంగ్రెస్ పార్టీని తెలిపారు. బీసీ ప్రధాని, బీసీ ఉపరాష్ట్రపతి, బీసీ కేంద్ర మంత్రులు ఉన్నారని గొప్పలు చెప్పుకునే కేంద్ర బీజేపీ పార్టీ నిజంగా బీసీలపట్ల చిత్త శుద్ధి ఉంటే బీసీల సంక్షేమం కోసం దేశ వ్యాప్తంగా కులగణన చేసి బీసీలకు న్యాయం చేకూర్చే దిశగా పనిచేయాలి అని డిమాండ్ చేశారు.

# భేటి బచావో భేటి పడావో పై విద్యార్థుల కు అవగాహన



ధర్మపురి అక్టోబర్ 18(వుదయం విలేకరి): మండలం లోని నక్కలపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో శనివారం జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యం లో మహిళా సాధికారత బృందం వారు, నిర్వహిస్తున్న భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

నక్కల పేట లో శివసాయి గ్రామైక్య సంఘం సభ్యులకు మహిళ సాధికారత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం బృందం వారు మాట్లాడుతూ,లింగ సమానత్వం గురించి, లింగ వివక్షత గురించి, మగ పిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత గురించి, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిష్కార) చట్టం – 2013 , మానసిక ఆరోగ్యం గురించి, చదువులలో అధిక ఒత్తిడిని ఎలా జయించాలి అనేదాన్ని గురించి మరియు ఋతు పరిశుభ్రత పై అవగాహన ,భేటీ బచావో భేటీ పడావో, గురించి వివరించడం జరిగింది ,ప్రతి బాలికను చదివించాలని విద్య తోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు, ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరిం చడం జరిగింది ఆడపిల్లల పైన వివక్షత, ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి,హక్కులు చట్టాల గురించి కూడా వివరించా రు. మహిళ హక్కులు,రక్షణల గురించి,వారికి కెరీర్లో ఎలా ఎదగాలి అనే దాని పై గురించి వివరించారు. పిఓసిఎస్ ఓ చట్టం గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ సర్వీసెస్ గురించి,సఖి అందించే సేవలు గురించి, సైబర్ నేరాల గురించి, వాటి వలన కలిగే అనర్థాల నుండి ఎలా బయటపడాలి విషయాలు వివరించడం జరిగింది, సఖి మహిళ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 గురించి వివరించడం జరిగింది. షి టీమ్ నెంబర్ గురించి,యాంటీ హ్యూ మన్ ట్రాఫికింగ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ చంద్ర శేఖర్ ,విఓ జయశిల,గుండి. నరసయ్య,గాదె. శ్రీనివాస్,సంఘం సభ్యులు జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం,జెండర్ స్పెషలిస్ట్ స్వప్న,గౌతమి,సఖి కేంద్రం సిబ్బంది గౌతమి విద్యార్థులు, పాల్గొనడం జరిగింది.

# రాయపర్తి మండల కేంద్రంలో బందు విజయవంతం

రాయపర్తి అక్టోబర్ 18(వుదయం జిల్లా ప్రతినిధి) : బీసీ లకు 42% రిజర్వేషన్స్ కలిపించాలని ఎం సిపిఐ యు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బంద్ నిర్వహించడం జరిగింది. ప్రజలు,విద్యాసంస్థలు, వ్యాపారస్థులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనడం జరిగింది. ఈ నందర్భంగా ఎంసిపిఐయు గుగులోతు అరుణ్ కుమార్ , ఎం ఎస్ పి కుమార్ , ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్న పాక ఎల్లయ్య మాట్లాడుతూ బీసీ లకు 42% రిజర్వేషన్స్ కలిపించకనే స్థానిక ఎన్నికల లకు పోవాలని అన్నారు. బంద్ ను అందరు స్వచ్ఛందంగా పాటించాలని అన్నారు. బీసీ లకు రాజ్యధికారం వచ్చే వరకు ఎం సిపిఐయు ఎమ్మెస్ పి , ఆధ్వర్యంలో పోరాటం చేస్తాం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారము స్థానిక సంస్థల్లో విద్యా ఉద్యోగ రంగంలో రిజర్వేషన్లు ప్రకటించాలని పిలుపునిచ్చారు. బంధు ప్రజా సంఘాలు బీసీ సంఘాలు కుల సంఘాలు స్వచ్ఛందంగా పాల్గొని బందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరు నాయ క్ , యాకూబ్ నాయక్, అయిత యాకయ్య , కొమురయ్య, రాకేష్ , కుర్ర నాను, సోమయ్య వరుణ్ సందీపు ప్రదీపు యాకయ్య వెంకన్న సాయిలుతదితరులు పాల్గొన్నారు.



బందులో పాల్గొన్న ఎంసిపిఐయు ఎమ్మార్పీఎస్ కాంగ్రెస్ నాయకులు

# విద్యుత్ షాకు గుర్రై మూగజీవం బలి

వెల్దండ అక్టోబర్ 18 (వు దయం ప్రతినిధి ప) మండల పరిధిలోని రాచూర్ తండకు చెందిన వ వర్త్యావత్ ఫకీర వ్యవసాయ రైతు కు చెందిన ఎద్దు వ్యవసాయ పొలం లో విద్యుత్ షాక్ గుర్రై మృతి చెందింది ఎద్దు ఖరీదు 70 వేల రూపాయలు ఉంటుందని పేద రైతు ను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు



## హుజూర్ నగర్ డివిజన్ 1104 ఎలక్ట్రిసిటీ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



కోదాడ, అక్టోబర్ 18: 1104 ఎలక్ట్రిసిటీ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం రాత్రి స్థానిక నాదెళ్ల సత్య అనంతలక్ష్మి నివాసంలో యూనియన్ రాష్ట్ర సెక్రటరీ సాయిబాబా అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్మికుల సమస్యలప్పుడు యూనియన్ నాయకులు ముందుండి వారి సమస్యలపై నిరంతర పోరాటం చేసినప్పుడే యూనియన్ బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా అధ్యక్షులు నేతకాని వెంకన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాదెళ్ల బాలకృష్ణ, ఆధ్వర్యంలో జరిగినది ఎన్నికలో అధ్యక్షుడిగా కుతుంబాక భాస్కర్, కార్యదర్శిగా వీరేపల్లి మధుసూదన రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వీ నరసింహారెడ్డి, అడిషనల్ సెక్రటరీ కుంట వెంకటేశ్వర్లు లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన వారిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కే వేణు, యాదగిరి నాయుడు, కే వెంకటేశ్వర్లు, ఎన్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులను ఆదుకోవాలి : మడుపల్లి గోపాలరావు,సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి.



మధిర,అక్టోబర్ 18(వుదయం ప్రతినిధి): సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మధిర మండలం మల్లారం గ్రామంలోని పత్తి పంటచేలను సిపిఎం పార్టీ బృందం పరిశీలించడం జరిగింది. సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి, మడుపల్లి గోపాలరావు రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతివృష్టి వల్ల జిల్లా వ్యాప్తంగా పత్తి పంట పెసర మరియు ఇతర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. ప్రతి పంట ఎకరాకు 25 నుండి 30 వేల ఖర్చులు రాగా కేవలం ఒక ఎకరాకు ఒకటి లేదా రెండు క్వింటాలు దిగుబడి మాత్రమే వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. కౌలు రైతులను అతివృష్టి ప్రభావం తీవ్ర ఇబ్బందులకు అప్పులకు గురిచేసిందని అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు పత్తి రైతులు వైపు కన్నెత్తి చూడటం లేదు రైతులు నష్టపోతున్నారన్న విషయం కనీసం గుర్తించడం లేదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అతివృష్టి వల్ల నష్టపోయిన పత్తి రైతులకు ఎకరాకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే గ్రామాలలోకి వెళ్లి పత్తి పంట జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు మల్లారం మాజీ సర్పంచ్ ఉపేంద్ర, పార్టీ శాఖ కార్యదర్శి షేక్ ఉద్దండ సాహెబ్, మచ్చ అప్పారావు, గుండ్లపల్లి వెంకటేశ్వర్లు, చిరుమామిళ్ల రాము మచ్చ సత్యనారాయణ, కొంగర రంగయ్య, ఎర్ర నాగుల నరసింహారావు, నల్లమల శ్రీనివాసరావు,షేక్ సైదులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

## ఆటలపోటీలలో ఛాంపియన్లుగా శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు.




మధిర,అక్టోబర్ 18(వుదయం ప్రతినిధి): మడుపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహించిన 2025,26 మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలలో మధిర శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ చాటుతూ మరోసారి తమ సత్తాను చాటారు. అన్ని విభాగాలలో ఆధిపత్యం చాటిన శ్రీనిధి స్పోర్ట్స్ విజయాలను సాధించాయి. జూనియర్ గర్ల్స్ కబడ్డీలో ప్రథమ స్థానం, సీనియర్ గర్ల్స్ కబడ్డీలో ప్రథమ స్థానం,జూనియర్ బాయ్స్ కబడ్డీలో ప్రథమ స్థానం,జూనియర్ బాయ్స్ వాలీబాల్ ద్వితీయ స్థానం.సీనియర్ బాయ్స్ ఖోఖో ద్వితీయ స్థానం, జూనియర్ బాయ్స్ ఖోఖో ద్వితీయ స్థానంసాధించి ప్రతీ విభాగంలో శ్రీనిధి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి ముందంజలో నిలిచినారు.పాయింట్ల ఆధారంగా ఓవర్ ఆల్ చాంపియన్ షిప్ ట్రోఫీని మరోసారి సొంతం చేసుకుంది. గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం వరుసగా రెండోసారి ఛాంపియన్స్ గా అవతరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఘనమైన అభినందన కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బి. అంజన బాబు మరియు డైరెక్టర్ చందు మాట్లాడుతూ శ్రీనిధి విద్యార్థులు విద్యతోపాటు క్రీడా రంగంలోనూ అగ్రగాములుగా నిలవడం గర్వకారణం అని అన్నారు. శ్రీనిధి పాఠశాల లో నిరంతర క్రీడలను ప్రోత్సహించడం వలన ఈ విజయం లభించిందని పేర్కొన్నారు.

ఈ విజయాలలో నిరాతరం శ్రమించిన క్రీడాకారులను,వారికి శిక్షణ అందించిన పి.డి. ప్రవీణ్ కుమార్ మరియు శివ పి.ఈ.టి. కరిష్మా లను కరస్పాండెంట్ అంజన బాబు, డైరెక్టర్ చందు ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డి. శ్రీను, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

## నిజాయితీ చాటుకున్న ఐటిసి సెక్యూరిటీ గార్డ్.



బూర్గంపహాడ్ అక్టోబర్ 18( వుదయం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐ టి సి లో సీనియర్ సెక్యూరిటీగా పనిచేస్తున్న కె.వి రావు తన నిజాయితీని చాటుకున్నారు. ఐటిసి పిఎస్పీడీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న బాబా ఎస్బిఐ ఏటీఎం వద్ద నగదు డ్రా చేసే క్రమంలో డబ్బులు రాకపోవడంతో తిరిగి వెళ్ళిపోయాడు. కొద్దిసేపటి తరువాత అదే ఏటీఎం కు ఐటిసి కంపెనీలో పని చేస్తున్న సీనియర్ సెక్యూరిటీ గార్డ్ కెవి రావు ఏటీఎం లో డ్రా చేసి ఉన్న నగదు చూసి వెంటనే ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ ఆ మొత్తాన్ని అందజేశాడు. బాబా బ్యాంకు మేనేజర్ కు ఫిర్యాదు చేయగా విచారణ చేసిన బ్యాంక్ అధికారులు ఆ నగదును బాబా కు అందజేశారు. నిజాయితీగా బ్యాంకుకు నగదును అందజేసిన కె.వి రావు ని బ్యాంకు మేనేజర్ వారి సిబ్బంది, ఐటిసి సెక్యూరిటీ సిబ్బంది అభినందించారు.

## చంద్రుగొండలో బీసీ బంద్ ప్రశాంతం



చంద్రుగొండ, అక్టోబర్ 18:( వు దయం ప్రతినిధి): మండల వ్యాప్తంగా బీసీ జేఏసి పిలుపుమేరకు బంద్ ప్రశాంతంగా కొనసాగింది. శనివారం ఉదయం నుండే బీసీ కులసంఘాల బాధ్యులు, అఖిలపక్షం నాయకులు పాల్గొని, ప్రధాన సెంటర్లో అందోళన చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీల నాయకులు సైతం(కాంగ్రెస్, బిజేపి) ఆందోళనలో పాల్గొనటంతో బిఆర్ఎస్, న్యూడెమోక్రసీ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. ఇవ్వాల్సిన పార్టీలే ఆందోళన చేయటం తగదన్నారు. బందుకు మద్దతుగా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి. కార్యక్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజేపి, న్యూడెమోక్రసీ పార్టీల నాయకులు, కుల సంఘాల బాధ్యులు పాల్గొన్నారు..

## మేళ్లచెరువు మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో విజయవంతంగా బంద్



మేళ్లచెరువు/ హుజూర్నగర్ అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి):రాజ్యసభ సభ్యుడు జాతీయ బిసి అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపుమేరకు మేళ్లచెరువు టౌన్ మరియు మేళ్లచెరువు మెయిన్ రోడ్డు నందు షాపులు, ప్రభుత్వ కార్యాలయాలు ప్రశాంతంగా బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం,సిపిఐ, విఆర్ఎస్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోధూళిపాల శ్రీనివాస నాయుడు ఆధ్వర్యంలో మేళ్లచెరువు టౌన్లు మేలచెరువు మెయిన్ రోడ్డు నందు బంద్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వట్టిపు.సైదులు, జనిగె.సైదులు, జల్లా నారాయణ, భద్రారెడ్డి, ఎలమంద, ఏలేటి నవ్య, అంబాజీ మొదలగు జేఏసీ నాయకులు, సిపిఎం, సిపిఐ, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయులకు అండగా టిపిటిఎల్ఎఫ్



కోదాడ నియోజకవర్గం పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన భాష్యం నరసింహారావు వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో ఇంగ్లీషు ఉపాధ్యాయుడిగా గత 15 సంవత్సరాలుగా తన సేవలను అందిస్తున్నారు. మూడు నెలలుగా పక్షవాతానికి గురై మంచానికే పరిమితమయ్యారు. కుటుంబ భారాన్ని మోసే కొడుకు మంచానికి పరిమితం అవడంతో దిక్కు తోచని స్థితిలో తల్లి యలమంచమ్మ అన్ని తానై కొడుకు సేవలు చేస్తూ ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తుండగా విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫోరమ్ సభ్యులు ఆపన్న హస్తం అందించాలని నిర్ణయించుకున్నారు. శనివారం టిపిటిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహారావు చేతుల మీదుగా నెలరోజులకు సరిపడే నిత్యావసర సరుకులు, బియ్యం అందించి నరసింహారావు త్వరగా కోలుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్, కోదాడ డివిజన్ గౌరవాధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గురవయ్య, ప్రధాన కార్యదర్శి కారింగుల శ్రీనివాస్ ,ప్రసాద్ ,జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 17 చెస్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ...



జగిత్యాల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల మాస్టర్ మైండ్ అకాడమీ ఆధ్వర్యంలో అండర్ 17 స్టేట్ లెవెల్ చెస్ట్ టోర్నమెంట్ పోస్టర్ను జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు అక్టోబర్ 19 తేదీ నుండి గంగారెడ్డి ఫంక్షన్ హాల్ నిజామాబాద్ రోడ్ లో జరిగే టోర్నమెంట్ లో పాల్గొనేవారు నిర్వాహకులను కలిసి రిజిస్టర్ చేసుకోవాలన్నారు రిజిస్టర్ కొరకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 7815974976 అజయ్ 7799114653 శివ ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి రాజేశ్వర్ రెడ్డి మల్లన్న అంజన్న సంతోష్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మండలానికి కొత్త ఎస్సై.. బాధ్యతలు చేపట్టిన యడవల్లి. విజయ్ సింహారెడ్డి.



అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 18:( వుదయం ప్రతినిధి): అన్నపురెడ్డిపల్లి మండల నూతన ఎస్సైగా యడవల్లి. విజయ్ సింహారెడ్డి శుక్రవారం విధుల్లో చేరారు. లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై వచ్చిన ఆయన, ఇక్కడ పని చేసిన ఎస్.ఐ చంద్రశేఖర్ స్థానంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ యడవల్లి విజయ్ సింహారెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు పరిరక్షించడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజల ఫిర్యాదులపై త్వరితగతిన స్పందిస్తూ, న్యాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఇదివరకు పనిచేసిన ఎస్సై చంద్రశేఖర్ బదిలీపై లక్ష్మిదేవిపల్లికి వెళ్ళారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరించకుండా చూసేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. పౌరులతో సమన్వయం పెంచుకుని మండలాన్ని శాంతియుతంగా తీర్చిదిద్దేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఆయన తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సైకి స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ సంకల్పం

### – ఎమ్మెల్యే జారె




దమ్మపేట అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి ):తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ ఇటీవల జీవో విడుదల చేయడం జరిగింది ఆ జీవోను హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తెలంగాణ బీసీ బంద్ కు పిలుపునిచ్చిన తరుణంలో అశ్వారావుపేట దమ్మపేట ములకలపల్లి మండల కేంద్రాలలో బీసీ సంఘాలు నిర్వహించిన వివిధ ర్యాలీలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు బీసీలకు హక్కుగా లభించాల్సిన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ కల్పించి బీసీలకు న్యాయం చేయాలని చూస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని అణిచివేయాలని కొందరు వ్యక్తులు రాష్ట్ర హైకోర్టు ద్వారా స్టే విధించడం బాధకరమన్నారు ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ అమలుపై కట్టుబడి ఉందని బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధితో న్యాయం కోసం అవసరమైతే సుప్రీంకోర్టులో పోరాడి బీసీలకు 42% రిజర్వేషన్లు అందించే వరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలిపారు.

## బీసీల రిజర్వేషన్లకు ఆటంకంగా ఉన్న పార్టీ బిజెపి

### – సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్



దమ్మపేట అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు కాకుండా చేస్తామని రాష్ట్ర బిజెపి నాయకులు మాట్లాడుతున్నారని బీసీలకు రిజర్వేషన్లు అమలకు ఆటంకంగా ఉన్న పార్టీ బిజెపి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ అన్నారు. బిసి రిజర్వేషన్ బిల్లు అమలకు మద్దతుగా జరిగిన బందులో సిపిఎం మండల కమిటీ పాల్గొన్నది.

సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జిసిసి సెంటర్ నుండి మల్కారం రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ జనాభాలో అత్యధిక భాగం బీసీలు ఉన్నారని వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం వారి న్యాయమైన డిమాండ్లను అన్నారు. రాష్ట్రంలో బిజెపికి అత్యధికంగా ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కేంద్రమంత్రులు ఉన్నప్పటికీ కేంద్రంలో మోడీని ఒప్పించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకురావడంలో రాష్ట్రంలో బిజెపి నాయకులు విఫలమయ్యారని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వాన్ని దేనిని అన్నారు.

42% రిజర్వేషన్ అమలుకై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి అఖిలపక్షం సహకారంతో ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మీనారాయణ, శేషుబాబు, శోభన్ బాబు, కేశవరావు, మురహరి రఘు, చెన్నకేశవులు, పిల్లి నాయుడు, కొప్పుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## 42శాతం రిజర్వేషన్లకై బీసీ సంఘాల బంద్ సక్సెస్

### – నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



ఖమ్మం వుదయం ప్రతినిధిఅక్టోబర్ 18 : విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఖమ్మంలో బంద్ విజయవంతం అయ్యింది. ఖమ్మం నగరంలో శనివారం బీసీ సంఘాలు చేపట్టిన బంద్ ను విజయవంతం చేయడానికి 'నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక' నగర కమిటీ, యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. ఖమ్మం నగరం పాత బస్టాండ్ దగ్గర ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించి, క్షౌర వృత్తి చేస్తూ వినూతన పద్ధతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఖమ్మం పాత బస్టాండ్ దగ్గర నుండి బల్లేపల్లి వరకు నాయి బ్రాహ్మణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ... నాయి బ్రాహ్మణులు స్వచ్ఛందంగా షాపులు బంద్ చేసి బందులో పాల్గొనడం అభినందనీయమన్నారు. రాష్ట్ర జనాభాలో 56శాతం ఉన్న బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. రాజకీయ పార్టీలన్నీ బీసీల 42శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపినప్పటికీ అమలు విషయంలో ఎక్కడ జాప్యం జరుగుతుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలు పట్ల సిద్ధ శుద్ధి ఉంటే తక్షణమే 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు పార్లమెంట్లో బిసి బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ అధ్యక్షులు అద్దంకి రవి, సెక్రటరీ దోమకొండ మధు, నగర కమిటీ నాయకులు, యూత్ కమిటీ నాయకులు, సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.